సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
శనివారం | 22 నవంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 32
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - శరదృతువు, మార్గశిర మాసం బహుళ పక్షం విదియ మ.2.47, జ్యేష్ఠ మ.3.31, వర్జ్యం రా.12.15 నుంచి 2.00 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.01 నుంచి 7.33 వరకు

## కొత్త కార్మిక కోడ్‌లు చారిత్రాత్మక
# నిర్ణయాలు

● స్వాతంత్ర్యం తర్వాత ఇదే తొలిసారి ● 29 పాత చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం సంచలన నిర్ణయం ● కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రతను పెంచేలా నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు ● కనీస వేతనం, గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, మహిళలకు సమాన వేతనం సంస్కరణలతో ఆద్యం ● దేశ కార్మిక వ్యవస్థను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు ● కొత్త లేబర్ కోడ్‌లపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు



స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అత్యంత సమగ్రమైన, ప్రగతిశీలమైన సంస్కరణగా భావిస్తున్న నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మకమైనదిగా అభివర్ణించింది. ఇందులో భాగంగా 29 పాత కేంద్ర కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు కొత్త కార్మిక కోడ్‌లను నేటి నుంచి అమలులోకి తీసుకొచ్చింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం ద్వారా దశాబ్దాల నాటి సంక్లిష్టమైన నిబంధనలు సరళీకృతం కావడం, కార్మికుల సంక్షేమం పెరగడం, దేశ కార్మిక పర్యావరణ వ్యవస్థ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మారడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ అంశంపై ప్రధాని మోదీ స్పందించారు. "స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇది అత్యంత ప్రగతిశీల కార్మిక-ఆధారిత సంస్కరణలలో ఒకటి. ఇది కార్మికులకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది.

6 లో

## ఐదేళ్లపాటు సిద్దూనే సీఎం

● 140 మంది ఎమ్మెల్యేలు నా వాళ్లే ● సీఎం మార్పుపై డీకే క్లారిటీ

కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై కొనసాగుతున్న ప్రచారానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. సిద్ధరామయ్య ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆయన తేల్చి చెప్పారు. తామంతా సిద్ధరామయ్యకు పూర్తిగా సహకారం అందిస్తామని డీకే శివకుమార్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.



6 లో

## మైనార్టీ శాఖకు
# 480 కోట్లు

సన్న ధాన్యం బోనస్, ఎల్పిజి మహాలక్ష్మి, మైనార్టీ శాఖలకు సంబంధించిన 480 కోట్లు విడుదల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సన్న ధాన్యం బోనస్, ఎల్పిజి మహాలక్ష్మి, మైనార్టీ శాఖలకు సంబంధించిన 480 కోట్లు శుక్రవారం ఆర్థిక శాఖ విడుదల చేసింది. సన్నధాన్యం బోనస్ కు సంబంధించిన 200 కోట్లు, ఎల్పిజి మహాలక్ష్మి పథకానికి 60 కోట్లు, మైనార్టీ శాఖలకు సంబంధించిన 220 కోట్లు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం మేరకు ఆర్థిక శాఖ అధికారులు శుక్రవారం ఈ నిధులను విడుదల చేశారు.



2 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

● 400 పాయింట్లకుపైగా క్షీణించిన సెన్సెక్స్ ● ప్రతికూల అంతర్జాతీయ సంకేతాలే ప్రధాన కారణం● మెటల్, పీఎస్‌యూ బ్యాంక్ షేర్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి



5 లో


సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్


## సమ్మక్క-సారాలమ్మ మహా
# జాతరకు తరలిరండి

● రాష్ట్రపతికి ఆహ్వానం అందచేసిన మంత్రి సీతక్క ● దేశ వైవిధ్యపు గొప్పదనాన్ని చాటిన మంత్రి ● భారతీయ కళా మహోత్సవ్-2025 కార్యక్రమంలో ప్రసంగించిన సీతక్క ● ములుగులో టూరిజం అభివృద్ధి ● కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి వినతి పత్రాలు అందచేసిన మంత్రి సీతక్క

జనవరిలో జరిగే సమ్మక్క, సారాలమ్మ మహా జాతరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరకు రావాలని ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం, ఆదివాసీ సమాజం తరపున ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం నాడు జరిగిన భారతీయ కళామహోత్సవ్%-%2025 వేదికగా రాష్ట్రపతిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.



2 లో

## ఏపీ, తెలంగాణలో సంక్రాంతి సెలవులు



3 లో

● జనవరి 10 నుండి 18 వరకు 9 రోజుల సెలవులు ● అప్పుడే ఆరంభమైన ముందస్తు టిక్కెట్ల బుకింగ్‌లు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంక్రాంతి సెలవులు. పండగ సమీపిస్తుండటంతో ఎప్పటి నుంచి సెలవులు ఉంటాయోనని ఎదురు చూస్తున్నారు. అలాగే సంక్రాంతి పండగలకు ఊళ్లకు వెళ్లేందుకు ఇప్పటి నుంచే ప్లాన్స్ చేస్తుంటారు.

## మన సాంస్కృతిక
# వారసత్వ రక్షణ

● కేంద్రం అనేక చర్యలు తీసుకుంటోందన్న రాష్ట్రపతి ● భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్-2025 ను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాన్ని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, జౌళి మంత్రిత్వ శాఖ, పర్యాటక మంత్రిత్వ శాఖల సహకారంతో రాష్ట్రపతి నిలయం నిర్వహిస్తోంది. ఈ ఉత్సవం గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా, నాగర్ హవేలి మరియు డామన్ డయ్యూ యొక్క గొప్ప మరియు విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడం లక్ష్యంగా పెట్టుకుంది.




2 లో

## అంతా ఇంతే!



కాల్చడం ఎందుకు, సహాయం చేస్తామని చెప్పడం ఎందుకు !

# తగ్గిస్తే యుద్ధమే

● రిజర్వేషన్లు చట్టబద్ధంగానే ఇవ్వాలి ● బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి ● కేంద్ర, రాష్ట్రాలపై ఒత్తిడి పెంచాలి ● బీసీ బిల్లును ఆమోదించుకోవాలి ● 42 శాతం నుంచి 22 శాతంకు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి ● లేకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుస్తామని అఖిలపక్ష సమావేశంలో హెచ్చరిక

రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో స్థానిక సంస్థలలో బి.సి.ల రిజర్వేషన్లు 42 శాతం నుంచి 22 శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీలను మోసం చేయడం దగా చేయడమేనని ఈనిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది.



3 లో

## ప్రపంచంతో పోటీ పడేలా
# తెలంగాణ ఐఐహెచ్‌టి

● కోటి మంది మహిళలకు చీరలు పంపిణీతో చేనేత రంగానికి చేయూత ● నాంపల్లి చేనేత భవన్‌లో ఐఐహెచ్‌టి ప్రయోగశాల ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ఐఐఎచ్‌టిని తీర్చిదిద్దుతామని చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు శుక్రవారం నాడు నాంపల్లి చేనేత భవన్ లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థ ప్రయోగశాలను చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.




7 లో

## కేటీఆర్‌వి
# అసత్యాలు

● వారి హయాంలో ఏం చేసినా ఓ మతలబు ఉండేది ● మా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోంది ● మంత్రి శ్రీధర్‌బాబు

పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెప్పారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



2 లో



"మనం ఏమి కోరుకుంటున్నామో తెలుసుకోవడం సాధారణం కాదు. ఇది అరుదైన మరియు కష్టమైన మానసిక విజయం."
- అబ్రహం మాస్లో



"నేను జాన్ కోల్ట్రేన్ నుండి నా ప్రాథమిక సూచనను తీసుకుంటాను, అది సమగ్రత, నిజాయితీ, మర్యాద మరియు చేతిపనులలో నైపుణ్యం యొక్క ప్రాధాన్యత ఉండాలి అని చెబుతుంది."
- కార్నెల్ వెస్ట్



"మీ జీవితంలో రెండు ముఖ్యమైన రోజులు మీరు పుట్టిన రోజు... మరియు మీరు ఎందుకు అని కనుగొన్న రోజు."
- మార్క్ ట్వైన్



# మన సాంస్కృతిక వారసత్వ రక్షణ

● కేంద్రం అనేక చర్యలు తీసుకుంటోందన్న రాష్ట్రపతి ● భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సికింద్రాబాద్ బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్-2025 ను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాన్ని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, జౌళి మంత్రిత్వ శాఖ, పర్యాటక మంత్రిత్వ శాఖల సహకారంతో రాష్ట్రపతి నిలయం నిర్వహిస్తోంది. ఈ ఉత్సవం గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా, నాగర్ హవేలి మరియు డామన్ డయ్యూ యొక్క గొప్ప మరియు విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభోత్సవంలో రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ భారతీయ కళా మహోత్సవ్ తొలి ఎడిషన్‌లో ప్రజలకు ఈశాన్య భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేస్తోందన్నారు. ఈసారి పశ్చిమ భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని వీక్షించే మరియు అర్థం చేసుకునే అవకాశం మనకు లభించిందని పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో సందర్శకులు గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా, డామన్ మరియు దయ్యూ, దాద్రా మరియు నాగర్ హవేలీల హస్తకళలు, నృత్యం, సంగీతం, సాహిత్యం మరియు వంటకాల ద్వారా భారతదేశ పశ్చిమ ప్రాంతాల జానపద సంస్కృతిని వీక్షించగలరని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలను, ముఖ్యంగా మన యువతను మన సాంస్కృతిక వారసత్వంతో అనుసంధానించడానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్రపతి అన్నారు. భారతీయ కళా మహోత్సవ్ వంటి కార్యక్రమాలు వివిధ ప్రాంతాలలో నివసించే పౌరులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి సహాయపడతాయని మరియు ఈ అవగాహన మన దృక్పథాలను విస్తృతం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇటువంటి కార్యక్రమాలు మన సాంస్కృతిక వారసత్వం పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి మరియు దానిని కాపాడుకోవడానికి మనల్ని ప్రేరేపిస్తాయి. భారతీయ కళా మహోత్సవానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఉత్సవాన్ని ఆస్వాదిస్తారని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజస్థాన్ గవర్నర్ హరిభావు బాగ్డే, గోవా గవర్నర్ పుసపతి అశోక్ గజపతి రాజు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , గుజరాత్ ప్రభుత్వ గిరిజన అభివృద్ధి, ఖాదీ, కుటీర మరియు గ్రామీణ పరిశ్రమల మంత్రి నరేష్ మగన్‌భాయ్ పటేల్ ఉన్నారు. భారతీయ కళా మహోత్సవం నవంబర్ 22 నుండి 30, 2025 వరకు ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంచనున్నారు.

# సమ్మక్క- సారాలమ్మ మహా జాతరకు తరలిరండి

● రాష్ట్రపతికి ఆహ్వానం అందచేసిన మంత్రి సీతక్క ● దేశ వైవిధ్యపు గొప్పదనాన్ని చాటిన మంత్రి

● భారతీయ కళా మహోత్సవ్-2025 కార్యక్రమంలో ప్రసంగించిన సీతక్క

● ములుగులో టూరిజం అభివృద్ధి ● కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి వినతి పత్రాలు అందచేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జనవరిలో జరిగే సమ్మక్క సారాలమ్మ మహా జాతరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరకు రావాలని ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం, ఆదివాసీ సమాజం తరపున ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం నాడు జరిగిన భారతీయ కళామహోత్సవ్%-%2025 వేదికగా రాష్ట్రపతిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భారతీయ కళామహోత్సవ్%-%2025 కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. దేశ వైవిధ్యపు గొప్పదనాన్ని ప్రతిబింబించేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, భారతీయ కళా, వంటకాల, ప్రజా సంప్రదాయాల వైభవాన్ని ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి అందిస్తున్న ఈ మహోత్సవం 'భిన్నత్వంలో ఏకత్వం' అనే భారత ఆత్మను ప్రతిఫలిస్తుందన్నారు. తెలంగాణ నేలపై జరుగుతున్న ఈ వేడుక.. దేశవ్యాప్తంగా ఉన్న సాంస్కృతిక వైవిధ్యాన్ని ఒకే వేదికపై తీసుకువస్తోందని పేర్కొన్నారు.

హైదరాబాద్‌ను "మినీ ఇండియా"గా పిలుస్తారని, ఇక్కడి గంగా-జమునా సంస్కృతి భారతీయ సమన్వయానికి ప్రతీక అని సీతక్క పేర్కొన్నారు.

వైవిధ్యం సవాలు కాదని, అది దేశ బలమని, బలమైన రాష్ట్రాలే బలమైన భారతాన్ని నిర్మిస్తాయని తెలిపారు.

తెలంగాణ సాంస్కృతిక సంపదలైన ఒగ్గుకథ, పేరిని శివతాండవం, బోనాలు, బతుకమ్మ, సమ్మక్క%-%సారాలమ్మ జాతర వంటి గొప్ప సంప్రదాయాలను మంత్రి సీతక్క ప్రస్తావించారు. అలాగే కూచిపూడి, భారతనాట్యం వంటి శాస్త్రీయ కళలతో పాటు గిరిజన, ప్రజా కళలకు తెలంగాణ ఇచ్చే గౌరవాన్ని వివరించారు. తమ గిరిజన మహిళా నేపథ్యాన్ని గుర్తుచేసుకున్న సీతక్క "అడవి మా జీవనాధారం మాత్రమే కాదు, అది మా మతం, మా ఆత్మగౌరవం" అని పేర్కొన్నారు. ఒడిశా నుండి వచ్చిన రాష్ట్రపతి, త్రిపుర కు చెందిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదివాసీ గిరిజన మూలాలు, తెలంగాణ గిరిజన ఆదివాసీ సంస్కృతికి బలమైన అనుబంధం ఉందని తెలిపారు.

ఈ సందర్భంలో జనవరిలో జరగబోయే సమ్మక్క సారతమ్మ జాతరకు రాష్ట్రపతి ని తెలంగాణ ప్రభుత్వం, ఆదివాసీ సమాజం తరపున ఆహ్వానించారు. రాష్ట్రపతి మహాజాతరకు విచ్చేస్తే..గిరిజన సమాజానికి మహత్తర ప్రోత్సాహకంగా ఉంటుందని అన్నారు. భారతీయ కళామహోత్సవం ద్వారా భారత దేశం ఒకే స్వరంతో, ఒకే భావంతో ప్రతిధ్వనిస్తోందని సీతక్క పేర్కొన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతి భవన్‌కు, సంబంధిత శాఖలకు మంత్రి అభినందనలు తెలియజేశారు.ఆదివాసీ జనాభా అధికంగా ఉన్న ములుగు జిల్లాలో అభివృద్ధి పనులకు, ఎకో ఫ్రెండ్లీ టూరిజం ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరుతు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కు మంత్రి సీతక్క పలు వినతి పత్రాలు అందచేశారు. మల్లూరు దేవస్థానం అభివృద్ధి కోసం రూ. 30 కోట్లు, బొగతా వాటర్ ఫాల్స్ అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు, జంపన్న వాగు అభివృద్ధి పనుల కోసంరూ. 50 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# కేటీఆర్‌వి అసత్యాలు

● వారి హయాంలో ఏం చేసినా ఓ మతలబు ఉండేది

● మా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోంది ● మంత్రి శ్రీధర్‌బాబు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెప్పారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటా

● మంత్రి పొన్నం ఫోన్.. డ్రైవర్ బాలరాజు భావోద్వేగం ● డ్రైవర్‌తో ఫోన్‌లో మాట్లాడి అతడిని ఓదార్చిన మంత్రి

● దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పెద్దాయనను కాలితో తన్నుతూ దాడి చేసిన కారు డ్రైవర్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ దాడిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజు కంటతడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. 'ఇన్నేళ్లుగా ఎలాంటి రీమార్క్ లేకుండా పని చేశా. బెస్ట్ డ్రైవర్‌గా అవార్డు కూడా అందుకున్నా సార్. నా తప్పు లేకున్నా నన్ను కొట్టాడు. తాగి వచ్చి తలపై కొట్టాడు... కాళ్లతో తన్నాడు' అంటూ బాలరాజు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఆయనను ఫోన్లోనే ఓదార్చారు మంత్రి. ధైర్యంగా ఉండాలని.. దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డ్రైవర్‌కు మంత్రి పొన్నం భరోసా ఇచ్చారు. కాగా..మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బుధవారం నాడు ఇల్లంతుకుంట మండలం వల్లంపట్ల నుంచి స్వగ్రామానికి వెళు_న్నాడు. అతడి ముందు ఆర్టీసీ బస్సు వెళ్తోంది. అయితే తన కారుకు సైడ్ ఇవ్వలేదన్న కోపంతో బస్సును చేజ్ చేసి ఆపి మరీ బస్సులోకి వచ్చి డ్రైవర్ బాలరాజుపై విరుచుకుపడ్డారు. డ్రైవర్‌పై ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు కారు డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టించుకోలేదు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడి దృశ్యాలను బస్సులోని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది. ఈ ఘటనను మంత్రి పొన్నం తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. సిరిసిల్ల జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి, దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల %%తో రంగంలోకి దిగిన పోలీసులు ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదుతో చర్యలు చేపట్టారు. దాడికి పాల్పడ్డ కార్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల సీఐ హెచ్చరించారు.

## టిపిసిసి కాంగ్రెస్ ఇంచార్జ్‌కు ఘన సత్కారం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:: తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకునుగా నియమితులైన నేతకు కాంగ్రెస్ నేతల నుండి ఘన సత్కారం లభించింది. కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడిగా నూతనంగా నియమించబడ్డ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడిగా నూతనంగా నియమించబడ్డ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని గాంధీ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, కైలాష్ కుమార్, అనంతరం ఇరువురి భేటీలో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

# నన్ను అరెస్ట్ చేసే ధైర్యం కాంగ్రెస్ చేయదు

● ఫార్ములా-ఈ కార్ రేసు కేసుపై స్పందించిన కేటీఆర్

● సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు ● హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం అని కేటీఆర్ వ్యాఖ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫార్ములా-ఈ కార్ కేసులో గవర్నర్ అనుమతిపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఫార్ములా-ఈ కార్ కేసుపై ఇప్పటికే 100 సార్లు చెప్పాను ఏ తప్పు చేయలేదు, లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధమేనని చెప్పారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఫార్ములా-ఈ కార్ కేసులో ఏమీ లేదన్న విషయం అందరికీ తెలుసునని చెప్పారు. నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరని, అందుకే దానం నాగేందర్తో రాజీనామా చేయిస్తారన్నారు. దానంతో రాజీనామా చేయిస్తామని మా వాళ్లతో అన్నారని తెలిపారు. అనర్హత వేటు పడితే పరువు పోతోందని రాజీనామాకు అవకాశం ఇస్తున్నారని పేర్కొన్నారు. సాంకేతికత సాకులతో కడియం శ్రీహరిని కాపాడే అవకాశం ఉందేమోనని చూస్తున్నారని చెప్పారు.

"చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఫార్ములా-ఈ కార్ కేసులో ఏమీ లేదన్న విషయం అందరికీ తెలుసు. నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. దానం నాగేందర్తో రాజీనామా చేయిస్తారు. దానంతో రాజీనామా చేయిస్తామని మా వాళ్లతో అన్నారు. అనర్హత వేటు పడితే పరువు పోతోందని రాజీనామాకు అవకాశం ఇస్తున్నారు. సాంకేతికత సాకులతో కడియం శ్రీహరిని కాపాడే అవకాశం ఉందేమోనని చూస్తున్నారు." అని కేటీఆర్ అన్నారు.

హైదరాబాద్లో భారీ భూ కుంభకోణం : ఈ క్రమంలో ప్రైవేటు పరిశ్రమల పెట్టుబడి కోసం వచ్చినప్పుడు రాయితీగా భూకేటాయింపు జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. ఉపాధి కోసం రాయితీలు ఇచ్చి భూకేటాయింపు జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోతోందని ధ్వజమెత్తారు. హైదరాబాద్లో భారీగా భూకుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. హైదరాబాద్లోని బాలానగర్, నాచారం, జీడిమెట్లలో భూ కుంభకోణం జరుగుతోందని వివరించారు.



9,300 ఎకరాల్లో భూ కుంభకోణానికి రాష్ట్ర ప్రభుత్వం తెరలేపిందని కేటీఆర్ ఆరోపణలు చేశారు. రూ.5 లక్షల కోట్ల విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కేబినెట్ భేటీలో తెరలేపిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్రెడ్డి అనుచరులకు, బంధువులకు ఇచ్చేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహించారు. హైదరాబాద్లో భూములు ఉన్న చోట రేవంత్రెడ్డి ముఠా వాలిపోతోందని చెప్పారు. రేవంత్రెడ్డి ఆలోచనలు మొత్తం భూములపైనే ఉంటాయని కేటీఆర్ తెలిపారు.

పెరిగిన భూముల విలువలను ఏటీఎంగా మార్చారు : మూసీ ప్రాజెక్టు, మెట్రోపై కుంభకోణాలకు తెరలేపిందని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం హెచ్సీయూలో భూములపై కన్నెస్తే సుప్రీంకోర్టు ఆపిందని గుర్తు చేశారు. పెరిగిన భూముల విలువలను ఏటీఎంగా మార్చుకునేందుకు రేవంత్రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని తీవ్రస్థాయిలో కేటీఆర్ ధ్వజమెత్తారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శీతాకాల విడిదిని పురస్కరించుకుని భారత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము శుక్రవారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్ తదితరులు ఉన్నారు. కాగా రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుమలలో ఆమె శ్రీవారి దర్శనం పూర్తి చేసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోవడం గమనార్హం. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో భోజనం చేసి, అక్కడి నుంచి సాయంత్రం 4 గంటలకు బొల్లారం రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. ద్రౌపది ముర్ము నేడు శనివారం ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి పుట్టపర్తికి వెళ్లనున్నారు.

# మైనార్టీ శాఖకు 480 కోట్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సన్న ధాన్యం బోనస్, ఎల్పిజి మహాలక్ష్మి, మైనార్టీ శాఖలకు సంబంధించిన 480 కోట్లు విడుదల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సన్న ధాన్యం బోనస్, ఎల్పిజి మహాలక్ష్మి, మైనార్టీ శాఖలకు సంబంధించిన 480 కోట్లు శుక్రవారం ఆర్థిక శాఖ విడుదల చేసింది. సన్నధాన్యం బోనస్ కు సంబంధించిన 200 కోట్లు, ఎల్పిజి మహాలక్ష్మి పథకానికి 60 కోట్లు, మైనార్టీ శాఖలకు సంబంధించిన 220 కోట్లు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం మేరకు ఆర్థిక శాఖ అధికారులు శుక్రవారం ఈ నిధులను విడుదల చేశారు.

## హక్కుల సాధనకు పోరాటాలు తప్పవు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హక్కుల సాధనకు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్లో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధనకు త్యాగాలు పోరాటాలు తప్పవు అన్నారు. సాహసానికి, ధైర్యానికి మారుపేరు తెనుగు జాతి. కానీ వెనుకబడ్డమనే ఆవేదన ఆందోళన ఈ జాతిలో ఉందన్నారు. ఐక్యత కోసం నీలం మధు చేస్తున్న ప్రయత్నం సఫలం కావాలని కోరారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తాండూరు ఎమ్మెల్యే నారాయణ రావు ముదిరాజ్ ఇద్దరం కలిసి సీఎం రాజశేఖర్ రెడ్డి దగ్గరికి వెళ్ళి ముదిరాజ్ లను బీసీ డి నుండి ఎ కి మార్చమని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. జడ్చర్ల ఎన్నికల సమయంలో అది ప్రకటించారు కానీ అది నెరవేరలేదు. మంత్రి అయ్యాక సీఎం ను కోరింది ఒకటి సన్నబియ్యం అయితే రెండవది మత్స్య కారుల సమస్యల పరిష్కారం. పోచారం గారితో కలిసి అనేక రాష్ట్రాలు తిరిగి వచ్చినట్లు తెలిపారు. ఆ తరువాత తీసుకు వచ్చిన స్కీమ్ నే కేజీ కల్చర్, స్కూటర్, డీసీఎం ల పంపిణీ, ఐస్ ఫ్యాక్టరీల ఏర్పాటు. కానీ అవి పూర్తిస్థాయిలో అమలు కాలేదు. వాకిటి శ్రీహరి మీది చిన్న శాఖ కాదు.. కోట్ల మంది దీని మీద ఆధారపడ్డారు. అందరికీ ఆహారం అందిస్తున్న మత్స్యకారులు మాత్రం ఆకలితో బాధపడుతున్నారు. అనిమల్ హస్బెండరీ పార్లమెంటరీ కమిటీలో మెంబర్ ను.. మన సమస్యల పరిష్కారం గురించి అక్కడ కూడా కొట్లాడుతున్న. మత్స్య కారుల గంగమ్మ, పెద్దమ్మ గుడులకు ప్రభుత్వ గ్రాంట్ పెట్టించింది కూడా నేనే. పదవులు అడుక్కుంటూ రావు, గుంజుకుంటే వస్తాయన్నారు.. రాబోయే కాలంలో ఐక్యంగా ఉండండి. మన వాడు ఎవరు, మంది వారు ఎవరు గుర్తించండన్నారు. మనం చేపలు పట్టే కూలీలుగా మిగిలిపోవద్దు.మనమే పట్టాలి, అమ్మాలి, ఎగుమతి చేయాలి. వాల్యూ యాడెడ్ ప్రొడక్ట్స్ గా తయారు చేయాలి. ఈ జాతి అభివృద్ధికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి, మల్లు రవి, నీలం మధు, సుధాకర్ రావు, మల్లికార్జున్, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మూడు దఫాలుగా స్థానిక సంస్థల ఎన్నికలు

### డీజీపీ కీలక సూచనలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఎన్నికల సందర్భంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని డీజీపీ హామీ ఇచ్చారు. ముఖ్యంగా, సమస్యాత్మక ప్రాంతాల పట్ల, అలాగే అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల పట్ల అప్రమత్తతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.. డీజీపీ సూచనలు, భద్రతా అంశాల చర్చానంతరం, స్టేట్ ఎలక్షన్ కమిషనర్ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు వీలుగా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, త్వరితగతిన చర్యలు తీసుకోవడానికి రాష్ట్రస్థాయి రివ్యూ కమిటీని ఏర్పాటు చేయాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ సందర్భంగా అధికారులకు సూచించింది.



"మరణం జీవితంలో గొప్ప నష్టం కాదు. మనం జీవించి ఉన్నప్పుడు మనలో చనిపోయేది గొప్ప నష్టం."
- నార్మన్ కజిన్స్



"స్వేచ్ఛ అంటే బాధ్యత. అందుకే చాలా మంది దానికి భయపడతారు."
- జార్జ్ బెర్నార్డ్ షా



"'నేను చనిపోతాను' అని మనం ఎందుకు చెప్పాలో నాకు అర్థం కావడం లేదు, ఎందుకంటే నేను ఇప్పటికే మీలో, ఇతర వ్యక్తులలో మరియు భవిష్యత్ తరాలలో నన్ను నేను చూడగలను."
- థిచ్ నాట్ హాన్

## రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మరింత కఠినతరం చేయండి

- కొత్తగా ఏర్పడిన 33 జిల్లా స్థాయి బృందాలు
- 3 రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ నిరంతర తనిఖీలు చేపట్టాలి
- జనవరిలో జరిగే రోడ్డు భద్రతా మాసం
- కార్యాచరణ రూపొందించండి
- రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కొద్ది రోజులుగా రవాణా శాఖ అమలు చేస్తున్న సంస్కరణలపై మరింత కఠిన తరం చేసేలా రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించే విధంగా అధికారులు పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఇందుకోసం ఎన్ఫోర్స్మెంట్ వేగవంతం చేయడానికి ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డిటిసి, ఆర్టిఏ ఇతర అధికారులు నిరంతరం ఇందులో తనిఖీలు చేపడుతున్నారు. తనిఖీలు ఏ బృందం ఎక్కడ చేపడుతుంది అనేదానిపై ముందస్తు సమాచారం లేకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది. గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపైన 4748 కేసులు నమోదు చేయబడ్డాయి.

## బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన గవర్నర్



తెలంగాణ-నార్త్ ఈస్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్ ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ మేరకు తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ చొరవలలో భాగంగా తెలంగాణలో జరిగిన స్పోర్ట్స్ ఫెస్టివల్ ఉత్సాహభరితమైన వాతావరణంలో విజయవంతంగా జరుగుతోంది. పుల్లెల గోపీచంద్ అకాడమీలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలను గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. బాలురు మరియు బాలికల విభాగాలలో తెలంగాణ మరియు ఈశాన్య జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాలు మరియు తెలంగాణ రెండింటిలోనూ బలమైన అట్టడుగు స్థాయి క్రీడా సంస్కృతి రెండు ప్రాంతాల ఉమ్మడి క్రీడా సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారులు ఎ.పి. జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, గోపీచంద్ అకాడమీ సిబ్బంది మరియు బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణలో సంక్రాంతి సెలవులు

- జనవరి 10 నుండి జనవరి 18 వరకు 9 రోజుల సెలవులు
- అప్పుడే ఆరంభమైన ముందస్తు టిక్కెట్ల బుకింగ్‌లు

అమరావతిహైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంక్రాంతి సెలవులు. పండగ సమీపిస్తుండటంతో ఎప్పటి నుంచి సెలవులు ఉంటాయోనని ఎదురు చూస్తున్నారు. అలాగే సంక్రాంతి పండగలకు ఊళ్లకు వెళ్లేందుకు ఇప్పటి నుంచే ప్లాన్స్ చేస్తుంటారు. ముందస్తుగా రైళ్లు, బస్సు టికెట్స్‌ను బుక్ చేసుకుంటున్నారు. సంక్రాంత్రికి ఇంకా నెలకుపైగా రోజులు ఉన్నప్పటికీ రైళ్ల టికెట్స్ అన్ని కూడా బుక్ అయిపోయాయి. పండుగ సెలవులు విద్యా షెడ్యూల్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇవ్వనున్నాయి. విద్యార్థులు తమ ప్రియమైన వారితో నాణ్యమైన సమయాన్ని గడపడానికి వీలు కల్పిస్తుంది.
ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే సంక్రాంతి సెలవుల తేదీలను నిర్ధారించింది. జనవరి 10 నుండి జనవరి 18, 2026 వరకు పాఠశాలలకు సెలవులు ఉంటాయని ప్రకటించింది. మొత్తం 9 రోజులు సెలవులు ఉంటాయి. జనవరి 19, 2026న తరగతులు తిరిగి ప్రారంభమవుతాయి. తెలంగాణలో ప్రభుత్వం ఇదే విధానాన్ని అనుసరిస్తుందని భావిస్తున్నారు. త్వరలో అధికారిక సెలవు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. తెలంగాణకు జనవరి 10 నుండి జనవరి 15, 2026 వరకు పాఠశాలలకు సెలవులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. విద్యార్థులకు దాదాపు 6 రోజుల సెలవులు అందిస్తున్నారు. అయితే ప్రభుత్వం తాజాగా ప్రకటించే సమయంలో ఏదైనా మార్పులు జరగవచ్చు. అవసరం అనుకుంటే సెలవులను పెంచవచ్చు. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు వర్తిస్తాయి. విద్యార్థులు తమ కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకునే అవకాశం కల్పిస్తుంది. అదనంగా పాఠశాలలు జనవరి 23న వసంత పంచమి/సరస్వతీ పూజ/సుభాష్ చంద్రబోస్ జయంతి, జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెలవులు ప్రకటిస్తాయి. దీనితో నెల మధ్యలో మరిన్ని సెలవులు లభిస్తాయి. తెలుగు సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగ అయిన సంక్రాంతి సూర్య భగవానునికి అంకితం చేయబడింది. అలాగే సూర్యుడు ఉత్తరార్థగోళం వైపు ప్రయాణానికి నాంది పలుకుతుంది. ఈ పండుగను నాలుగు రోజుల పాటు జరుపుకుంటారు. జనవరి 14న భోగి, జనవరి 15న సంక్రాంతి, జనవరి 16న కనుమ. జనవరి 17, 2026న ముక్కనుమ ఇలా వరుసగా పండగను ఆనందంగా జరుపుకొంటారు.

# తగ్గిస్తే యుద్ధమే

- రిజర్వేషన్లు చట్టబద్ధంగానే ఇవ్వాలి
- బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి
- కేంద్ర, రాష్ట్రాలపై ఒత్తిడి పెంచాలి
- బీసీ బిల్లను ఆమోదించుకోవాలి
- 42 శాతం నుంచి 22 శాతంకు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- లేకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుస్తామని అఖిలపక్ష సమావేశంలో హెచ్చరిక



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థలలో బి.సి.ల రిజర్వేషన్లు 42 శాతం నుంచి 22 శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీలను మోసం చేయడం దగా చేయడమేనని ఈనిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం లకడీకపూల్లోని హెూటల్ అశోకలో ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో జరిగిన 130 బీసీ కుల సంఘాల, 45 బీసీ సంఘాల, ఉద్యోగ సంఘాల, విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ అఖిలపక్ష సమావేశానికి మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, ప్రముఖ హీరో ఆర్ నారాయణ మూర్తి, ప్రముఖ సినీ దర్శకుడు శంకర్, నిర్మాత రామకృష్ణ, జాతీయ బి.సి సంక్షేమ సంఘం కో-ఆర్డినేటర్ డా. ర్యాగ రిషి అరుణ్ కుమార్ హాజరై ప్రసంగించారు మరియు వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, యాదవ సంఘం రాష్ట్ర అధ్యకులు మేకల రాములు యాదవ్, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యకులు శంకర్ ముదిరాజ్, పెరిక సంఘం అధ్యక్షులు విజయకుమార్, గౌడ సంఘం నాయకురాలు అనురాధ గౌడ్, వంశరాజ్ సంఘం మల్లేశం, విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లాలకోట వెంకటాచారి, ఎంబీసీ సంఘం అధ్యక్షులు నిమ్మల వీరన్న, విద్యుత్ ఉద్యోగుల సంఘం కుమారస్వామి, కార్యదర్శి వెంకన్న గౌడ్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం హనుమంత ముదిరాజ్, ఉపాధ్యాయుల సంఘం అధ్యకులు కృష్ణుడు, బీసీ పొలిటికల్ జేఏసీ రాజునేత, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ను 42 శాతం నుంచి 22 శాతం కు తగ్గించి బీసీలకు మోసం ద్రోహం చేసిందని విమర్శించారు. గత ఒక సంవత్సర కాలం నుంచి చట్టబద్ధంగా 42 శాతం ప్రకటించి ఈరోజు పార్టీ పరంగా ఇస్తామని చెప్పడం ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గమని అన్నారు. ఈ మోసానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకుంటుందని విమర్శించారు. ఇకముందు జరిగేది యుద్ధమేనని హెచ్చరించారు. రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం మొదటి నుంచే వివిధ పార్టీల మద్దతు ద్వారా పోరాడేతే సాధించే అవకాశం యున్నచిత్తశుద్ధితో ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ నాయకత్వం వహించే ఇండియా కూటమికి లోక్ సభలో 240 మంది ఎంపీలు ఉన్న ఒక్కరోజు పార్లమెంట్ ప్రశ్నించలేదు. అలాగే ప్రధానమంత్రి తో కలిసి చర్చించలేదన్నారు. మాజీ స్పీకర్ మధుసూదన్ దారి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు 22 శాతం తగ్గించి బీసీలను అవమానపరచాలని దీనికి ప్రభుత్వం గుణపాఠం నేర్పాలని అన్నారు. మార్చి లోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే 3వేల కోట్లు వృథా అవుతాయని ముఖ్యమంత్రి అంటున్నారు. 3 వేల కోట్ల బడ్జెటు కంటే బి.సి రిజర్వేషన్ ముఖ్యం. ఎందుకంటే 3వేల కోట్లను సర్దిచేయడం సులువే కాని 2 కోట్ల మంది బి.సి సమాజం ఎదురుచూస్తున్నా రిజర్వేషన్లను సదరకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. మర్చి లోగా బడ్జెటు ఆగిపోతాయి అన్నారు. మార్చికి ఇంకా 4 నెలలు సమయం యున్నది. హై కోర్టు లో ఉన్న కేసు నెలలోపు పూర్తి అవుతుంది. ఇంతలో అఖిల రాజకీయ పక్షాలతో ప్రధానమంత్రితో చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయవచ్చు. ఆర్.నారాయణమూర్తి ప్రసంగిస్తూ బీసీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కృష్ణయ్య 50 సంవత్సరాల పోరాడి ఇంత దూరం తెచ్చారు. దీని ముందుకు తీసుకుపోవాల న్నారు. ఇప్పుడు హైకోర్టులో కేసు ఉంది. ఈ కేసు బలంగా ఉంది. ప్రభుత్వం పేరుగాంచిన సీనియర్ ప్రముఖ అడ్వకేట్లు పెట్టి కేసు వాదించాలి. అలాగే 40 బీసీ సంఘాలు కేసు వేశారు. వారి తరుపున ప్రముఖ అడ్వకేట్లను పెట్టి వాదించాలి. అందరి వాదనలు వినాలి. ఎందుకంటే ఈ కేసు బలంగా ఉంది. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా బలమైన పునాదులు యున్నవి. న్యాయపరమైన అడ్డంకులు లేకుండా జనాభా లెక్కలు తీశారు. ఎలాంటి అవరోధాలు లేవు. కేసు వాదనలు సరిగ్గా వినిపిస్తే 100% గెలుస్తుంది. అందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సిట్ విచారణకు ముగ్గురు సెలబ్రిటీలు హాజరు

బ్యాంకు లావాదేవీలు, ఒప్పందాల వివరాలు సమర్పించిన అమృతా చౌదరి, నిధి అగర్వాల్, శ్రీముఖి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు లో సీఐడీ సిట్ అధికారులు కొరడా ఝులిపిస్తోంది. ఈ నేపథ్యంలో వీటిని ప్రమోట్ చేసిన పలువురు సెలబ్రిటీలను విచారణ చేస్తున్నారు. శుక్రవారం హీరోయిన్లు నిధి అగర్వాల్, అమృత చౌదరి తో బాటు యాంకర్ శ్రీముఖి విచారణకు హాజరయ్యారు. నిధి అగర్వాల్ జీత్ విన్ అనే బెట్టింగ్ సైటును ప్రమోట్ చేసింది. ప్రముఖ యాంకర్ శ్రీముఖి ఎం 88 అనే యాప్ ను ప్రమోట్ చేసింది. ఎం 88 అనేది సాధారణంగా ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, కాసినో గేమ్స్ కోసం ఉపయోగించే అంతర్జాతీయ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ అని పోలీసులు తెలిపారు. యోలో 247 , ఫెయిర్‌ప్లేలను మరో సినీ నటి అమృత చౌదరి ప్రమోట్ చేశారని సమాచారం. విచారణకు హాజరైన వారిని అధికారులు బెట్టింగ్ యాప్ నిర్వాహకులతో లావాదేవీలు, ఒప్పందాల గురించి విచారణలో తెలుసుకున్నారు. బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడానికి ఎంత డబ్బు తీసుకున్నారన్న విషయంపై సీఐడీ సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు.

సిట్ అధికారులకు వివరాలు సమర్పణ

బ్యాంక్ స్టేట్‌మెంట్లు, బెట్టింగ్ యాప్ యాజమాన్యాలతో చేసుకున్న అగ్రిమెంట్ వివరాలను సీఐడీ సిట్ అధికారులకు సెలబ్రిటీలు అందజేశారు నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృత చౌదరి వంటి సెల బ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లపై గతంలో మియాపూర్, పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లలో కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో మొత్తం 29 మందిపై కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి , యాంకర్ విష్ణుప్రియ , సిరి హనుమంతులను విచారణ చేశారు. మరో సినీ నటుడు ప్రకాశ్ రాజ్.. గతవారమే సిట్ విచారణకు హాజరై బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేయనని స్పష్టం చేశారు. గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తుండటంతో ఒప్పందాలను రద్దు చేసుకున్నట్లు ప్రకాశ్ రాజ్ తెలిపారు. 'బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసినందుకు నన్ను క్షమించండి' అని ఆయన మీడియాముఖంగా చెప్పారు. 'బెట్టింగ్ యాప్ లకు యువత బానిసై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారు' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడితేనే ప్రయోజనాలు ఉన్నాయని యువతకు హితవు పలికారు. సీఐడీ సిట్ అధికారులు శుక్రవారం ముగ్గురు సినీ సెలబ్రిటీలను విచారణ చేయడంతో కేసు తీవ్రత మరింత పెరిగింది.

## రేషన్ కార్డుదారులకు మల్టీపర్పస్ క్లాత్ బ్యాగులు ఉచితం

- డిసెంబర్ నుండి రేషన్ షాపులలో సన్నబియ్యంతో బ్యాగుల అందజేత
- ఈ సంచులపై ప్రభుత్వ ఆరు గ్యారంటీలు, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్‌లోని రేషన్‌కార్డు లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యంతో పాటుగా మల్టీపర్పస్ క్లాత్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపింది. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ నిర్ణయం ద్వారా పౌరసరఫరాల శాఖ ఇకపై పర్యావరణహితంగా ఉండే మందమైన క్లాత్ సంచుల్లోనే సన్న బియ్యం సరఫరా చేయనుంది. ఈ బ్యాగుల మీద ప్రభుత్వ ఆరు గ్యారంటీల లోగోతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలను కూడా ముద్రించారు. వాస్తవానికి ఈ సంచుల పంపిణీ అక్టోబర్‌లోనే ప్రారంభం కావాల్సి ఉన్నా.. జూబ్లీహిల్స్ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరగడం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తోంది. ఒక సర్వే ప్రకారం.. రాష్ట్రంలో ఒక వ్యక్తి రోజుకు సగటున 10 నుంచి 12 ప్లాస్టిక్ కవర్లను తీసుకెళ్తున్నట్లు వెల్లడైంది. వినియోగించిన తర్వాత వీటిని చెత్తకుప్పల్లో పడేయడం పర్యావరణానికి పెను ప్రమాదంగా మారుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా కాటన్, పేపర్ వంటి వాటి వినియోగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ మల్టీపర్పస్ బ్యాగులను రేషన్ సరుకులతో పాటు కూరగాయలు, ఇతర సామగ్రి తెచ్చుకునేందుకు కూడా వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన తర్వాత హైదరాబాద్ నగరంలో రేషన్ కార్డుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రస్తుతం నగరంలో మొత్తం కార్డుల సంఖ్య 8,28,150 కు చేరుకుంది. కొత్త కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో, రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ లబ్ధిదారులందరికీ డిసెంబర్ నుంచి ఉచిత మల్టీపర్పస్ సంచులు అందనున్నాయి.

## ఐజేయు కోశాధికారిగా ఆస్కాని



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా గీతార్థ్ పాఠక్,ప్రధాన కార్యదర్శి గా వినోద్ కుమార్ కోహ్లీ,కోశాధికారిగా తెలంగాణ ప్రాంతానికి చెందిన టి యు డబ్ల్యు జె ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ఎన్నికయ్యారు. సభ్యులుగా జమ్మూ కాశ్మీర్ నుండి ఇంతియాజ్ అహ్మద్ బజాజ్,అస్సాం నుండి సుమన్ సుల్తానా అహ్మద్,ఛత్తీస్గఢ్ నుండి నిజామ్, త్రిపుర నుండి సంతోష్ గోపి, మహారాష్ట్ర నుండి హేమంత్ ఎస్ సామంత్, అస్సాం నుండీ జీతూ కళాతా లు ఎన్నికయ్యారు.
జాతీయ స్థాయిలో ఐక్య కార్యాచరణ: ఐ జె యు
జాతీయ స్థాయిలో జర్నలిస్టుల సమస్యలపై ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు అభిప్రాయపడ్డారు.చండేఘర్ కేంద్రంగా జరిగిన సమావేశంలో ఇప్పటివరకు రెండు గ్రూపులుగా ఉన్న ఐ జె యూ నాయకులు ఒక్కటై భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. దేశంలో ఇంకో ఇజేయు గ్రూప్ కూడా ఉందని వారు కూడా కలిసి వస్తే సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణను వెల్లడిస్తామని తెలిపారు. ఇప్పటివరకు ఒక గ్రూప్ కు అధ్యక్షులుగా కొనసాగుతూ వస్తున్న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తాజా మాజీ సభ్యులు, చండీఘర్ రాష్ట్రానికి చెందిన వినోద్ కుమార్ కోహ్లీ తో పాటు అస్సాం కు చెందిన మరో గ్రూప్ అధ్యక్షులు గీతార్థ్ పాఠక్ లు ఇకపై ఒకే వేదికగా పనిచేస్తామని ప్రకటించారు. మాజీ ఐ జె యు అధ్యక్షులు సురేష్ అకౌరీ ,ఢిల్లీ కీ చెందిన ఐ ఎఫ్ జె నాయకురాలు సబీన ఇంద్రజిత్, ఐ జె యు ప్రధాన కార్యదర్శి గా పని చేసిన సబా. నాయకన్ ల సలహాలు తీసుకొని ముందుకు సాగుతామని ప్రకటించారు. ఆరు మాసాల్లో ప్లీనరీ నిర్వహించి ఎన్నికలు జరుపుకోవడానికి గాను ఒక అడహక్ కమిటీ ని వేస్తున్నట్లు తెలిపారు. చీఫ్ రిటర్నింగ్ ఆఫీసర్ గా గుజరాత్ కు చెందిన ప్రజాపతి ని నియమించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారితో అడహక్ వర్కింగ్ కమిటీని ప్రకటించారు.

## దిగజారుడు మాటలు సమంజసం కాదు

రాజమౌళి వ్యాఖ్యలపై ఖండన : విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రామబంటు ఆంజనేయుడి విషయంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆస్కార్ అవార్డు విన్నర్.. ప్రముఖ దర్శకుడు రాజమౌళి స్థాయిని మరిచి ప్రవర్తించారని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముక్ పగుడాకుల బాలస్వామి ఆరోపించారు. తాను నాస్తికుడినని, దేవుడిపై విశ్వాసం లేదంటూనే ఆంజనేయస్వామి ప్రస్తావన తీసుకువచ్చి హిందుత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం తో తన స్థాయిని తాను తగ్గించుకున్నాడని పేర్కొన్నారు. ఇటీవల వారణాసి సినిమా పేరు ప్రకటన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆంజనేయస్వామిని విమర్శించినట్టు మాట్లాడి హిందువుల మనోభావాలను గాయపరిచారన్నారు. సినీరంగంలో అత్యున్నత అవార్డు ఆస్కార్ అందుకున్న వ్యక్తి..స్థాయిని మరిచి దిగజారి మాట్లాడటం సమంజసం కాదన్నారు. తన సినిమాలలో ధర్మం గురించి, భారతీయ ఇతిహాసాల గురించి, హిందూత్వం గురించి చూపించడం కేవలం డబ్బుల కోసమేనా ..? అని ప్రశ్నించారు. సమాజంలో ప్రముఖమైన వ్యక్తులు తమను తాము మార్కెటింగ్ చేసుకోవడం కోసం హిందుత్వాన్ని విమర్శించడం ఫ్యాషన్ గా మారిపోయిందని బాలస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో ఘాటుగా స్పందించారు. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న వ్యక్తి మాటలు చీఫ్ పబ్లిసిటీ కోసం ఉపయోగించడం చూస్తే ఆ వ్యక్తిపై జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. సమాజంలో పరపతి గల వ్యక్తులు హుందాగా వ్యవహరించాల్సింది పోయి, దిగజారుడు మాటలు మాట్లాడటం వారి అపరిపక్వతకు నిదర్శనమని విమర్శించారు. సినిమా పేరు విడుదల చేసే క్రమంలో టెక్నికల్ ఇష్యూ కు.. ఆంజనేయస్వామికి ముడి పెట్టడం రాజమౌళి అజ్ఞానాన్ని సూచిస్తుందని అన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, ఆంజనేయుడు, సీతామాత.. ఇలా దేవుళ్ళ పేరుతో సినిమాలు తీసి వ్యాపారం చేసుకునే వ్యక్తులు దేవుళ్ళని విమర్శిస్తూ, మార్కెటింగ్ చేసుకోవడాన్ని హిందూ సమాజం హర్షించదన్నారు. నాస్తికత్వం అంటే హిందూ దేవి దేవతలను అవమానించడం కాదు అనే విషయం రాజమౌళి గుర్తు చేసుకోవాలన్నారు. ఉన్నతమైన వ్యక్తులు కొన్ని విషయాలు నచ్చకపోయినా.. బహటంగా మాట్లాడకూడదు అని విచక్షణ లేని రాజమౌళి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని బాలస్వామి డిమాండ్ చేశారు. రంగుల ప్రపంచంలో రాటు తేలుతున్న రాజమౌళి.. హిందూ దేవుళ్లను కేవలం ధన దాహానికి ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు. భక్తి ముసుగులో హిందుత్వాన్ని తెరపై చూపించి సొమ్ము చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆకాశంపై ఉమ్మి వేస్తే ఏం జరుగుతుందో.. నేడు ఆంజనేయస్వామి విమర్శించిన రాజమౌళికి అదే జరుగుతుందని స్పందించారు. ఆంజనేయ స్వామి భక్తులకు, హిందూ సమాజానికి రాజమౌళి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీసీలను నమ్మించి మోసగించిన కాంగ్రెస్



- బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ జరిగే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తాం
- బీసీలకు వ్యతిరేకమైన పార్టీ బిజెపి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేలా జేఏసీ ఉద్యమం
- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి
- మాజీ గవర్నర్ దత్తాత్రేయ సీఎం, పీసీసీ చీఫ్‌లతో మాట్లాడి బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ప్రయత్నిస్తాం
- విహెచ్, మధు యాష్కీల వెల్లడి
- బీసీ జేఏసీ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధిబీ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి దేశంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని, ఎందుకు రాజ్యాంగ సవరణ కోసం కాంగ్రెస్ బిజెపి లు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని లేనిపక్షంలో, ఆయా పార్టీలను బీసీ వ్యతిరేక పార్టీలుగా ప్రకటిస్తామని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. శుక్రవారం హైదరాబాదులోని కాచిగూడ లో ఉన్న హెూటల్ అభినందన్ గ్రాండ్ లో బీసీ రిజర్వేషన్లు - సర్పంచ్ ఎన్నికలు - భవిష్యత్ కార్యాచరణ పై బీసీ జేఏసీ విస్తృత స్థాయి సమావేశం బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగింది. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కాంగ్రెస్ నేతలు వి హనుమంతరావు, మధు యాష్కీ గౌడ్, హై కోర్ట్ రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్, సినీ దర్శకులు ఎన్ శంకర్, తెలంగాణ విటల్ పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు సుదీర్ఘంగా సాగిన జేఏసీ సమావేశంలో 136 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, 40 బీసీ సంఘాల అధ్యక్షులు, అన్ని యూనివర్సిటీల ప్రొఫెసర్లు, 20 ఉద్యోగ సంఘాల నేతలు, అన్ని యూనివర్సిటీల విద్యార్థి జేఏసీ నేతల తో వందలాదిమంది బీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా బీసీ జేఏసీ పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించారు, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షు లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దొడ్డి దారిన బీసీలను నమ్మించి మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తుందని, చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావాలని బీసీలు కోరుతుంటే పార్టీ పరంగా ఇస్తామంటూ మాట మారుస్తుందని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. గాంధీభవన్ లో ప్రకటించాల్సిన పార్టీ పరమైన రిజర్వేషన్లను క్యాబినెట్లో ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు, బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బీసీ సంఘాలు, కుల సంఘాలు మేధావుల తో చర్చించాలని, సర్పంచ్ ఎన్నికలకు ముందే సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలని, డిసెంబర్ మొదటివారం నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను వేదికగా చేసుకుని రాహుల్ గాంధీ ద్వారా పార్లమెంటులో ప్రవేటు బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని అందులో భాగంగానే ఈనెల 25న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం, 30న బీసీల రాజకీయ యుద్ధభేరి సభ, డిసెంబరు 9న పార్లమెంట్ ముట్టడి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ముందుకు సాగాలని తాను కోరుకుంటునాన్నారు, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాజ్యాంగ సవరణ ద్వారా మాత్రమే ఇది సాధ్యపడుతుందని, బీసీల ఆకాంక్షలను గుర్తించి ప్రధాని నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించడానికి కృషి చేస్తాడని విశ్వాసం తనకుందన్నారు. అడగకుంటే అమ్మాయినా అన్నం పెట్టదని, అందుకే బీసీలు తమ హక్కుల సాధన కోసం గ్రామస్థాయి నుండి ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు బీసీ జేఏసీ ఉద్యమానికి తన ముందుగా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు. టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, పిసిసి మాజీ అధ్యక్షులు వి హనుమంతరావులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి మోకాల అడ్డడం తోని బీసీ రిజర్వేషన్ల సమస్య మొదటికి వచ్చిందని, ఈరోజు బీసీలలో వస్తున్న ఉద్యమాన్ని గుర్తించి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టానికి ఈ పార్లమెంట్ సమస్యలను ఆమోదించాలని వారూ కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం బిసి జేఏసీ చేస్తున్న ఆందోళన దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో మాట్లాడి బీసీ రిజర్వేషన్ల విషయంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లడం, రాహుల్ గాంధీ తో మాట్లాడి పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లు ప్రైవేట్ బిల్లు కాంగ్రెస్ పార్టీ పెట్టెల కృషి చేస్తామని, బీసీ జేఏసీ తలపెట్టిన చలో ఢిల్లీ కి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు తెలియజేశారు. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు దేశంలో 50 శాతం సీలింగ్ దాటినప్పుడు లేని అభ్యంతరాలు బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే కోర్టులకు ఎందుకు అభ్యంతరాలని, కోర్టులో కూడా బీసీలకు న్యాయం జరగదని బీసీ రిజర్వేషన్ల విషయంలో తేలీ పోయిందన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బిజెపి ఇద్దరు మోసం చేస్తున్నారని వీరిని బీసీ వ్యతిరేకులుగా ప్రకటించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ కుల సంఘాల వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కోచెర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, ప్రొఫెసర్ సంఘనీ మల్లేశ్వర్, ప్రొఫెసర్ బాగయ్య, పుట్టం పురుషోత్తం, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాం కుర్మా, దర్శకుడు ఎన్ శంకర్, ఉప్పరి శేఖర్ సగర, చంద్రశేఖర్ గౌడ్, బి మని మంజరి సాగర్, దీటి మల్లయ్య, వీరస్వామి, తీగల ప్రదీప్ గౌడ్, జుర్రీ గల శ్రీనివాస్, జిల్లెల్ల నరసింహ, గడిల కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భారత బాక్సర్ల 'రియల్ పంచ్'

గ్రేటర్ నోయిడాలోని షహీద్ విజయ్ సింగ్ పథిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా జరుగుతున్న 'వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్ 2025' లో భారత బాక్సర్లు చారిత్రక ఘట్టానికి చేరుకున్నారు. మొత్తం ఎనిమిది మంది మహిళలు, ఏడుగురు పురుషులు ఫైనల్స్‌కు చేరుకున్నారు, దీనితో ఒక ప్రపంచ స్థాయి పోటీలో భారత్ అత్యధిక పతకాలను సాధించేందుకు సిద్ధంగా ఉంది. 16 దేశాల నుండి 130 మందికి పైగా ఎలైట్ బాక్సర్లు పోటీపడినప్పటికీ, టోర్నమెంట్‌లో ఆతిథ్య దేశమైన భారత్ పురుషులు, మహిళల విభాగాలలో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. భారత బాక్సింగ్ క్రీడ ఈ స్థాయిలో పుంజుకోవడానికి ప్రధాన కారణం ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ ప్రదర్శించిన నిలకడ. తెలంగాణకు చెందిన నిఖత్ తన క్లాస్‌ను మరోసారి చాటుకుంది. రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన నిఖత్, సిఐఎస్ క్రీడల స్వర్ణ పతక విజేత ఉజ్బెకిస్తాన్‌కు చెందిన గుల్సెవార్ గనియేవాను 5–0 తేడాతో ఓడించి 51 కిలోల ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆమె తన ఖచ్చితత్వం, ఫుట్‌వర్క్‌తో మూడు రౌండ్లలోనూ ఆధిపత్యం చెల్లాయించింది. నిఖత్ ప్రదర్శన, భారత్ టోర్నమెంట్‌ను శాసిస్తోందనే వాస్తవాన్ని నిరూపించింది. భారత మహిళా బృందం ఆధిపత్యం ఈ టోర్నమెంట్‌లో చాలా స్పష్టంగా కనిపించింది. ప్రీతి పవార్ (54 కిలోలు) టోర్నమెంట్‌లో అతిపెద్ద సంచలనం సృష్టించింది. టోక్యో ఒలింపిక్ పతక విజేత, మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన హువాంగ్ హ్సియావో వెన్‌ను తన అద్భుతమైన నియంత్రణతో, పదునైన కదలికలతో ఓడించింది. అరుంధతి చౌదరి సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి వచ్చి జర్మనీకి చెందిన లియోనీ మిల్లర్‌ను ఆర్ఎస్‌సి ద్వారా నిలువరించింది. ప్రపంచ ఛాంపియన్ మీనాక్షి (48 కిలోలు) కొరియాకు చెందిన బాక్ చో–రాంగ్‌పై 5–0 తేడాతో క్లినికల్ విజయాన్ని సాధించింది. నూపుర్ షియోరాన్, పర్వీన్ సహా ఇతర బాక్సర్లు బలమైన విజయాలు సాధించారు. ఇంతకుముందు ప్రపంచంలో నెం. 2 స్థానంలో ఉన్న భారత మహిళా జట్టు ఇప్పుడు అగ్రస్థానానికి చేరుకోవడానికి కేవలం ఒక్క అడుగు దూరంలో ఉంది. మహిళల విజయాల వెలుగులో ఉన్న పురుషులు, ఇప్పుడు ఏడుగురు ఫైనల్స్‌లో నిలిచి, ప్రపంచ ఛాంపియన్లు, కాంటినెంటల్ పతక విజేతలు మరియు టాప్ సీడ్స్‌పై చిరస్మరణీయ విజయాలు సాధించారు. పవన్ బర్త్వాల్ (55 కిలోలు) బ్రేక్‌అవుట్ పేరుగా ఎదిగాడు. బ్రెజిల్‌కు చెందిన వరల్డ్ కప్ స్వర్ణ పతక విజేత అల్టిన్‌బెక్ నూర్సుల్తాన్‌ను 5–0 తేడాతో చిత్తు చేశాడు. జాదుమణి సింగ్ తన దూకుడు ఆటతీరుతో ప్రేక్షకులకు అభిమానిగా మారాడు, భారీకాయుడు నరేందర్ బెర్వాల్ (90ం కిలోలు) తన ట్రేడ్‌మార్క్ శక్తితో ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సుమిత్, నవీన్, అంకుష్, అభినాష్ సాధించిన విజయాలు, మరియు హితేష్ చూపిన అద్భుత ప్రదర్శన భారత పురుషుల బాక్సింగ్‌లో కొత్త లోతును, దశాబ్దాలుగా కోరుకుంటున్న విజయాన్ని హైలైట్ చేస్తాయి.

బాక్సింగ్ క్రీడ అనేది కేవలం శక్తిని, పోరాటాన్ని మాత్రమే కాదు, క్రమశిక్షణ, వేగం, మనో నిబ్బరాన్ని కూడా నేర్పుతుంది. అయితే, భారతదేశంలో క్రికెట్ వంటి కొన్ని క్రీడలకు లభించినంత గుర్తింపు, ప్రోత్సాహం బాక్సింగ్‌కు లభించడం లేదు అనేది చేదు నిజం. ఈ విస్మరణ కారణంగా, గ్రామీణ మరియు పేద నేపథ్యం నుండి వచ్చిన ప్రతిభావంతులైన బాక్సర్లు తగిన మద్దతు లేక తమ కలలను నెరవేర్చుకోలేకపోతున్నారు. ముఖ్యంగా సరైన శిక్షణా కేంద్రాలు, ఆధునిక పరికరాలు, అంతర్జాతీయ టోర్నీలలో పాల్గొనేందుకు ఆర్థిక సాయం వంటి ప్రాథమిక అవసరాలు తీరడం లేదు. ప్రభుత్వం మరియు కార్పొరేట్ సంస్థలు ఈ క్రీడను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది, లేదంటే 'వరల్డ్ కప్ ఫైనల్స్ 2025' లో మన బాక్సర్లు సాధించిన అద్భుతమైన విజయం కేవలం అరుదైన విజయంగానే మిగిలిపోతుంది. ఒకప్పుడు అంతర్జాతీయ వేదికలపై భారత బాక్సింగ్‌కు పెద్దగా గుర్తింపు ఉండేది కాదు. కానీ, గత రెండు దశాబ్దాలుగా మన బాక్సర్లు సాధించిన విజయాలు, ముఖ్యంగా మహిళా బాక్సర్లు ప్రదర్శించిన పోరాటం ద్వారా ఈ క్రీడ వెలుగులోకి వచ్చింది. మేరీ కోమ్ వంటి దిగ్గజ క్రీడాకారిణులు ఒలింపిక్స్ మరియు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లలో పతకాలు సాధించడం ద్వారా బాక్సింగ్‌కు సరికొత్త దిశానిర్దేశం చేశారు. ఆ తర్వాత నిఖత్ జరీన్, జాస్మిన్ లాంబోరియా వంటి యువ ప్రతిభావంతులు ప్రపంచ వేదికలపై భారత ఆధిపత్యాన్ని నిలబెట్టారు. ప్రభుత్వాలు 'ఖేలో ఇండియా' వంటి పథకాల ద్వారా క్రీడాకారులకు సాయం అందిస్తున్నప్పటికీ, ఆ సాయం మరింత పటిష్టంగా, స్థిరంగా ఉండాలి. బాక్సింగ్ అంటే కేవలం ముష్టి యుద్ధం కాదు, దేశ కీర్తిని పెంచే గొప్ప క్రీడగా గుర్తించి, మౌలిక వసతులు కల్పిస్తేనే, ఈ ప్రపంచకప్ ఫైనల్స్ విజయం పునాదిగా, భారత బాక్సింగ్ ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుకోగలుగుతుంది. ప్రస్తుత 'వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్' లో 15 మంది బాక్సర్లు ఫైనల్స్‌కు చేరడం, 9 స్వర్ణాలు సాధించడం ఒక శుభ పరిణామం. ఇది భారత బాక్సింగ్ లోని లోతును, దాగి ఉన్న ప్రతిభను సూచిస్తుంది. ఈ విజయాన్ని ఒక వేడుకగా చూడటంతో పాటు, దీన్ని ఒక ప్రారంభంగా భావించాలి. యువ బాక్సర్లకు చిన్నప్పటి నుంచే నాణ్యమైన శిక్షణ, సరైన పోషకాహారం మరియు పూర్తిస్థాయి వైద్య సదుపాయాలు కల్పించాలి. జాతీయ స్థాయిలో ప్రదర్శన ఆధారంగానే కాకుండా, ప్రతిభ ఆధారంగా ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రభుత్వాలు అండగా నిలబడాలి. అప్పుడే, బాక్సింగ్ అనేది కేవలం కొంతమంది ధైర్యవంతుల క్రీడగా కాకుండా, దేశవ్యాప్తంగా విజయాలను సాధించే క్రీడగా విస్తరిస్తుంది. భారత బాక్సింగ్ క్రీడ అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవాలంటే, కేవలం తాత్కాలిక విజయాలను మాత్రమే చూసి సంతృప్తి చెందితే సరిపోదు. క్రీడా మంత్రిత్వ శాఖ, క్రీడా ప్రాధికార సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించాలి. దీనిలో భాగంగా, దేశంలోని ప్రతి రాష్ట్రంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ప్రాంతీయ శిక్షణా కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలి. ఈ కేంద్రాలలో ఆధునిక రింగ్‌లు, శిక్షణా పరికరాలు మరియు ఫిట్‌నెస్ నిపుణులను అందుబాటులో ఉంచాలి. అలాగే, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కోచ్‌లను నియమించడం లేదా దేశీయ కోచ్‌లకు మెరుగైన శిక్షణా కార్యక్రమాలను అంతర్జాతీయ కోచ్‌ల పర్యవేక్షణలో అందించడం చేయాలి. కోచ్‌లకు స్థిరమైన జీతాలు, ప్రోత్సాహకాలు కల్పించడం అత్యవసరం. బాక్సింగ్ క్రీడాకారులకు నిరంతరంగా ఆర్థిక సహాయం అందించడానికి ఒక ప్రత్యేక 'బాక్సింగ్ ఫండ్' ఏర్పాటు చేయాలి. ఈ ఫండ్ ద్వారా క్రీడాకారుల శిక్షణ, పోషకాహారం, విదేశీ శిక్షణా పర్యటనల ఖర్చులను భరించాలి. అలాగే, వారికి పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత కల్పించాలి. ఈ సహాయం కేవలం జాతీయ స్థాయిలో ప్రదర్శన ఆధారంగానే కాకుండా, ప్రతిభ ఆధారంగా ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రభుత్వం అండగా నిలబడాలి. మరో ముఖ్యమైన చర్య ఏమిటంటే, పాఠశాల మరియు కళాశాల స్థాయిలో బాక్సింగ్‌ను తప్పనిసరి క్రీడగా ప్రోత్సహించడం. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు అందించడం ద్వారా యువతలో బాక్సింగ్ పట్ల ఆసక్తి పెంచాలి, తద్వారా పటిష్టమైన క్రీడా పునాదిని నిర్మించవచ్చు. 'వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్ 2025' లో 9 స్వర్ణాలు సహా 20 పతకాలు సాధించడం అనేది భారత బాక్సింగ్ చరిత్రలో ఒక గొప్ప మైలురాయి. నిఖత్ జరీన్, జాస్మిన్ లాంబోరియా వంటి ఛాంపియన్ల విజయాలు రాబోయే తరాలకు స్ఫూర్తిని ఇస్తున్నాయి. అయితే, ఈ అద్భుతమైన విజయాన్ని నిలబెట్టుకోవడానికి మరియు అంతర్జాతీయ వేదికలపై భారత ఆధిపత్యాన్ని స్థిరంగా కొనసాగించడానికి, ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు మరియు క్రీడాభిమానులు కలిసికట్టుగా బాక్సింగ్ క్రీడకు మౌలిక సదుపాయాల పరంగా, ఆర్థికంగా పూర్తిస్థాయిలో అండగా నిలవాలి. ఈ సామూహిక కృషి ద్వారానే భారత బాక్సింగ్ ప్రపంచంలోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించగలుగుతుంది మరియు ఈ స్వర్ణయుగం కొనసాగుతుంది

# పంచాయతీ పోరుకు 'డిసెంబర్' డెడ్ లైన్!

- మార్చి 31 లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని వ్యూహాత్మకంగా లక్ష్యం
- డెడికేటెడ్ కమిషన్ రిజర్వేషన్ల నివేదిక ప్రభుత్వానికి చేరినా రిజర్వేషన్లు 50% పరిమితి
- బీసీ కోటాపై హైకోర్టు విచారణ తో సహా పలు చట్టపరమైన సవాళ్లు
- నామినేషన్లకు ముందే 'బినామీ' వ్యూహాలతో బరిలోకి దిగుతున్న ఆశావహులు
- ఇప్పటికే సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతలపై ఎస్ఈసీ దిశానిర్దేశం




ఫిరోజ్‌ఖాన్
9640466464

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ డెడ్లైన్ రాజకీయ వర్గాల్లో పెను వేడి పుట్టిస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన సుమారు ?3,000 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులను కాపాడుకునే ఏకైక లక్ష్యంతో, మార్చి 31వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 25 లేదా 26 తేదీల్లో షెడ్యూల్ విడుదల చేసేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. డెడికేటెడ్ కమిషన్ రిజర్వేషన్ల నివేదిక ప్రభుత్వానికి చేరినప్పటికీ, 50% పరిమితి, బీసీ కోటాపై హైకోర్టు విచారణ వంటి చట్టపరమైన సవాళ్లు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. 'ప్రజా పాలన వారోత్సవాలు' పూర్తవడానికి ముందే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడం వెనుక, అధికార పార్టీ తమ పథకాల ప్రచారాన్ని ఎన్నికల ప్రయోజనాలకు వాడుకోవాలనే 'రహస్య వ్యూహం' ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో పాత జీవోలను రద్దు చేయకుండా హడావుడిగా కొత్త నివేదికకు ఆమోదం తెలపడం 'చట్టపరమైన సవాల్'కు తెరతీసింది. ఏదేమైనా, డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమవుతుండగా, ఆశావహులు తమ నామినేషన్లకు ముందే 'బినామీ' వ్యూహాలతో బరిలోకి దిగుతున్నారు.

**ఎస్ఈసీ అత్యున్నత సమీక్ష..** ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి తప్పులు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించడం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై ఎస్ఈసీ దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 20–25 తేదీలలోపు ఎన్నికల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం లక్ష్యంగాపెట్టుకుందనే సమాచారం వెలువడింది. భద్రతాకారణాల దృష్ట్యా మూడు దఫాల్లో పోలింగ్ నిర్వహించడానికి ఎస్ఈసీ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

**ఎటూ తేలని రిజర్వేషన్ల శాతం..** పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అతిపెద్ద సవాలుగా ఉన్న రిజర్వేషన్ల అంశంపైనే ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతోంది. 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే–2024 నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంది. అయితే, గతంలో 42% రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నించగా కోర్టు అడ్డుకుంది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు బీసీల రిజర్వేషన్ కోటా పెంచుతారా లేదా పాత పద్ధతి (సుమారు 22.3%) నే కొనసాగిస్తారా అనేది తేలాల్సి ఉంది. ఈ అంశంపై హైకోర్టు తీర్పు, ప్రభుత్వ తుది నిర్ణయానికి కీలకం కానుంది.

**జీవో జారీ హడావుడి..** డెడికేటెడ్ కమిషన్ నివేదికకు సర్క్యులేషన్ విధానంలో కేబినెట్ మంత్రుల ఆమోదం తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే, పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్ల శాతాన్ని ఖరారు చేస్తూ జీవో జారీ చేయనుంది. జీవో రాగానే, జిల్లా అధికారులు రెండు రోజుల్లో స్థానిక జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవోలు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేసి, జాబితాను గెజిట్ రూపంలో ఈ నెల 23న ప్రచురించాలని పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాత మార్పులు చేయరాదనే ఎస్ఈసీ ఆదేశంతో, అధికారులు తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేసేందుకు అత్యంత అప్రమత్తంగా ఉన్నారు.

**మ్యాపింగ్లో తప్పులు లేకుండా కసరత్తు..** ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎస్ఈసీ పూర్తి చేస్తోంది. 23వ తేదీన తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలవారీగా ప్రచురించనున్నారు. ఓటర్ల అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం ప్రక్రియ కొనసాగుతోంది. ముఖ్యంగా, ఒకే ఇంట్లోని ఓటర్లు వేర్వేరు వార్డుల్లో ఉండకుండా, ఒకే వార్డు పరిధిలోకి వచ్చే విధంగా మ్యాపింగ్లో తప్పులను సవరించాలని ఎస్ఈసీ అధికారులను ఆదేశించింది. పాత జాబితాలో కొత్తగా ఓటర్లను చేర్చడం, తీసివేయడం చేయవద్దని స్పష్టం చేయడం ద్వారా, వివాదాలకు తావు లేకుండా ఎన్నికలకు వెళ్లాలని యంత్రాంగం భావిస్తోంది.

**డబ్బు, మద్యం పంపిణీకి అడ్డుకట్ట వేయడం సవాలే..** మొత్తంగా, డిసెంబర్ డెడ్లైన్ను చేరుకునేందుకు యంత్రాంగం వేగంగా కదులుతోంది. ఈ హడావుడి వెనుక ఉన్న ఆర్థిక ఒత్తిడిని పక్కన పెడితే, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడం అత్యవసరం. అయితే, క్షేత్ర స్థాయిలో అధికార పార్టీ మద్దతుదారులు తమకు ఎన్నికల యంత్రాంగం నుంచి 'మౌన సహకారం' ఉంటుందనే ధీమాతో ఉండగా, ప్రతిపక్ష శిబిరంలో మాత్రం రిజర్వేషన్ల ప్రక్రియలో లోపాలు జరుగుతాయేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థుల ఎంపికలో పార్టీల 'బినామీ' వ్యూహాలు, ఆర్థిక బలం ప్రధాన పాత్ర పోషించనున్నాయి. ముఖ్యంగా, 'డబ్బు, మద్యం పంపిణీ' సంస్కృతికి అడ్డుకట్ట వేయడం ఎస్ఈసీకి అతిపెద్ద సవాలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. ఎన్నికల ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటర్లపైనా, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎస్ఈసీపైనా ఉంది.

# భారత్ చేతిలో బంగ్లా నిర్ణయం



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆ దేశ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ మరణశిక్ష విధించింది. బంగ్లా దేశంలో అల్లర్లకు కారణమైన హసీనా ప్రస్తుతం భారత్ లోనే ఉంటోంది. మరణ శిక్ష... ఇదేమీ ఊహించనిది కాదు. అధికారంలో ఉన్నా లేకున్నా చట్టా నికి ఎవరూ అతీతులు కారు అనేది న్యాయ పరిభాషలో సూత్రంగా వర్తిస్తుంది. లోకకళ్యాణం కోసం దేశాధినేతలు తీసుకునే ప్రతి నిర్ణయం సక్సెస్ అవ్వకపోవచ్చు. కానీ వాళ్లు దేశ విధ్వంసానికి పాల్పడుతున్నారని చెప్పడం అతీతం కాదనే అనుకోవాలి. హసీనా అంటే చిన్న స్థాయి నుంచి వచ్చిన వ్యక్తి అనుకోవడం కాదు... ఆమె బంగ్లాదేశ్ మొట్టమొదటి ప్రధాని ముజిబుల్ కుమార్తె. ఆ దేశ ఏర్పాటు, నిర్మాణంలో పాలు పంచుకున్న కుటుంబం. ఎంతో కొంత దేశభక్తి లేకుండా ప్రధాని బాధ్యతలు స్వీకరించారంటే మామూలు విషయం కాదు. ఆ కుటుంబం చేసిన త్యాగాలు అన్నీ ఇన్నీ కావు. 1971లో బంగ్లాదేశ్ విమోచన కోసం పోరాడి బంగ్లాదేశ్ ప్రత్యేక దేశంగా అవతరించేందుకు ముజిబుర్ ఎంతో కృషి చేసింద్రు. ప్రజల్లోంచి ఉద్యమాలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించడమో, లేకుంటే అణచివేయడమో ప్రభుత్వాలు చేయగలిగిన పని. ఆమె కూడా అదే చేశారు. అయితే కొన్ని నిర్ణయాలు ప్రజలకు నచ్చకపోవచ్చు. వాటినే బూచిగా చూపి విపక్షాలు కూడా జనాన్ని చైతన్య వంతుల్ని చేసి ఇరికించే శ్రమ తీసుకున్నారేమో.... అనిపిస్తుంది. బంగ్లాదేశ్ విమోచన పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమర యోధుల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కేటాయింపుతో నిరుద్యోగులు, విద్యార్థుల్లో ఆందోళన రేకెత్తింది. అదే ఉద్యమానికి దారి తీసింది. జూలై 15న విద్యార్థులు ఉవ్వెత్తున చేసిన తిరుగుబాటు ను ఉక్కుపాదంతో అణచివేయాలని హసీనా తీర్మానించారు. అయితే హసీనా నిర్ణయం ఎక్కడో బెడిసి కొట్టి... 1400 మంది మృతికి ఆ నిర్ణయం కారణమైంది. మానవత్వాన్ని మరచి ఎంతో మంది బలైపోవడానికి ఆమె నిర్ణయం దారి తీసింది. దీంతో జనాగ్రహం వ్యక్తమైంది. ఉద్యమాన్ని కట్టడి వ్యూహాలకు కర్త, కర్మ, క్రియా హసీనాయేనని ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం అభియోగాలు మోపింది. కాగా ఉద్యమ సమయంలో ఉద్యమ కారులపైకి హసినా తమ సొంత పార్టీ అవామీ లీగ్ కార్యకర్తలను కూడా ఉసికొల్పారని ఆరోపణలు. ప్రజా స్వామ్య పునాదుల పునరుద్ధరణకు తాము కృషి చేస్తున్నామని చెప్పుకునే తాత్కాలిక ప్రభుత్వ అధినేత ముహ మ్మద్ యూనస్ మాత్రం హసీనాకు పడిన మరణ శిక్ష సబబే అని వ్యాఖ్యానించారు. కాగా ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపిత తీర్పుయని, ఒక అనామిక ప్రభుత్వం ఒత్తిడితో వెల్లడైన తీర్పుగా హసీనా పేర్కొన్నారు. 1975లో సైనిక తిరుగుబాటులో తల్లిదండ్రులు, ముగ్గురు సోద రులు, మరికొందరు కుటుంబ సభ్యులు హతమయ్యారు. అనంతరమే ఆమె దేశ రాజకీయాల్లోకి ప్రవేశించాల్సిన అగత్యం ఏర్పడింది. ఈ ట్రిబ్యునల్ ఆనాటి హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కు కూడా మరణశిక్ష విధించింది. మాజీ ఐజి చౌదరి అబ్దుల్లా అల్ మమూల్ కు ఐదేళ్ల శిక్ష పడింది. ఒక దేశంలో కానీ, ఒక రాష్ట్రంలో కానీ పాలకుల పట్ల విపక్షాలు తీవ్ర ఆగ్రహంతో ఉద్యమిం చినప్పుడు, వారిని దారిలోకి తెచ్చు కోవాలని ప్రయత్నాలు ఉంటాయి. అది ప్రభుత్వ బాధ్యత. తాత్కాలిక ప్రభుత్వం ఉద్యమకారులకు చేసిందేమీ లేదు. కానీ హసీనాకు శిక్షపడిందంటేనే అది వారికి న్యాయం జరిగినట్లు భావించాలని చెబుతోంది. ఇదిలా ఉంటే హసీనాకు శిక్ష అయితే వేయగలిగారు కానీ... ప్రస్తుతం ఆమె భారత్ లో ఉంది. ఎక్కడో రహస్యంగా దాక్కోలేదు. ఆమెకు భారత ప్రభుత్వం రక్షణ కల్పి స్తోంది. బంగ్లాలో నిరసనకారులను చిత్రహింసలకు గురి చేయడం, విద్యార్థులపైకి దాడి చేసిన చర్యలకు జవాబుదారీగా ఆమెను ట్రిబ్యునల్ అభిశంసించింది. విద్యార్థులపై దాడి జరిగేలా హసీనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిందని మరో ఆరోపణలున్నాయి. ఏదిఏమయినా ముస్లిం దేశాలలో అధికారపక్షాన్ని తిరుగుబాటుతో పడగొట్టడమనేది తరచు జరిగే ప్రక్రి య. గతంలో ఆయా ప్రభుత్వాలను సైన్యమే కూలదోసేది. కానీ ఇక్కడ బంగ్లాదేశ్ విషయం వేరు. ఇక్కడ ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేసిన సైన్యం కూడా మాటవడాల్సి వచ్చింది.

ప్రస్తుతం భారత్లో ఉన్న హసీనాను ఎలాగైనా స్వదేశానికి రప్పించుకొని మరణశిక్ష అమలు చేయాలని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం కొత్త వ్యూహాలు పన్నుతోంది. బంగ్లాదేశ్లో మరణశిక్ష విధించబడిన షేక్ హసీనాను తక్షణమే తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ భారత్ కు విజప్తి చేసింది. భారత్, బంగ్లా మధ్య ఉన్న ఒప్పందం మేరకు షేక్ హసీనా ను తమకు అప్పగించడమే తక్షణ కర్తవ్యమని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం భారత్ ను కోరుతోంది. అయితే బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలు కాపాడే దిశగా శాంతి ప్రజాస్వామ్యం, స్థిరత్వం కలిగేటట్లు తమ దేశ నిర్ణయాలు ఉంటాయని భారత్ ప్రకటించింది. ఈ రెండు దేశాల మధ్య ఉన్న ఒప్పందంలో హత్య, ఉగ్రవాదం, వంటి నేరాలు మినహా రాజకీయ స్వభావమున్న నేరాల్లోని నిందితులను అప్పగించకుండా భారత్ తిరస్కరించే అవకాశముంది. రాజకీయ ప్రేరేపిత ఒప్పందాలను తిరస్కరించే అధికారం భారత్ కు ఉంది. హసీనా విషయంలో ఆమె భవితవ్యం భారత్ తో ముడిపడి ఉంది. ఇప్పుడు భారత్ దేశ నిర్ణయం... హసీనాను అప్పగిస్తుందా, లేదో చూడాల్సిందే....

పట్న. హరి ప్రసాద్, 8790 84 3009

# నన్ను ఇన్వాల్వ్ చెయ్యొద్దు చారి గారూ...

**పాఠకుల లేఖలు**

సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాను గవర్నరు, రాష్ట్రపతి విధుల్లో వేలు పెట్టేది లేదని పరోక్షంగానైనా స్పష్టంగానే తెలియబర్చింది. రాష్ట్రపతి రిఫరెన్స్ ద్వారా అడిగిన ప్రశ్నలకు తన అభిప్రాయాల్ని ఐదుగురు జడ్జిల బెంచ్ ఏకగ్రీవంగా తెలియపర్చింది. కొండొకచో కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాన్ని, వాదన ను బలపర్చింది. శాసన వ్యవస్థ కు, కార్య నిర్వాహక వ్యవస్థకు నడుమ ఏర్పడగల వివాదాన్ని మీరూ మీరే చూసుకోండి గానీ నన్ను ఇన్వాల్వ్ చేయొద్దన్న తరహాలో జవాబులిచ్చింది.

ఈమధ్య గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వివాదాలు ఎక్కువవు తున్నాయి. కేంద్రం లో ఒక పార్టీ ప్రభుత్వం, రాష్ట్రంలో తస్మదీయ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి వివాదాలు వస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లు గవర్నర్ సంతకం పెడితేనే చట్టంగా మారుతుంది. ఆయన సంతకం పెట్టాలి, లేదా తిప్పి పంపాలి లేదా రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరుతూ పంపాలి. ఇలా ఏదో ఒక నిర్ణయం ఎప్పటిలోగా తీసుకోవాలన్నది రాజ్యాంగం చెప్పలేదు. అది ఆధారం చేసుకొని కొంత మంది గవర్నర్లు ఎటూ తేల్చకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారు. దాని వల్ల ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాను చట్టాన్ని అందివ్వలేని స్థితిలో పడుతుంది. ఇలాంటి కేసుల్లో గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది ఏమంటే మరీ జాప్యం చేసిన బిల్లుల్ని ఆటోమేటిక్ గా ఆమోదం పొందినట్లు. అయితే ఇప్పుడు అదే సుప్రీం కోర్టు అలా ఆటోమేటిక్ ఆమో దం అన్నది( డీమ్డ్ అస్సెంట్) రాజ్యాంగ బద్ధం కాదంది. అలాగే రాష్ట్రపతి, గవర్నర్ లు నిర్ణయం తీసుకోవడం పై ఎలాంటి గడువు లేదంది. పైగా వారి నిర్ణయాలు న్యాయ సమీక్ష కు అతీతం అని కూడా అభిప్రాయ పడింది. అయితే బిల్లులపై జాప్యం చెయ్యడం అన్యాయమని తోస్తే వాటిపై కాల పరిమితి పెట్టే అవకాశం కోర్టు తీసుకుంటుందని చెప్పింది. స్థూలంగా రాష్ట్రపతి, గవర్నర్ ల అధికారాల పట్ల, కేంద్రం వాదన పట్ల సానుకూల ధోరణి తో ఉందీ తీర్పు.

డా.డివి.జి. శంకరరావు, మాజీ ఎంపీ.
9440836931.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు
క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక
ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని
పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఇరవైల్లో వివాహం.. నేటి యువతకు బెస్ట్ ఆప్షనా?



- వివాహ వయస్సు తగ్గితే మాజానికి ఉపయుక్తమా?
- మహిళలు వివాహాలను ఆలస్యం చేయటం సరికాదంటున్న నిపుణులు
- త్వరగాపెళ్లాడి కుటుంబ జీవితం ఆరంభిస్తే ఎన్నోప్రయోజనాలు
- దేశ జనాభా సంతులనం, సామాజిక నిర్మాణంలో కుటుంబ వ్యవస్థ కు బలం
- మానసిక ప్రశాంతతను అందించి, ఉద్యోగంలో మెరుగైన ప్రదర్శన

తేజస్విని
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

**సాంస్కృతిక వారసత్వ బదిలీ::** కుటుంబ వ్యవస్థ అనేది భారతీయ సంస్కృతి, నాగరికత యొక్క పునాది. తల్లిదండ్రులు తమ పిల్లలకు నైతిక విలువలు, సాంప్రదాయాలు, కుటుంబ కట్టుబాట్లు గురించి నేర్పించడానికి కుటుంబం కేంద్రంగా పనిచేస్తుంది. త్వరగా కుటుంబాన్ని ప్రారంభించడం వలన, ఈ సాంస్కృతిక వారసత్వం తరం నుండి తరానికి సక్రమంగా, శక్తివంతంగా అందించబడుతుంది.

**వారసత్వం, అనుబంధాల పటిష్టత: :** చిన్న వయసులోనే పిల్లలను కనడం వలన, తాతలు, తల్లిదండ్రులు, పిల్లల మధ్య అనుబంధాలు మరింత పటిష్టమవుతాయి. తరాల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుంది, దీని వలన కుటుంబంలో స్థిరత్వం, ఐక్యత బలోపేతం అవుతాయి.

**విలువలతో కూడిన పౌరులు:** తల్లిదండ్రులు తమ 20లలో ఉన్నప్పుడు పిల్లలను పెంచడం వలన, వారు మరింత ఉత్సాహంగా, చురుకుగా వారికి విలువలతో కూడిన విద్య అందించగలుగుతారు. దీని వలన సమాజానికి బాధ్యతాయుతమైన, విలువలు తెలిసిన పౌరులు లభిస్తారు.

**సామాజిక విచ్ఛిన్నం నుండి రక్షణ:**
పశ్చిమ దేశాలలో కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం , ఏకాంత జీవనం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. భారతీయ యువత సకాలంలో కుటుంబాన్ని స్థాపిస్తే, ఈ సామాజిక విచ్ఛిన్నం నుండి సమాజం రక్షించబడుతుంది. వివాహాన్ని ఆలస్యం చేయకుండా, యువత వృత్తిపరమైన లక్ష్యాలను సాధించడానికి కొన్ని ఆచరణాత్మక పద్ధతులు ఉన్నాయి. భార్యాభర్తలిద్దరూ తమ వృత్తిపరమైన లక్ష్యాలను పంచుకొని, ఒకరికొకరు పూర్తి సహకారం అందించుకోవాలి. ఒకరు ఉన్నత చదువుల కోసం లేదా కొత్త ఉద్యోగం కోసం ప్రయత్నించినప్పుడు, మరొకరు తాత్కాలికంగా కుటుంబ బాధ్యతలను ఎక్కువగా స్వీకరించవచ్చు. ఉద్యోగం, కుటుంబాన్ని సమతుల్యం చేయడంలో సమర్థవంతమైన సమయ పాలన చాలా ముఖ్యం. పని వేళలు పూర్తయిన తర్వాత కుటుంబానికి నాణ్యమైన సమయాన్ని కేటాయించడం, వృత్తిపరమైన ఒత్తిడిని ఇంటి వరకు తీసుకురాకపోవడం నేర్చుకోవాలి. పిల్లల కోసం సరైన సమయాన్ని ఎంచుకోవడంలో స్పష్టమైన ప్రణాళిక ఉండాలిబీ కెరీర్ కీలక దశలలో సంతానాన్ని ఆలస్యం చేయడం, ఆ తర్వాత స్థిర పడిన తర్వాత పిల్లల కోసం ప్రణాళిక వేసుకోవడం ద్వారా వృత్తికి, కుటుంబానికి మధ్య సమతుల్యతను కాపాడవచ్చు. కుటుంబ బాధ్యతల్లో అవసరమైతే ఇతరుల సహాయం తీసుకోవడంలో తప్పులేదుబీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, లేదా అవసరమైతే శిశు సంరక్షకుల సహాయం తీసుకోవడం ద్వారా వృత్తిపై దృష్టి పెట్టే సమయాన్ని పెంచుకోవచ్చు. వేంబు సూచనను అనుసరించకుండా వివాహాన్ని ఆలస్యం చేయడం వలన యువత భావోద్వేగపరంగా, శారీరకపరంగా కొన్ని నష్టాలను ఎదుర్కొనే అవకాశం ఉంది. కెరీర్లో విజయం సాధించినప్పటికీ, భావోద్వేగ ఏకాంతం అనుభవించే ప్రమాదం ఉంది, 30లలో, 40లలో తమ జీవిత భాగస్వామి కోసం వెతుకులాట ఒత్తిడితో కూడినదిగా మారవచ్చు. అలాగే, 30ల చివరిలో లేదా 40 లలో సంతానం కోసం ప్రయత్నించినప్పుడు వైద్యపరమైన సమస్యలు ఎదు రయ్యే అవకాశం పెరుగుతుంది. వివాహాన్ని ఆలస్యం చేయడం వలన, కెరీర్లో పూర్తిగా స్థిరపడిన తర్వాత తల్లిదండ్రుల బాధ్యత వస్తే, దానిని నిర్వహించడం చాలా కష్టంగా మారుతుంది, ఎందుకంటే తక్కువ వయసులో ఉన్నంత శారీరక శక్తి ఈ వయసులో ఉండకపోవచ్చు. శ్రీధర్ వేంబు సందేశం యువతకు దూరదృష్టిని అందించిందిబీ కెరీర్ అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే, కానీ కుటుంబం అనేది జీవితానికి ఒక అర్థం, స్థిరత్వం అందిస్తుంది. కాబట్టి, యువత వివాహాన్ని ఆలస్యం చేయకుండా, తమ కెరీర్ లక్ష్యాలను సాధించడంలో భాగస్వామిని ఒక తోడుగా, బలంగా భావించాలి.

శ్రీధర్ వేంబు సందేశం నేటి యువతకు ఒక దూరదృష్టితో కూడిన ఆలోచనగా నిలుస్తుంది. ఇది కేవలం 20లలో వివాహం చేసుకోవాలని చెప్పే సలహా మాత్రమే కాదు, కెరీర్ లక్ష్యాలు, వ్యక్తిగత జీవితం, సామాజిక బాధ్యత అనే మూడు కీలక అంశాల మధ్య సమతుల్యత సాధించమని కోరుతోంది. వివాహం అనేది కెరీర్కు అడ్డంకి కాదని, ఒక బలమైన అండ అని యువత గుర్తించాలి. తద్వారా భావోద్వేగ స్థిరత్వం, ఆరోగ్యకరమైన సంతానం, మరియు దేశానికి అత్యంత కీలకమైన జనాభా సంతులనంను కాపాడవచ్చు. ఈ సమగ్రమైన దృక్పథాన్ని అవలంబించడం ద్వారానే యువత తమ వ్యక్తిగత కలలను సాకారం చేసుకుంటూనే, భారతదేశ భవిష్యత్తుకు తమ వంతు సేవ చేయగలుగుతారు.

# మార్కెటింగ్‌లో ఏజెంటిక్ ఎఐ: ప్రభావం అర్థం కావడం ఇంకా సవాలు

క్యాప్‌జెమిని రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రకటన ప్రకారం, సీఏమోలు ఇప్పుడు సవాళ్లతో ఉన్నా, మార్కెటింగ్‌లో %గా×% వినియోగం పెరుగుతోంది. సుమారు 70% సంస్థలు జనరేటివ్ ఎఐ ను ఉపయోగిస్తున్నా, కేవలం 7% మార్కెటింగ్ నాయకులు దీని ద్వారా వ్యూహాత్మక ప్రభావం సాధ్యమైందని భావిస్తున్నారు. కీ నిర్ణయాలలో సీఏమోల భాగస్వామ్యం గత రెండు సంవత్సరాల్లో 70% నుండి 55% కు తగ్గింది, మరియు మార్కెటింగ్ బడ్జెట్లు గణనీయంగా తగ్గాయి. ఫలితంగా, అధిక విలువ ఉన్న పని తక్కువగా చేస్తూ, తక్కువ విలువ ఉన్న పనులు ఎక్కువగా మానవీయంగా కొనసాగుతున్నాయి.

ప్రస్తుత మార్కెటింగ్, డేటా, టెక్నాలజీ వ్యూహాలు వినియోగదారుల అనుభవాన్ని వ్యక్తిగతీకరించడంలో విఫలమవుతున్నాయి. కేవలం 18% మార్కెటింగ్ నాయకులు ఎఐ ద్వారా వినియోగదారులతో వ్యక్తిగత అనుసంధానం విజయవంతమైందని భావిస్తున్నారు. సీఐఓ మరియు సీఏమోలు మధ్య మరింత సమన్వయం అవసరం, తద్వారా డేటా, సిస్టమ్స్, మరియు జట్ల సమగ్రత సాధించి ఎఐ ద్వారా వ్యాపార విలువను సాధించవచ్చు. ఎఐ పట్ల ఉన్న అధిక ఆశ, కానీ నైపుణ్యం, డేటా గోప్యత, భద్రత, ఆచార నైతిక సమస్యలు వంటి అడ్డంకులు కష్టాలను కలిగిస్తున్నాయి.

సీఏమోలు మార్కెటింగ్ విధానాన్ని పునఃరూపకల్పన చేసి, ఎఐ ను మొత్తం మార్కెటింగ్ విలువ గొలుసులో ఏకీకరణ అవసరం. 61% మార్కెటింగ్ నాయకులు విక్రయ, మార్కెటింగ్ వ్యూహాలను సమన్వయం చేసుకోవాలనుకుంటున్నారా?, షేర్డ్ కెపిఐలు తక్కువగా ఉన్నాయి. సరైన నైపుణ్యాలపై, ఎఐ ఆచార నైపుణ్యాలు, వ్యాపార వ్యూహాలపై దృష్టి పెట్టడం, మానవ-ఎఐ సమన్వయం పెంపొందించడం ద్వారా సీఏమోలు వినియోగదారుల అనుభవానికి, వ్యాపార వృద్ధికి [illegible] పాత్రధారులుగా మారవచ్చు. ఈ పరిశోధనకు పూర్తి మద్దతుగా,




కాప్‌జెమిని రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ది30 మంది సిఎంఓలు మరియు మార్కెటింగ్ లీడర్‌లను ఇంటర్వ్యూ చేసింది. 'గట్టిగా అంగీకరిస్తున్నాను' అనేది 1-5 స్కేల్‌లో 5 మందిని ఎంచుకున్న ప్రతివాదులను ప్రతిబింబిస్తుంది.

## విజయవాడ పోలీసులకు ట్రాఫిక్ బారికేడ్లను అందించిన మ్యాక్సీవిజన్



విజయవాడ: మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి (విజయవాడ) నగరంలో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా తయారు చేసిన ట్రాఫిక్ బారికేడ్లను విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీసులకు మ్యాక్సీవిజన్ ఆసుపత్రి బృందం అందజేసింది. ఈ బారికేడ్లు ఎక్కువ రద్దీ ఉన్న చోట్ల ట్రాఫిక్‌ను నియంత్రించడానికి, అలాగే రద్దీ సమయాల్లో రోడ్డు భద్రతను పెంచడానికి పోలీసులకు ఉపయోగపడతాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర భద్రత, క్రమశిక్షణ కోసం కష్టపడుతున్న పోలీసులకు తమ సహాయం అందించడానికి ఈ పని చేశామని చెప్పారు. ఈ చొరవ ద్వారా, మ్యాక్సీవిజన్ ప్రజారోగ్యంపై తమ నిబద్ధతను మరోసారి నొక్కి చెప్పిందని, ప్రజలలో అవగాహన, అందుబాటు, నివారణ కంటి సంరక్షణ భాగస్వామ్యం ద్వారా ప్రజా సంక్షేమానికి తాము సహకారం అందిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ ఎస్.ఆర్.వంశీధర్ గౌడ్, ట్రాఫిక్ సీఐ వై.రవి కుమార్ హాజరయ్యారు. మ్యాక్సీవిజన్ సహకారాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు.

## భారతంలో సిఒపిడి సంక్షోభానికి సమగ్ర పరిష్కార మార్గాలు



భారతంలో సిఒపిడి రోగులు అపారంగా పెరుగుతూ సంయుక్త హృదయ-ఊపిరితిత్తుల ప్రమాదాన్ని అధికం చేస్తూ ప్రతి ఉద్ధరణ తర్వాత గుండెపోటు, స్తంభన, అప్పన్నత ప్రోగుదు, గుండె బలహీనత వంటి తీవ్ర సమస్యలను ప్రేరేపిస్తున్నారు. సముచిత శ్వాసనాళ పరీక్షలు, మార్గదర్శకాల ప్రకారం సమయానికి శక్తివంతమైన మిశ్రిత శ్వాసక ఔషధాల వినియోగం, ఒకే పరికరంలో త్రిక చికిత్సలు, పునరావాస కార్యక్రమాలు, రోగనిరోధక టీకాలు, అవసరమైనప్పుడు ఆక్సిజన్ చికిత్స వంటి ఆధునిక విధానాలు ఉద్ధరణలను తగ్గించి హృదయపరమైన సమస్యలను నియంత్రించగలవు. ఆసుపత్రి నుంచి విడుదలకు ముందే త్రిక చికిత్సను ప్రారంభించడం, పరికరం వినియోగ నైపుణ్యాన్ని బలపరచడం, రెండు వారాల్లో పర్యవేక్షణను నిర్ధారించడం, రక్తపోటు-హృదయ వరదరాన్ని పరిశీలించడం, పొగ్స్-విడిచి వంటి వినియోగాన్ని జాగ్రత్తగా తగ్గించడం వంటి చర్యలు రోగి భద్రతను పెంపొందిస్తాయి. దక్షిణ భారతదేశంలో కాలుష్యం, ఉద్యోగ సంబంధిత పర్యావరణాల ప్రభావం వల్ల సిఒపిడి పెరుగుతున్నప్పటికీ ఆధునిక పరికరాలు, త్రిక చికిత్సా సాంకేతికతలు, నూతన వాయు కణిక వంపిణీ విధానాలు, అధునాతన శ్వాసనాళ శస్త్రాలు మరియు ఊపిరితిత్తి మార్పిడి లాంటి సేవలు అందుబాటులోకి రావడంతో తీవ్ర రోగులకూ గణనీయమైన జీవన మెరుగుదల సాధ్యమవుతోంది. ఈ సేవల్లో స్థిరమైన సంరక్షణ మార్గాలు, విస్తృత రోగి అవగాహన, ప్రాథమిక ఆరోగ్య నూతన అవిష్కరణలు చేయు విధానాల ఆచరణతో దేశం లక్షలాది సిఒపిడి రోగుల జీవితాలను గణనీయంగా మెరుగుపరచగలదు.

### సైబర్ మోసాల నుండి రక్షణకు తక్షణ సూచనలు మరియు చర్యలు




డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు వేగంగా పెరుగుతూ నకిలీ కొరియర్ సందేశాలు, చిన్న చెల్లింపు లింకులు, ఓటీపీ అడిగే కాల్స్ వంటి పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారనే అనుమానాస్పద సందేశం లేదా లావాదేవీ ఎదురైన వెంటనే సమయానికి స్పందించడం అత్యంత ముఖ్యం. వెంటనే కమ్యూనికేషన్ నిలిపివేయడం, మోసగాడిని బ్లాక్ చేయడం, అదనపు సమాచారాన్ని పంచుకోకుండా బ్యాంకును సంప్రదించి కార్డ్ లేదా ఖాతాను నిలిపివేయించడం, సందేశాలు-స్క్రీన్‌షాట్లు భద్రపరచడం, అనధికార చెల్లింపులు జరిగాయా లేదో యూపీఐ-బ్యాంక్ యాప్‌లలో పరిశీలించడం వంటి చర్యలు నష్టాన్ని తగ్గిస్తాయి. ఆర్థిక మోసాలకు 1930 హెల్ప్‌లైన్, cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు, గూగుల్ పే-ఫోన్‌పే-పేటీఎం వంటి యాప్‌లలోనే మోసం నివేదించడం, పెద్ద నష్టం జరిగితే పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ ఇవ్వడం వంటి మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఒక మోసాన్ని గుర్తించడం మాత్రమే కాదు, దాన్ని నివేదించడం మరెవరు దాని బారిన పడకుండా కాపాడుతుంది, ఎందుకంటే దొంగలు ఒకే లింకులు-స్క్రిప్టులు అనేక చోట్ల ఉపయోగిస్తారు. అవగాహన, అప్రమత్తత మరియు తక్షణ చర్యలు భారతదేశంలో బలపడుతున్న సైబర్ రక్షణ వ్యవస్థలకు మొదటి రక్షణ గోడగా నిలుస్తాయి.

## రెమెడియం లైఫ్‌కేర్ రెండో త్రైమాసిక లాభాలు




రెమెడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ సెప్టెంబర్ 2025తో ముగిసిన రెండో త్రైమాసికం మరియు అర్ధవార్షిక ఫలితాల్లో శక్తివంతమైన కార్యకలాప పనితీరును చూపిస్తూ ఆదాయం మరియు లాభాల్లో గణనీయ వృద్ధిని సాధించిందిబీ సెప్టెంబర్ త్రైమాసికంలో ఆపరేషన్ల ద్వారా ₹11,105.82 లక్షల ఆదాయం, మొత్తం ఆదాయం ₹11,431.25 లక్షలు నమోదు కాగా పన్ను ముందు లాభం ₹1,043.69 లక్షలు, పన్ను తర్వాత లాభం ₹862.34 లక్షలు చేరి క్వార్టర్ వన్‌తో పోలిస్తే ఈపీఎస్ రెట్టింపు అయింది. అర్ధవర్షికంలో ఆపరేషన్ల ఆదాయం ₹22,442.39 లక్షలు, మొత్తం ఆదాయం ₹23,115.60 లక్షలు కాగా పన్ను తర్వాత లాభం ₹1,327.22 లక్షలకు చేరి గత పూర్తి ఆర్థిక సంవత్సరపు లాభాన్ని దాదాపు ఆరు రెట్లు అధిగమించిందిబీ మొత్తం ఆస్తులు కూడా ₹1,62,318.10 లక్షలకు పెరిగాయి. సంస్థ డైరెక్టర్ మిస్టర్ ఆదర్శ్ ముంజాల్ ప్రకారం ఈ వృద్ధి కార్యకలాపాల్లో క్రమశిక్షణ, వ్యాపార విస్తరణ మరియు బలమైన పోర్ట్‌ఫోలియో సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుండగా, కొత్త డైరెక్టర్ల నియామకం పాలనా బలపర్చడం, గ్లోబల్ విస్తరణ, సిడిఎంఓ సామర్థ్యాల పెంపు వంటి వ్యూహాలను మరింత దృఢతరం చేస్తోందిబీ అలాగే సింగపూర్ అనుబంధం సహా గ్లోబల్ అడుగుజాడలను వినియోగించి స్పెషాలిటీ ఫార్మా-రసాయన వ్యాపారాన్ని మరింతగా వాణిజ్యీకరించాలనే కంపెనీ లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోంది.

## హైదరాబాద్‌లో ఐసిఐసిఐ బ్యాంక్ 260వ శాఖ ప్రారంభించింది




హైదరాబాద్ నానకరంగూడాలోని మైస్కేప్ రోడ్డుపై ఐసిఐసిఐ బ్యాంక్ తన 260వ శాఖను ప్రారంభించింది, ఇందులో 24/7 అందుబాటులో ఉండే ఏటీఎమ్‌తో పాటు సేవల విస్తృత శ్రేణి అందిస్తుందిబీ దీన్ని పి.వి.ఆర్. రాజేంద్ర ప్రసాద్ గారు ప్రారంభించారు. ఈ శాఖలో సేవింగ్, కరెంట్, గిఫ్ట్ సిటీ ఖాతాలు, డీమాట్-ట్రేడింగ్ ఖాతాలు, ఫిక్స్‌డ్-రికరింగ్ డిపాజిట్లు, హోమ్, ప్రాపర్టీ, పర్సనల్, ఆటో, బిజినెస్, గోల్డ్, ఎడ్యుకేషన్ లోన్లు, ఫోరెక్స్ మరియు కార్డ్ సేవలతో పాటు ప్రైవేట్ బ్యాంకింగ్, ఫ్యామిలీ ఆఫీస్, ఎన్ఆర్ఐ బ్యాంకింగ్ పరిష్కారాలు కూడా అందుబాటులో ఉన్నాయి. వృద్ధుల కోసం ప్రత్యేక సహాయ డెస్క్, వీల్‌చైర్ సౌకర్యం, రెండు లాకర్ రూములు ఏర్పాటు చేయబడగా, శాఖ సోమవారం నుండి శుక్రవారం మరియు నెలలో 1వ, 3వ, 5వ శనివారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3 వరకు పనిచేస్తుంది. ట్యాబ్ బ్యాంకింగ్ ద్వారా ఉద్యోగి కస్టమర్ స్థలానికే వెళ్లి ఖాతా ప్రారంభం, ఎఫ్‌డి, చెక్‌బుక్ అభ్యర్థన, చిరునామా మార్పు వంటి వందకు పైగా సేవలు అందించబడుతున్నాయి. తెలంగాణలో ఐసిఐసిఐ బ్యాంక్ మొత్తం 370 కంటే ఎక్కువ శాఖలు, 630 కంటే ఎక్కువ ఏటీఎంలు మరియు సిఆర్ఎంలతో విస్తృత స్థాయిలో కార్యకలాపాలు కొనసాగిస్తోంది.

# నష్టాల్లో ముగిసిన సూచీలు..

### ముంబయి స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిశింది-సెన్సెక్స్ 400 పాయింట్ల మేర పతనం -నిఫ్టీ 26,068 వద్ద ముగిసింది మార్కెట్‌లో మిశ్ర లాభ-నష్టాలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు మన మార్కెట్ సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో రెండు రోజుల వరుస లాభాల అనంతరం సూచీలు ఈ వారాన్ని నష్టాలతో ముగించాయి. రూపాయి బలహీనపడడమూ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌ఐబీ బజాజ్ ఫైనాన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి.

సెన్సెక్స్ ఉదయం 85,347.40 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,632.68) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,187.84 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 400.76 పాయింట్ల నష్టంతో 85,231.92 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 124 పాయింట్ల నష్టంతో 26,068.15 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో మారుతీ టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, బీఈఎల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టీఎంపీవీ, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి.

అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 62 డాలర్ల వద్ద కొనసాగుతుండగా. బంగారం ఔన్సు 4038 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి**

దేశీయ కరెన్సీ రూపాయి విలువ మరింత క్షీణించింది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ తొలిసారి 89 మార్కును చేరుకుంది. గురువారం 88.67గా ఉన్న రూపాయి విలువ ఒక్కరోజులోనే 87 పైసలు బలహీనపడి 89.55కు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రూపాయి పతనానికి కారణమయ్యాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 30న 88.85 వద్ద కనిష్ఠాన్ని తాకిన రూపాయి.. అక్టోబర్ 14న మరోసారి 88.81 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మరోవైపు డాలర్ క్రమంగా బలపడుతోంది. డాలర్ ఇండెక్స్ ప్రస్తుతం 100.05 వద్ద ట్రేడవుతోంది.

# బంధన్ బ్యాంక్ తెలంగాణలో 10 ఆంబులెన్స్ దానం



బంధన్ బ్యాంక్ తన సిఎస్ఆర్ కార్యక్రమాల భాగంగా భారత దేశం మొత్తం 10 పూర్తి సౌకర్యాలతో కూడిన ఆంబులెన్స్‌లను దానం చేసింది, వీటిలో ఒకటి తెలంగాణలోని సికింద్రాబాద్‌లో భరత్ సేవాశ్రమ్ సంఘానికి అందజేయబడింది. ఈ ప్రయత్నం అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేసి, సమయోచిత వైద్య సహాయం అందించడం ద్వారా వైద్య సౌకర్యాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ కార్యక్రమం బ్యాంక్ స్థాపన దినోత్సవ సమయంలో ప్రకటించబడింది.

ఇతర ఆంబులెన్స్‌లు బెంగళూరు, అహ్మద్‌నగర్, అహ్మదాబాద్, వడోదారా, ఢిల్లీ, జైపూర్, అక్బర్పూర్, జలంధర్, కొల్కతా వంటి ప్రధాన నగరాల వైద్య సంస్థలకు అందజేయబడ్డాయి. దీని ద్వారా రాష్ట్రాల ద్వారా వైద్య సౌకర్యాలు మరియు ఆసుపత్రుల మద్దతు బలోపేతం చేయబడుతూ, సమాజంలో ఆరోగ్యకరమైన, సుస్థిరమైన కమ్యూనిటీలు నిర్మించడంలో సహాయం జరుగుతుంది.

బంధన్ బ్యాంక్ ఎండీ & సీఈఓ పార్థా ప్రతీమ్ సేంగుప్తా ప్రకారం, "మంచి వైద్య సేవలు ప్రతి వ్యక్తి హక్కు. ఈ దాన కార్యక్రమం ద్వారా అత్యవసర వైద్య ప్రతిస్పందనను బలపరిచి, వివిధ కమ్యూనిటీలకు ఆసుపత్రులను మద్దతు ఇస్తున్నాం. మా సమగ్ర అభివృద్ధి కేవలం బ్యాంకింగ్ కాదు, ప్రజలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవనాన్ని అందించడం." బంధన్ బ్యాంక్ సిఎస్ఆర్ కార్యక్రమాలు 14 రాష్ట్రాల్లో 82 జిల్లాల్లో 25 లక్షల కుటుంబాలకు చేరగా, మహిళలు, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్య, విద్య, ఉపాధి మరియు వాతావరణ ప్రతిఘటనలో సహాయపడుతున్నాయి.

# విఐ సబరిమలలో పిల్లల కోసం సురక్షా ప్రయత్నాలు




కేరళలో సబరిమలలో వార్షిక యాత్ర కోసం విఐ టెలికాం సంస్థ మరియు కేరళ పోలీస్ విభాగం కలిసి భద్రతా చర్యలను బలపరిచాయి. విఐ సన్నిధానం, పాంపా, నీలక్కల్ ప్రాంతాలలో 70 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌ను వివిధ బ్యాండ్‌లలో అమర్చి, 13 కొత్త సైట్లను ఏర్పాటు చేసి యాత్రికుల కోసం నెట్‌వర్క్ ను మధురంగా అందిస్తుంది. అధునాతన మాసివ్ ఎంఐఎంఓ సాంకేతికత ద్వారా డేటా మరియు వాయిస్ సేవలు కూడా పీక్స్ సమయంలో నిరంతరం లభిస్తాయి.

విఐ సురక్షా కార్యక్రమంలో, పిల్లల కోసం క్యూఆర్ కోడ్‌తో కూడిన సురక్షా రిస్ట్బ్యాండ్లను అందించడం ద్వారా కేరళ పోలీసులు పిల్లలను తక్షణమే వారి కుటుంబాలకు కలిపే విధంగా సహాయం చేస్తారు. ఈ సంవత్సరం, ముందస్తు రిజిస్ట్రేషన్ సౌలభ్యం అందించడం ద్వారా తల్లిదండ్రులు యాత్ర ప్రారంభం ఎలోట్ పిల్లలను రిజిస్టర్ చేసి, పాంపా బేస్ క్యాంప్ వద్ద ఎటువంటి విఐ సురక్షా కియోస్క్‌లోనైనా బ్యాండ్లను సులభంగా పొందవచ్చు.

గత సంవత్సరం, విఐ సుమారు 20,000 రిస్ట్బ్యాండ్లు పంపిణీ చేసి 150 పైగా క్రమంగా కనిపించని పిల్లలను కుటుంబాలకు తిరిగి కలిపింది. ఈ కార్యక్రమం ద్వారా యాత్రికులు ఒక సురక్షిత, సంబంధిత మరియు సాంకేతికంగా బలమైన యాత్ర అనుభవాన్ని పొందగలుగుతున్నారు. విఐ పెరుగుతున్న నెట్‌వర్క్ మరియు సురక్షా ప్రయత్నాలు పిల్లల భద్రతను పెంచడంలో మరియు కుటుంబాలకు శాంతినిచ్చే ప్రయత్నంలో కీలకమైనవిగా ఉంటాయి.

# తమిళనాడులో డిజిటల్ స్టెమ్ విద్యా అభివృద్ధి



తమిళనాడులో డిజిటల్, సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం (స్టెమ్) విద్యను బలోపేతం చేయడానికి సామ్‌సంగ్ 'డిజిఅరివు' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం మొదటి దశలో కాంచీపురం, రాణిపేట జిల్లాల 10 ప్రభుత్వ పాఠశాలల్లో 3,000 మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగిస్తుంది. పాఠశాలల మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడం, స్టెమ్ అభ్యాసాన్ని ప్రారంభించడం, ఉపాధ్యాయుల శిక్షణ ఇవ్వడం వంటి అంశాలపై దృష్టి సారించబడింది.

డిజిఅరివు కార్యక్రమం ద్వితీయ, తృతీయ శ్రేణి జిల్లాల్లో పాఠశాలల అభ్యాస పర్యావరణాన్ని సమగ్రంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాలల్లో బాలా డిజైన్ల ద్వారా లెర్నింగ్ వాతావరణాన్ని మెరుగుపరిచడం, విద్యార్థులకు డిజిటల్ పరికరాలను అందించడం, స్టెమ్ ఇతివృత్తాలపై కార్యాచరణ-ఆధారిత అభ్యాసాన్ని ప్రవేశపెట్టడం ముఖ్య కర్తవ్యాలుగా ఉన్నాయి.

కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకత్వం, లైబ్రరీలు, ఆరోగ్య అవగాహన శిబిరాలు, ఉపాధ్యాయ శిక్షణ, సమాజం సహకారం వంటి అవకాశాలు కల్పించబడతాయి. సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ (ఎస్ఐసి) కార్యక్రమం ద్వారా యువతకు ఎఐ, ఐఓటి, బిగ్ డేటా, కోడింగ్ వంటి భవిష్యత్తు-సాంకేతిక నైపుణ్యాల శిక్షణ ఇస్తోంది, తద్వారా వారు వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో పూర్తి పాత్ర పోషించగలుగుతారు.

# భారత వ్యాపారాల్లో 2025 రిస్క్ ప్రాధాన్యతలు

2025లో భారత వ్యాపారాల ప్రధాన ప్రమాదాలుగా సైబర్ దాడులు, డేటా గోప్యతా సమస్యలు నిలిచాయి. అయాన్ సర్వేలో భాగంగా 3,000కి పైగా రిస్క్ మేనేజర్లు మరియు సి-స్థాయి నాయకుల నుంచి సంకలనం చేసిన ఫలితాలు ప్రకారం, "ప్రాపర్టీ డ్యామేజ్" మరియు "ఎక్స్ఛేంజ్ రేట్ మార్పులు" వంటి ప్రమాదాలు భారత్‌లో ఆసియా ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రతిస్పందకులు 77.8% ప్రాపర్టీ డ్యామేజ్, 46.2% బిజినెస్ ఇంటరప్షన్, 63.6% ఎక్స్ఛేంజ్ రేట్ ప్రభావాలను ఎదుర్కొన్నట్లు తెలిపారు.

భారత కంపెనీలు రిస్క్ మేనేజ్‌మెంట్‌ను అధికారికగా అమలు చేయడం ప్రారంభించాయి: 70% సంస్థలకు ప్రత్యేక రిస్క్ మేనేజ్‌మెంట్ విభాగాలు ఉన్నాయి, 64.9% సంస్థలు ఇన్స్యూరబుల్ రిస్క్ ఖర్చులను కొలుస్తున్నాయి. మిటిగేషన్ ప్రయత్నాలు కూడా బలంగా ఉన్నాయి - 92.9% సైబర్ దాడులపై ప్రణాళికలు, 90.9% ప్రాపర్టీ డ్యామేజ్‌కు సమీక్షలు, 64.7% డేటా గోప్యతా సమస్యలకు చర్యలు తీసుకుంటున్నాయి.




భవిష్యత్తులో (2028కి) భారత వ్యాపారాలు ఏఐ, సైబర్ దాడులు, ఆర్థిక మందగతి, బిజినెస్ ఇంటరప్షన్, మరియు క్లోమేట్ చేంజ్ వంటి ఇంటర్‌కనెక్టడ్ మెగాట్రెండ్స్ ప్రభావితమయ్యే ప్రమాదాల కోసం సిద్ధమవుతున్నాయి. సుశాంత్ సరీన్ ప్రకారం, డిజిటల్ మరియు వాతావరణ సుస్థిరత, ఉద్యోగి శిక్షణ, దృశ్య ప్రణాళిక ద్వారా భారత సంస్థలు తక్షణం మరియు దీర్ఘకాలంలో ప్రతిబంధక సామర్థ్యాన్ని పెంపొందించగలవు.

# హ్యుందాయ్ ఆర్ట్ ఫర్ హోప్ సీజన్ 5




హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ (హెచ్ఎంఐఎఫ్) 'ఆశ కోసం కళ - సీజన్5' కార్యక్రమంలో 50 ఆర్టిస్టులకు మొత్తం ₹60 లక్షల గ్రాంట్ ప్రకటించింది. ఇందులో 40 వ్యక్తిగత కళాకారులకు ఒక్కోరిగా ₹1 లక్ష, 10 సంస్థలకు ₹2 లక్షలుగా విరితమవుతుంది. ఈ గ్రాంట్ ద్వారా ఆర్ట్ ద్వారా సామాజిక మార్పు సాధించే కళాకారులను, గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాల నుంచి ప్రతినిధులను ప్రోత్సహించడం లక్ష్యం.ఈ సంవత్సరం 30 ప్రాంతాల నుంచి అర్హత ఉన్న అభ్యర్థుల దరఖాస్తులు వచ్చినప్పటికీ, 22 ప్రాంతాల ప్రాజెక్టులు ఎంపిక అయ్యాయి. ఎంపికైన కళా ప్రాజెక్టులు విజువల్ ఆర్ట్స్, డిజిటల్ మీడియా, పనిరూప కళలు, క్రాఫ్ట్స్, ఫోక్ ట్రడిషన్స్ మరియు ఇంటర్‌డిసిప్లినరీ థీమ్‌లలో విస్తరిస్తాయి. జ్యూరీ సభ్యులు ప్రతీ ప్రతిపాదనను ఆర్టిస్టిక్ మెరిట్, వాస్తవికత, ఆవిష్కరణ మరియు సామాజిక ప్రభావం ఆధారంగా అంచనా వేశారు.గ్రాంట్ పొందిన కళాకారులు మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్‌లు మరియు ప్రాంతీయ ప్రదర్శనల అవకాశాలు పొందతారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 2026లో న్యూఢిల్లీ లో ఘనమైన ప్రజా ప్రదర్శనతో ముగుస్తుంది, ఇది సృజనాత్మకత మరియు సామాజిక ప్రభావాన్ని ఒకచోట చూపే వేదికగా ఉంటుంది. వ్యక్తిగత మరియు సంస్థల గ్రాంట్ పొందిన ప్రతీ విజేతలు భారతీయ వారసత్వం, వినని కథలు మరియు పరివర్తనాత్మక సామాజిక ప్రభావం ను ప్రతిబింబించే కళా ప్రాజెక్టుల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేస్తున్నారు.

# గోద్రెజ్ వర్క్‌ప్లేస్ హెల్త్ 2030 సమ్మిట్




గోద్రెజ్ ఇండస్ట్రీజ్ గ్రూప్, గ్లోబల్ సెంటర్ ఫర్ హెల్దీ వర్క్‌ప్లేసెస్ (జిసిహెచ్‌డబ్ల్యు) మరియు ఆరోగ్యం వరల్డ్‌తో భాగస్వామ్యంగా, "వర్క్‌ప్లేస్ హెల్త్ 2030: భవిష్యత్తును పునర్నిర్వచించడం, వెల్నెస్ నుండి తేజస్సు వరకు" అనే థీమ్‌తో గ్లోబల్ సమ్మిట్ 2025 మరియు 14వ వార్షిక హెల్దీ వర్క్‌ప్లేస్ కాన్ఫరెన్స్‌ను నవంబర్ 20-21, 2025లో ముంబైలో నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్, ఆర్గనైజేషన్ల కోసం మానసిక ఆరోగ్యం, సాంస్కృతిక సంతోషం మరియు ఇ.ఎస్.జి.-లింక్డ్ వెల్నెస్ మెట్రిక్స్‌పై గ్లోబల్ నాయకులను, ఆరోగ్య నిపుణులను మరియు కార్పొరేట్ మార్పు సృష్టించే వ్యక్తులను కలుపుతుంది.సమ్మిట్‌లో హెల్త్-ఫస్ట్ వర్క్‌ప్లేస్ నిర్మాణానికి గణనీయమైన అంశాలను హైలైట్ చేస్తారు. ఇందులో హోలిస్టిక్ వెల్నెస్ వ్యూహాలు, మానసిక ఆరోగ్యం సమానత్వం, ఏఐ ఆధారిత ముందస్తు ఆరోగ్యం, సానుభూతి ఆధారిత నాయకత్వం, ఇ.ఎస్.జి.-లింక్డ్ విజయాలను కొలిచే మెట్రిక్స్‌ల వంటివి చర్చించబడతాయి. గ్లోబల్, భారతీయ కంపెనీల, నిపుణుల సెషన్‌లు, మైండ్‌ఫుల్‌నెస్ వర్క్‌షాప్‌లు, వ్యక్తిగతీకరణ ఆధారిత వెల్‌నెస్ కేస్ స్టడీస్, మరియు క్రాస్-సెక్టార్ నెట్‌వర్కింగ్ అవకాశాలను అందిస్తాయి.సమ్మిట్‌లో గ్లోబల్ హెల్దీ వర్క్‌ప్లేస్ అవార్డులు కూడా ఇవ్వబడతాయి మరియు కమ్యూనిటీ హెల్త్ కోసం ఆరోగ్య సిటీ ముంబై ప్రారంభం ప్రకటించబడుతుంది. 40కు పైగా అంతర్జాతీయ మరియు భారతీయ ప్రసంగకారులు, 10 దేశాల నుండి పాల్గొనడం, మరియు ప్రగతి వైపు దృష్టి సారించిన సంస్థలను గుర్తించడం, వర్క్‌ప్లేస్ హెల్త్ ప్రాధాన్యతను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించే వేదికగా ఈ సమ్మిట్ నిలుస్తుంది.

## క్రెడై జాతీయ రియల్ ఎస్టేట్ అత్యుత్తమ అవార్డుల ప్రారంభం




భారతీయ రియల్ ఎస్టేట్ రంగం పారదర్శకత, బాధ్యత, నాణ్యత ఆధారిత దిశలో అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో క్రెడై మొదటి 'రియల్ ఎస్టేట్ ఎక్సలెన్స్ అవార్డ్స్'ను డిసెంబర్ 19, 2025న న్యూ ఢిల్లీ లో నిర్వహించనున్నట్లు ప్రకటించిందిబీ సిఆర్ఐసిఐఎల్ స్వతంత్రంగా వడపోత చేసే ఈ అవార్డులు టియర్-1, టియర్-2, టియర్-3 నగరాల్లోని అభివృద్ధి దారులు, ప్రాజెక్టులను సమాన నిష్పక్షపాత ప్రమాణాలతో ఎంపిక చేస్తాయి. రేరా, జీఎస్టీ, ఐబిసి, భూసమాచారం డిజిటలైజేషన్, విముక్త ఎఫ్‌డిఐ విధానాల బలంతో సరసమైన గృహనిర్మాణం, స్థిరమైన పట్టణీకరణ వంటి జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా బాధ్యతాయుత నిర్మాణం, నైపుణ్యం, పారదర్శకత, ఆవిష్కరణలను ప్రతిబింబించే అభివృద్ధి దారులను గౌరవించడం ఈ అవార్డుల ముఖ్య లక్ష్యం. క్రెడై అధ్యక్షుడు శేఖర్ పటేల్ ప్రకారం, ఈ కార్యక్రమం పరిశ్రమ ప్రమాణాలను పెంచుతూ సమాజంపై శాశ్వత ప్రభావం చూపే నిజమైన 'చేంజ్ మేకర్స్'ను గుర్తించే వేదికగా నిలుస్తుంది. నివాస, వాణిజ్య, మిక్స్‌డ్-యూజ్, హరిత ప్రాజెక్టులు, సీనియర్ సిటిజన్, యువ సాధకులు వంటి విభాగాల్లో డిజైన్, అమలు, సస్టైనబిలిటీ, సమాజ ప్రభావం వంటి బహుళ ప్రమాణాలతో విలువైన ఎంపిక జరుగుతుంది. విధాన సంకల్పం మరియు భౌతిక అమలుకు మధ్య వంతెన బలపరచడం, పారదర్శక-అంతర్నిర్మిత భవిష్యత్ సిద్ధ రంగాన్ని నిర్మించడం ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశ్యంగా ఉండగా, డిసెంబర్‌లో జరగనున్న తొలి వేడుక భారత రియల్ ఎస్టేట్ భవిష్యత్తును మలుస్తున్న నేతలు, ప్రాజెక్టులను జాతీయ వేదికపై ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టనుంది.

### ఈ-త్రిచక్ర వాహనాలకు 15 నిమిషాల అత్య వేగ చార్జింగ్ పరిష్కారం




కైనెటిక్స్ గ్రీన్ మరియు ఎక్స్‌పోనెంట్ ఎనర్జీ కలిసి భారత్‌లో తొలి 15 నిమిషాల ఫుల్ రాపిడ్ చార్జింగ్ పరిష్కారాన్ని ఎల్5, ఎల్3 ఈ-త్రిచక్ర వాహనాల కోసం ప్రవేశపెట్టడంతో నగర-అర్ధనగర ప్రాంతాల్లో లాస్ట్ మైల్ మొబిలిటీ ఆపరేటర్లకు కార్యకాలం 30 శాతం వరకు పెరగడమే కాకుండా మరిన్ని ట్రిప్‌లు, అధిక ఆదాయం సాధ్యమవుతున్నాయిబీ సఫార్ స్మార్ట్, సఫార్ శక్తి, సూపర్ డిఎక్స్ వంటి ఎల్3 మోడళ్లతో పాటు అధిక లోడుతో ప్రసిద్ధి చెందిన ఎల్5ఎన్ సఫార్ జంబో మరియు రాబోయే ఎల్5ఎమ్ ప్యాసింజర్ వేరియంట్‌లో కూడా ఈ సాంకేతికత అమలు అవుతోంది. ఎక్స్‌పోనెంట్ ఎనర్జీ యొక్క సమగ్ర బ్యాటరీ-చార్జింగ్-సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫాం వాహనాలకు 15 నిమిషాల వేగవంతమైన చార్జింగ్, 3000 చక్రాల వారంటీ, రియల్‌టైమ్ ఛార్జ్ ట్రాకింగ్, ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్, ఫ్లీట్ డేటా విశ్లేషణ వంటి ప్రయోజనాలు అందిస్తూ వేగం, విశ్వసనీయత, వృద్ధి సామర్థ్యాలను పెంచుతోంది. ప్రస్తుతం నాలుగు నగరాల్లో 160కి పైగా చార్జింగ్ స్టేషన్లు అందుబాటులో ఉండగా వచ్చే ఏడాది ప్రధాన మెట్రో, టియర్-2/3 నగరాలకు వేగంగా విస్తరించనుందిబీ కైనెటిక్ గ్రీన్ యాప్‌లో క్లౌడ్ ఆధారిత చార్జింగ్ డాష్‌బోర్డ్ విలీనం చేయడం ద్వారా ఆపరేటర్లు చార్జ్ షెడ్యూలింగ్, రూట్ ఆప్టిమైజేషన్, వాహన అప్టైమ్‌ను సులభంగా పెంచుకోవచ్చు. ఈ భాగస్వామ్యం వేగవంతమైన చార్జింగ్‌తో కూడిన ఈ-త్రిచక్ర వాహన పరిష్కారాల్లో కైనెటిక్ గ్రీన్ నాయకత్వాన్ని బలోపేతం చేసి, భారత్‌లో ఈ3డబ్ల్యూ రంగంలో దాని ఆధిపత్యాన్ని మరింత స్థిరపరుస్తోంది.

## ఎంజీ విండ్సర్ 400 రోజుల్లో 50,000 యూనిట్ల విక్రయాలు




జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ప్రకటించినట్లుగా, ఎంజీ విండ్సర్ కేవలం 400 రోజుల్లో 50,000 యూనిట్ల విక్రయాన్ని దాటింది, ఇది భారతదేశంలో నాలుగు చక్రాల ఈవీల్లో రికార్డు సాధించిన తొలి వాహనం. ప్రతి గంటకు సగం 5 యూనిట్లు విక్రయమై, ఈ ఫలితం ఎంజీ విండ్సర్ 4డబ్ల్యూ-ఈవీ విభాగంలో నాయకత్వాన్ని నిర్ధారిస్తుంది. మెట్రో మరియు నాన్-మెట్రో మార్కెట్లలో కూడా దీని వినియోగం పెరుగుతూ, భారతీయ వినియోగదారులు సుస్థిర, ఆధునిక మొబిలిటీ పరిష్కారాలను అంగీకరిస్తున్నారని సూచిస్తుంది. ఎంజీ విండ్సర్ ఆధునిక డిజైన్, అత్యుత్తమ పనితీరు, వినియోగదారులకు విలక్షణమైన అనుభవం కలిగించడం ద్వారా విభాగాన్ని మార్చింది. 100 కిలోవాట్ శక్తి, 200ఎన్ఎమ్ టార్క్, 135 డిగ్రీలకు రీక్లైన్ అయ్యే 'ఏరో లాంజ్' సీట్లతో బిజినెస్ క్లాస్ సౌకర్యం, 15.6" గ్రాండ్‌వ్యూ టచ్ డిస్ప్లే వంటి ఫీచర్లు ఎంజీ విండ్సర్‌ను అత్యంత ఆకర్షణీయమైన ఈవీగా నిలుపుతున్నాయి. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఎండీ అనురాగ్ మేహ్రోత్రా ప్రకారం, ఈ విజయంతో కంపెనీ కొత్త శక్తి వాహనాలు లో కట్టుబాటును మరింత బలపరుస్తూ, భారతీయ మొబిలిటీ భవిష్యత్తును పునర్నిర్మించేందుకు సన్నద్ధమై ఉందని తెలిపారు.

### అశోక్ లేలాండ్-ఫామ్కో కతార్ భాగస్వామ్యం వాణిజ్య వాహన విస్తరణ



అశోక్ లేలాండ్, హిందుజా గ్రూప్ భారతీయ ఫ్లాగ్‌షిప్, ఫామ్కో కతార్ (అల్-ఫుత్తైమ్ గ్రూప్) తో భాగస్వామ్యంతో కతార్ మార్కెట్లో తన స్థిరస్థాపనను మరింత బలోపేతం చేసింది. డోహా ఎగ్జిబిషన్ అండ్ కాన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభమైన ఈ భాగస్వామ్యం, వాణిజ్య వాహన విభాగంలో అశోక్ లేలాండ్ 75 ఏళ్ల నమ్మకమైన వారసత్వం, ఆధునిక, భద్రమైన, వినియోగదారుకి తగిన వాహనాలను (ఫాల్కన్, ఓయిస్టర్ బస్సులుబీ బాస్, పార్ట్నర్ ట్రక్స్) కతార్ మార్కెట్లో అందిస్తుంది. ఇందులో కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ముఖ్యంగా గమనార్హం, ఇది పర్యావరణ-స్నేహపూర్వక మొబిలిటీపై కంపెనీ ప్రతిబద్ధతను సూచిస్తుంది. భాగస్వామ్యం అల్-ఫుత్తైమ్ యొక్క విస్తృత సేవా నెట్‌వర్క్ ద్వారా విశ్వసనీయ ఆపరేషన్, అధిక పనితీరు, తక్కువ మొత్తం వినియోగ వ్యయం మరియు సుస్థిరతతో కతార్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ రంగానికి దీర్ఘకాలిక విలువను అందిస్తుంది. అశోక్ లేలాండ్ అంతర్జాతీయ కార్యకలాపాల హెడ్ రాజేష్ ఆర్ మరియు అల్-ఫుత్తైమ్ ఎండీ రమేజ్ హంసన్ ప్రకారం, ఈ భాగస్వామ్యం మోడ్రన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వ్యాపార అవసరాలకు సరిపోయే నాణ్యమైన వాహనాలను అందిస్తూ కతార్‌లో మరింత సమగ్ర, సుస్థిరమైన భవిష్యత్తును రూపొందించడంలో కీలకంగా ఉంటుందని తెలిపారు.

## అమెజాన్ పే 'ఇంపాసిబుల్ ట్రావెల్ డీల్స్' ప్రారంభం




అమెజాన్ పే 'ఇంపాసిబుల్ ట్రావెల్ డీల్స్' మూడు వారాల ప్రయాణ ఫెస్టివల్‌ను నవంబర్ 18 నుండి డిసెంబర్ 9, 2025 వరకు నిర్వహిస్తూ, కస్టమర్లకు ఫ్లైట్స్‌పై 20%, హోటళ్లపై 60% వరకు భిన్నమైన రాయితీలను అందిస్తోంది. దీని ద్వారా ప్రముఖ అంతర్జాతీయ మార్గాలపై, ఉదాహరణకు ఢిల్లీ-లండన్ ₹16,999, చెన్నై-సింగపూర్ ₹6,999, ముంబై-దుబాయ్ ₹8,999, అలాగే ట్రెండింగ్ డెస్టినేషన్లపై తక్కువ ధరల ఫ్లైట్స్ ఇవ్వబడతాయి. దేశీయ మార్గాల్లో కూడా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయి, ఢిల్లీ ₹3,099, గోవా ₹2,999, బెంగుళూరు ₹2,199 మొదలైనవి. ప్రైమ్ సభ్యులు అమెజాన్ పే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఉపయోగిస్తే అదనపు క్యాష్‌బ్యాక్ మరియు ఇన్స్టంట్ డిస్కౌంట్ పొందవచ్చు. నవంబర్ 18-22 వరకు ప్రతి రోజు సాయంత్రం 8పి ఎం విమాన డీల్స్-మధ్యరాత్రి వరకు ప్రత్యేక "8పి ఎం విమాన డీల్స్ విమాన డీల్స్" ద్వారా అంతర్జాతీయ ఫ్లైట్స్‌పై 8% స్థిర రాయితీ లభిస్తుంది. అమెజాన్ పే ద్వారా 1,100o ఎయిర్లైన్స్, 4,000o నగరాలు, 100,000+ హోటళ్లు, 7 మిలియన్o గ్లోబల్ స్టేస్‌లతో వినియోగదారులకు 24/7 కస్టమర్ సపోర్ట్, బుక్ నౌ, పే లేటర్, సీటు ఎంపిక, ఇన్క్లూడ్ భోజనం వంటి సౌకర్యాలు కూడా అందుతున్నాయి. ఈ ఫెస్టివల్ భారతీయ కుటుంబాలకు డొమెస్టిక్ మరియు అంతర్జాతీయ ప్రయాణాలను సులభంగా, ఆర్థికంగా చేయడానికి పెద్ద అవకాశాన్ని అందిస్తుంది.ఈ డీల్‌లను బుక్ చేసుకోవడానికి, కస్టమర్‌లు అమెజాన్‌ను సందర్శించి అమెజాన్ పేలోని ప్రయాణ విభాగానికి నావిగేట్ చేయవచ్చు.ఈ ట్రావెల్ ఫెస్ట్ బీచ్ వెకేషన్లు, అంతర్జాతీయ సాహసాలు లేదా కుటుంబ సెలవులను ప్లాన్ చేసుకునే కస్టమర్లకు దేశీయ మరియు అంతర్జాతీయ ప్రయాణాలను మరింత అందుబాటులోకి మరియు సరసమైనదిగా చేస్తుంది.



"ఇది నా సాధారణ మతం. దేవాలయాల అవసరం లేదుబీ సంక్లిష్టమైన తత్వశాస్త్రం అవసరం లేదు. మన స్వంత మెదడు, మన స్వంత హృదయం మన ఆలయంబీ తత్వశాస్త్రం దయ."

దలైలామా



"మీరు చాలా త్వరగా దయ చేయలేరు, ఎందుకంటే మీకు ఎలాగో తెలియదు "త్వరలో చాలా ఆలస్యం అవుతుంది."

రాల్ఫ్ వాల్డో ఎమర్సన్



"నేను సహకరించడానికి ఇక్కడ ఉన్నాను. మనమందరం ఒకరిపై ఒకరు ఆధారపడతాము. నాకు ముందు తరాలలోని వ్యక్తులపై నేను ఆధారపడతాను. నా తర్వాత తరాలలోని వ్యక్తులు నాపై ఆధారపడతారు."

బ్రయాన్ న్యాఫోర్

# కొత్త కార్మిక కోడ్‌లు చారిత్రాత్మక నిర్ణయాలు

- స్వాతంత్ర్యం తర్వాత ఇదే తొలిసారి ● 29 పాత చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం సంచలన నిర్ణయం,
- కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రతను పెంచేలా నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు ● కనీస వేతనం, గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, మహిళలకు సమాన వేతనం సంస్కరణలతో ఆద్యం ● దేశ కార్మిక వ్యవస్థను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు
- కొత్త లేబర్ కోడ్లపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు





న్యూఢిల్లీః స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అత్యంత సమగ్రమైన, ప్రగతిశీలమైన సంస్కరణగా భావిస్తున్న నాలుగు కొత్త కార్మిక కోడ్లు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మకమైనదిగా అభివర్ణించింది. ఇందులో భాగంగా 29 పాత కేంద్ర కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు కొత్త కార్మిక కోడ్లను నేటి నుంచి అమలులోకి తీసుకొచ్చింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం ద్వారా దశాబ్దాల నాటి సంక్లిష్టమైన నిబంధనలు సరళీకృతం కావడం, కార్మికుల సంక్షేమం పెరగడం, దేశ కార్మిక పర్యావరణ వ్యవస్థ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మారడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ అంశంపై ప్రధాని మోదీ స్పందించారు. "స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇది అత్యంత ప్రగతిశీల కార్మిక-ఆధారిత సంస్కరణలలో ఒకటి. ఇది కార్మికులకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. అంతేకాకుండా ఇది చట్టపరమైన ప్రక్రియలను చాలా ఈజీగా మారుస్తుంది. వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని కూడా ప్రోత్సహిస్తుంది" అని ప్రధాని మోదీ అన్నారు అమలులోకి వచ్చిన నాలుగు కొత్త కోడ్లు: వేతనాల కోడ్ – పారిశ్రామిక సంబంధాల కోడ్ – సామాజిక భద్రత కోడ్ – వృత్తి భద్రత, ఆరోగ్యం – రియు పని పరిస్థితుల కోడ్ కీలక సంస్కరణలు.. కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఈ కోడ్లు భవిష్యత్తుకు అవసరమయ్యే శ్రామిక శక్తిని సృష్టించే లక్ష్యంతో రూపొందించారు. కొత్త చట్టం అనేక దశాబ్దాల నాటి సమస్యలను పరిష్కరిస్తుంది. కనీస వేతనం: దేశంలోని కార్మికులందరికీ కనీస వేతనం పొందే చట్టబద్ధమైన హక్కు కల్పిస్తారు. నియామక పత్రం: కార్మికులందరికీ కంపెనీలు తప్పనిసరిగా అపాయింట్మెంట్ లెటర్స్ అందించాలి. సకాలంలో వేతనాలు: వేతనాలను ఆలస్యం చేయకుండా లేదా విచక్షణా రహితంగా చెల్లించే పద్ధతులకు ముగింపు పలకడం. ఉచిత ఆరోగ్య పరీక్షలు: 40 ఏళ్లు పైబడిన కార్మికులకు ఉచిత వార్షిక ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి చేస్తారు.

**గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత**

ఈ సంస్కరణల్లో అత్యంత కీలకమైనది గిగ్, ప్లాట్ఫామ్, అనధికారిక కార్మికులకు సామాజిక భద్రతను కల్పించారు. గిగ్, ప్లాట్ఫామ్ కార్మికులతో సహా అందరికీ పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నిధుల కోసం అగ్రిగేటర్లు తమ టర్నోవర్లో 1-2శాతం విరాళంగా అందించాలి. మహిళలకు కొత్త అవకాశాలు -రాత్రి షిఫ్టు: భద్రతకు పూర్తి ఏర్పాట్లు చేసిన తర్వాత మహిళలు రాత్రి షిఫ్టులో కూడా పనిచేయవచ్చు. వారికి సమాన వేతనం, భద్రత లభిస్తాయి. సమాన వేతనం: లింగ వివక్ష లేకుండా, పురుషులతో సమానంగా మహిళలకు కూడా జీతాలు చెల్లించడం తప్పనిసరి. ఈ కొత్త చట్టాల ద్వారా దేశంలో దాదాపు 64 శాతం మంది కార్మికులకు సామాజిక భద్రతా రక్షణ లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## మైథిలి ఠాకూర్, ప్రధాని మోడీపై డీప్‌ఫేక్ దాడి

**సోషల్ మీడియాలో వికృత క్రీడ..!**



న్యూఢిల్లీ : రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కానీ సాంకేతికత పెరిగే కొద్దీ అది కొందరు ఆకతాయిల చేతిలో ప్రమాదకరమైన ఆయుధంగా మారుతోంది. తాజాగా బీహార్ రాజకీయాల్లో చోటు చేసుకున్న ఓ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అలీనగర్ స్థానం నుండి బీజేపీ తరపున గెలుపొంది, బీహార్లోనే అత్యంత పిన్న వయస్కురాలిగా (25 ఏళ్లు) ఎమ్మెల్యే పగ్గాలు చేపట్టిన ప్రముఖ జానపద గాయని మైథిలి ఠాకూర్పై సోషల్ మీడియాలో జరుగుతున్న వికృత దాడి సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసింది. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్లలో 'జిధి పవన్ అహిర్', 'పంకజ్ యాదవ్' అనే అకౌంట్ల పేరిట కృత్రిమ మేధ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ అసభ్యకరమైన ప్రచారానికి తెరలేపారు. మైథిలి ఠాకూర్ ప్రధాని నరేంద్ర మోదీతో, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్తో పెళ్లి చేసుకున్నట్లుగా డీప్ఫేక్ టెక్నాలజీ ద్వారా నకిలీ ఫోటోలను సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అంతటితో ఆగకుండా, పంకజ్ యాదవ్ అనే వ్యక్తి ప్రధాని మోదీపై కూడా ఒక అసభ్యకరమైన వీడియోను రూపొందించాడు. ఒక మహిళతో ప్రధాని సన్నిహితంగా ఉన్నట్లు మార్ఫింగ్ చేసి, దానికి "ఓ అందమైన అమ్మాయితో మోదీ.." అంటూ హిందీలో జుగుప్సాకరమైన క్యాప్షన్లు జోడించాడు. ఈ వ్యవహారాన్ని సోషల్ మీడియా యాక్టివిస్ట్ అమృతా మిశ్రా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా బట్టబయలు చేశారు. సదరు వ్యక్తులు ఆర్జేడీ పార్టీ సానుభూతిపరులని, వారి సోషల్ మీడియా ప్రొఫైల్స్ నిండా ఇలాంటి ద్వేషపూరిత పోస్టులే ఉన్నాయని ఆమె ఆధారాలతో సహా బయటపెట్టారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె బీహార్ పోలీసులను , పాట్నా పోలీసులను కోరారు. కేవలం తన సంగీత ప్రతిభతో స్వయంకృషితో పైకి వచ్చి, ఇప్పుడు ప్రజాసేవలోకి వచ్చిన ఒక యువతిపై ఇలాంటి దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని నెటిజన్లు మండిపడుతున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి వ్యక్తిత్వ హననానికి పాల్పడటం పిరికిపంద చర్యగా పలువురు అభివర్ణిస్తున్నారు. ఈ ఘటనపై బీజేపీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. తమ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేను, దేశ ప్రధానిని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి నీచమైన వీడియోలు సృష్టించడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని వారు ఆరోపిస్తున్నారు. ఏఐ (%ూ×%) టెక్నాలజీని సృజనాత్మకతకు కాకుండా, ఇలాంటి దుర్మార్గపు పనులకు వాడటం ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. ఈ తరహా ఫేక్ వీడియోలు సమాజంలో అలజడి సృష్టించడమే కాకుండా, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి. పోలీసు యంత్రాంగం ఇలాంటి సైబర్ నేరగాళ్ళ పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కేవలం కేసు నమోదు చేసి వదిలేయకుండా, టెక్నాలజీని దుర్వినియోగం చేసి మహిళల పరువు తీస్తున్న ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాలి. లేదంటే భవిష్యత్తులో మరెందరో మహిళలు ఇలాంటి డీప్ఫేక్ దాడులకు బలయ్యే ప్రమాదం ఉంది.

# నీతీశ్ కేబినెట్‌లో అవినీతి, క్రిమనల్స్‌కు చోటు

- నా సంపాదనలో 90శాతం పార్టీకే ఖర్చు చేస్తున్నా ● జనవరి 15 నుంచి బిహార్ నవనిర్మాణ్ సంకల్ప్ యాత్ర
- జన్సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్



పట్నా : బిహార్లో నూతనంగా ఏర్పాటు చేసిన మంత్రివర్గంపై జన్సూరజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ తీవ్ర ఆరోపణలు చేశారు. నీతీశ్ కుమార్ నేతృత్వంలోని కొత్త మంత్రివర్గం పూర్తిగా అవినీతి, క్రిమినల్ నేతలతో నిండిపోయిందని విమర్శించారు. ఇలాంటి నేతలను మంత్రివర్గంలో చేర్చడం ద్వారా ప్రధాని మోదీ, అమిత్ షా, నీతీశ్ కుమార్కు బిహార్ ప్రజల గురించి ఆలోచించట్లేదనే విషయం అర్థమవుతుందన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి బిహార్ నవనిర్మాణ్ సంకల్ప్ యాత్రను చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ యాత్రలో భాగంగా తనతో పాటు జన్సూరజ్ పార్టీ కార్యకర్తలు రాష్ట్రంలోని అన్ని ఇళ్లను సందర్శిస్తారని తెలిపారు. వెస్ట్ చంపారణ్లోని గాంధీ ఆశ్రమంలో చేపట్టిన ఒక రోజు మౌనవ్రతం ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు."గురువారం ప్రమాణం చేసిన నీతీశ్ కుమార్ కొత్త మంత్రివర్గంలో మొత్తం అవినీతిపరులు, నేరస్థులే ఉన్నారు. ఈ కేబినెట్ నియామకం బిహార్ ప్రజలకు చెంపదెబ్బ లాంటింది. సుమారు కోటి మందికి పైగా మహిళల ఖాతాల్లో రూ.10వేలు వేసి ఓట్లను కొనుగోలు చేశారు. ఇప్పుడు బిహార్ ప్రజల గురించి ఆలోచించడం లేదు. ఈ నగదు బదిలీ పథకం కోసం ప్రపంచ బ్యాంక్ గ్రాంట్లతో పాటు రాష్ట్ర అత్యవసర నిధులను వాడుకున్నారు. నేను ఏదైనా తప్పుగా మాట్లాడితే రాష్ట్ర ప్రభుత్వం నన్ను జైలులో వేయవచ్చు. సుమారు 15-18 నెలల్లో రాష్ట్రంలోని అన్ని ఇళ్లకు తిరిగి ప్రభుత్వం దొంగ హామీలను ప్రజలకు వివరిస్తాం. ప్రచారానికి ముందే జన్సూరజ్ పార్టీ వ్యవస్థను బలోపేతం చేసుకుంటాం. వచ్చే 20 నెలలు ప్రతి రోజు ఒక బ్లాక్లో గడుపుతాను. బ్లాక్లోని మహిళలకు ఫామ్లు నింపించి ప్రభుత్వ అధికారులను కలిసి అందిస్తాను. బ్లాక్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పోరాడుతాం." అని జన్సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ అన్నారు. వచ్చే ఐదేళ్లపాటు తన ఆదాయంలో 90 శాతం సంపదను పార్టీ నిర్వహణకు దానం చేస్తానని తెలిపారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాలైన సహనం, శాంతినే తాను కూడా నమ్ముతానని చెప్పారు. "నా ఆదాయంలో 90శాతం సంపదను పార్టీకి దానం చేస్తాను. ఇంకా దిల్లీలోని నా ఇల్లు మినహా గత 20 ఏళ్లలో నేను సంపాదించినదంతా పార్టీకే ఇస్తాను. ఇప్పుడు బిహార్ ప్రజలకు కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. పార్టీతో సంబంధం ఉన్నవారందరూ రూ. వెయ్యి విరాళంగా ఇవ్వాలని కోరుతున్నారు. పార్టీకి విరాళం ప్రకటించని వారితో చర్చించను. కనీసం కోటి మంది ఇచ్చినా 100కోట్ల నిధి అవుతుంది." అని ప్రశాంత్ కిశోర్ తెలిపారు.

అంతకుముందు బిహార్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్కు చెందిన జన్ సూరాజ్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోకుండా ఘోర పరాజయం పాలేది. దీంతో ఎన్నికల ఫలితాలకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రశాంత్ కిశోర్ ఒకరోజు మౌనవ్రతం చేపట్టారు. పార్టీ పరాజయానికి 100 శాతం బాధ్యత తనదేనన్న ఆయన, తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని చెప్పారు.

మౌన వ్రతం చేపట్టిన ప్రశాంత్ కిశోర్ : ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 సీట్లకు గాను 202 సీట్లు దక్కించుకొని ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది. నీతీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. గురువారం పట్నాలోని గాంధీ మైదానంలో నీతీశ్తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్నాథ్సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు.

## ఐదే ళ్లపాటు సిద్ధూనే సిఎం

- 140 మంది ఎమ్మెల్యేలు నా వాళ్లే
- సీఎం మార్పుపై డీకే క్లారిటీ



బెంగళూరుః కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై కొనసాగుతున్న ప్రచారానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. సిద్ధరామయ్య ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆయన తేల్చి చెప్పారు. తామంతా సిద్ధరామయ్యకు పూర్తిగా సహకారం అందిస్తామని డీకే శివకుమార్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కొన్ని రోజులుగా కర్ణాటక రాజకీయాల్లో సీఎం మార్పుపై తీవ్ర ప్రచారం జరుగుతోంది. ఈ ఊహాగానాలను డీకే శివకుమార్ ప్రకటనతో ఉపశమనం లభించింది. డీకే శివకుమార్ ట్వీట్ ద్వారా కీలక విషయాలు వెల్లడించారు. తాను ఎప్పుడూ గ్రూపు రాజకీయాలు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. '140 మంది నా ఎమ్మెల్యేలే. ఒక గ్రూపును ఏర్పాటు చేయడం నా రక్తంలో లేదు' అని ఆయన పేర్కొన్నారు. సీఎం కేబినెట్ను పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించుకున్నారు అని డీకే తెలిపారు. మంత్రి పదవి కావాలనుకున్న నేతలంతా ఢిల్లీకి వెళ్లారు అని ఆయన వివరించారు. సిద్ధరామయ్య ఐదేళ్లు సీఎంగా పనిచేస్తారని డీకే శివకుమార్ చెప్పారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి తాను హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని డీకే శివకుమార్ ప్రకటించారు. ఈ ప్రకటన కర్ణాటక కాంగ్రెస్ వర్గాల్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించింది. కొన్ని రోజులుగా కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు తప్పదనే ప్రచారం జోరుగా సాగింది. ముఖ్యమంత్రి పదవి విషయంలో సిద్ధరామయ్య డీకే శివకుమార్ మధ్య అంతర్గత విభేదాలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ పంచాయితీ కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి కూడా వెళ్లింది. అయితే అధిష్టానం జోక్యంతో డీకే శివకుమార్ వెనక్కి తగ్గినట్లు సమాచారం. హైకమాండ్ సూచన మేరకు డీకే శివకుమార్ ఈ ప్రకటన చేశారు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రకటనతో కర్ణాటకలో నాయకత్వ సమస్యకు తాత్కాలికంగా ముగింపు పడినట్లు కనిపిస్తోంది. డీకే శివకుమార్ చేసిన ఈ ప్రకటనతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరంగా పనిచేయడానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న అనవసర ప్రచారానికి ఫుల్స్టాప్ పడింది. కర్ణాటక అభివృద్ధికి తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని డీకే శివకుమార్ తన మాటల ద్వారా సంకేతాలు ఇచ్చారు.

# హైదరాబాదీ వైద్యుడే ప్రధాన సూత్రధారి

- ప్రాణాంతక రసాయనాలతో ఉగ్రదాడులకు కుట్ర ● ఉగ్రదాడులకు హైదరాబాదీ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్ పథక రచన
- యూపీకి చెందిన ఆజాద్ సులేమాన్, మహ్మద్ సుహైల్‌లతో కలిసి ప్లాన్ ● ఆయుధాలను తరలిస్తుండగా అహ్మదాబాద్‌లో ముగ్గురి అరెస్ట్ ● ఐసిస్, ఐఎస్‌కేపీ ఉగ్రవాద సంస్థలతో లింకులు



న్యూఢిల్లీ : ఐసిస్ ఉగ్రవాదుల భారీ 'ఉగ్ర' కుట్ర బట్టబయలైంది. హరిద్వార్(ఉత్తరాఖండ్), ఢిల్లీ, లఖ్నవూ(యూపీ), అహ్మదాబాద్ (గుజరాత్), ముంబయి, కోల్కతా సహా ప్రధాన నగరాల్లో ప్రాణాంతక రసాయనాలతో ఉగ్రదాడులకు పథక రచన జరిగిందని గుజరాత్ ఉగ్రవాద వ్యతిరేక దళం (ఏటీఎస్) గుర్తించింది. ఐసిస్తో లింకులున్న అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్, ఆజాద్ సులేమాన్ షేక్, మహ్మద్ సుహైల్ సలీం ఖాన్లను కొన్ని రోజుల క్రితం అహ్మదాబాద్లో అరెస్టు చేసి ఇంటరాగేట్ చేయగా ఈ వివరాలు వెలుగుచూశాయి. వీరిలో ప్రధాన నిందితుడు అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్ తెలంగాణలోని హైదరాబాద్ వాస్తవ్యుడే. ఉగ్రదాడులకు పథక రచన చేయడంలో ఇతడిది కీలక పాత్ర అని గుజరాత్ ఏటీఎస్ అనుమానిస్తోంది. అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్ ఒక డాక్టర్. అతడు చైనాలో ఎంబీబీఎస్ చేశాడు. హైదరాబాద్లోని రాజేంద్ర నగర్లో ఉన్న ఫోర్ట్వ్యూ కాలనీలోని అసద్ మన్జిల్లో నివసిస్తున్నాడు. ఎంబీబీఎస్ చేసినా అహ్మద్ ఇంట్లోనే ఒంటరిగా ఉండేవాడని గుర్తించారు. అతడి ప్రవర్తన వింతగా ఉండేదని దర్యాప్తులో తేలింది. అహ్మద్ వివిధ కెమికల్స్ కోసం ఆన్లైన్లో పదేపదే ఆర్డర్లు ఇచ్చాడని గుజరాత్ ఏటీఎస్ పోలీసులు తేల్చారు. తన ఇంటిలోని ఓ గదిలో రసాయనాలు, ఆముదం నూనె (రైజిన్)తో రహస్య ప్రయోగాలు చేస్తుండేవాడని నిర్ధరించారు. దీంతో అనుమానం వచ్చి కుటుంబీకులు పలుమార్లు ప్రశ్నించగా, కమర్షియల్ అవసరాలకు వినియోగించే ఒక కెమికల్ను తయారు చేస్తున్నానని అహ్మద్ బదులిచ్చాడు. ఎన్క్రిప్టెడ్ యాప్స్, సోషల్ మీడియా యాప్స్ ద్వారా అతివాద గ్రూపులు, ఐసిస్ ఉగ్రవాదులతో అతడు టచ్లో ఉండేవాడని గుర్తించారు. ఈక్రమంలో హైదరాబాద్ నుంచి కోల్కతా, అహ్మదాబాద్, ముంబయి నగరాలకు అహ్మద్ వెళ్లొచ్చాడు. ఉగ్రదాడుల కోసం అక్కడ రెక్కీ నిర్వహించి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

**అహ్మదాబాద్లో మూడు కీలక అరెస్టులు :** తాజాగా నవంబరు మొదటి వారంలో గుజరాత్లోని అహ్మదాబాద్కు అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్ వెళ్లాడు. నగరంలోని గ్రాండ్ యాంబియెన్స్ హోటల్కు చేరుకున్నాడు. దీనిపై వెంటనే నిఘా వర్గాల నుంచి గుజరాత్ ఏటీఎస్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో అహ్మద్ను అరెస్టు చేశారు. నవంబరు 7న గాంధీనగర్ జిల్లాలోని కలోల్ పట్టణంలో ఉన్న ఓ శ్మశాన వాటిక వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో అహ్మద్ ప్రయాణిస్తున్న సిల్వర్ ఫోర్డ్ ఫిగో కారులో ఒక బ్యాగు దొరికింది. అందులో 2 గ్లోక్ పిస్టల్స్, 1 బెరెట్టా పిస్టల్, 30 లైవ్ కార్ట్రిడ్జ్లు, 4 లీటర్ల ఆముదం నూనె ఉన్నాయి. అహ్మద్కు ఈ ఆయుధాలను అందించిన ఆజాద్ సులేమాన్ షేక్, మహ్మద్ సుహైల్ మహ్మద్ సలీంలను అదే రోజున గుజరాత్లోని బనస్కాంత పట్టణంలో అరెస్టు చేశారు. ఆజాద్, మహ్మద్ సుహైల్లు ఉత్తరప్రదేశ్ వాస్తవ్యులు. అరెస్టయ్యే సమయానికి వీరిద్దరి వద్ద కూడా ఆయుధాలు, రసాయనాలు లభ్యమయ్యాయి. గత ఏడాది కాలంగా ఈ ముగ్గురు నిందితుల కదలికలను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు ట్రాక్ చేస్తుండటం గమనార్హం. నవంబరు 7న గ్రాండ్ యాంబియెన్స్ హోటల్లో అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్ తిరుగుతున్న వీడియో ఫుటేజీ పోలీసులకు దొరికింది. మరో నిందితుడు మహ్మద్ సుహైల్ మహ్మద్ సలీం ఇంట్లో ఐసిస్ జెండా, డిజిటల్ ఎవిడెన్సులు లభించాయి.

**పాక్ నుంచి రాజస్థాన్కు డ్రోన్లో ఆయుధాలు :** ఆజాద్ సులేమాన్ షేక్, మహ్మద్ సుహైల్ మహ్మద్ సలీంలను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు విచారించగా ముఖ్యమైన విషయాలు చెప్పారు. రాజస్థాన్లోని హనుమాన్గఢ్ నుంచి ఈ ఆయుధాలను పొందామని నిందితులు వెల్లడించారు. పాకిస్థాన్ బార్డర్ మీదుగా ఒక డ్రోన్లో ఈ ఆయుధాలు హనుమాన్గఢ్కు చేరాయన్నారు. ఈ ఆయుధాల సప్లై కోసం పాకిస్థాన్లోని పలువురు హ్యాండ్లర్లతో హైదరాబాద్కు చెందిన అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్ నిత్యం టచ్లో ఉండేవాడని దర్యాప్తులో వెల్లడైంది. ఆజాద్ సులేమాన్, మహ్మద్ సుహైల్, అహ్మద్ మొహియుద్దీన్లు ఈ ఆయుధాల కోసమే నవంబరు మొదటి వారంలో గుజరాత్కు వచ్చారని విచారణలో గుర్తించారు. ఆముదం నూనెతో ప్రాణాంతక రసాయన ఆయుధాల తయారీకి అహ్మద్ ప్రయోగాలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. గుజరాత్ ఏటీఎస్ పోలీసుల విచారణలో అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్ కీలక వివరాలు వెల్లడించాడు. ఇస్లామిక్ స్టేట్ ఖొరాసాన్ ప్రావిన్స్ (ఐఎస్కేపీ) అనే ఉగ్రవాద సంస్థతో తనకు లింకులు ఉన్నట్లు అతడు తెలిపాడు. ఆఫ్ఘనిస్థాన్లో ఉండే అబూ ఖదీజా అనే ఐఎస్కేపీ ఉగ్రవాది పర్యవేక్షణలో అహ్మద్ ఉగ్రదాడులకు ప్లానింగ్ చేస్తున్నట్లు గుర్తించామని గుజరాత్ ఏటీఎస్ డీఎస్పీ ఎస్ఎల్ చౌదరి తెలిపారు. నిందితుల ఇళ్లు, వారితో సంబంధమున్న నివాసాల్లో తనిఖీల కోసం 4 వేర్వేరు టీమ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నిందితుల ఫోన్లలోని ఫొటోలు, వీడియోలపై దర్యాప్తు చేసేందుకు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సాయం తీసుకుంటున్నట్లు చెప్పారు.

**హైదరాబాద్ పోలీసులకు కీలక సమాచారం :** ఈ కేసు వివరాలను హైదరాబాద్ పోలీసులకు కూడా అందించామని గుజరాత్ ఏటీఎస్ డీఎస్పీ ఎస్ఎల్ చౌదరి చెప్పారు. అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్తో ఉగ్ర లింకులున్న వారిని గుర్తించడంపై ఫోకస్ పెట్టామన్నారు. ప్రస్తుతం అహ్మద్ కాల్ డీటెయిల్ రికార్డ్ (సీడీఆర్)లతో పాటు లోకల్ కాంటాక్ట్లను నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆముదం నూనెతో రసాయన దాడులకు పథక రచన చేసిన వ్యవహారంపైనా అహ్మద్ నుంచి పూర్తి చిట్టాను సేకరిస్తామన్నారు. సోమవారం రోజు (నవంబరు 24న) హైదరాబాద్లోని అహ్మద్ మొహియుద్దీన్ సయ్యిద్ నివాసాలు, సంబంధీకుల ఇళ్లలో రైడ్స్ జరిగే అవకాశాలు ఉన్నాయి. కొన్ని నెలల క్రితం ఆంధ్రప్రదేశ్లోని విజయనగరంలో ఉగ్ర కుట్ర వెలుగుచూసిన నేపథ్యంలో, తాజాగా వెలుగుచూసిన ఈ వ్యవహారం కలకలం రేపింది. ప్రస్తుతం విజయనగరం ఉగ్ర కుట్ర వ్యవహారాన్ని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారిస్తోంది. ఉగ్రవాదులతో లింకులు ఉన్నాయనే అభియోగాలతో సికింద్రాబాద్లోని లాలాగూడకు చెందిన సమీర్ను అరెస్టు చేశారు.

ఈ ఏడాది జులైలో 'అలె?దా' ఉగ్రబ్యాచ్ అరెస్ట్ : ఈ ఏడాది జులై 23న 'అల్ ఖైదా ఇన్ ది ఇండియన్ సబ్ కాంటినెంట్' (ఏక్యూఐఎస్) ఉగ్రవాద సంస్థతో లింకులున్న ఐదుగురిని గుజరాత్ ఏటీఎస్ అరెస్టు చేసింది. వీరిలో సమా పర్వీన్ అనే 30 ఏళ్ల యువతి ఉంది. ఆమె బెంగళూరు వాస్తవ్యురాలు. అరెస్టయిన ఇతర నిందితుల్లో మహ్మద్ ఫైఖ్ (దిల్లీ), మహ్మద్ ఫర్దీన్ (అహ్మదాబాద్), సైఫుల్లా ఖురేషీ (నోయిడా), జీషాన్ అలీ (నోయిడా) ఉన్నారు. అంతకుముందు అరెస్టయిన మరో ముగ్గురు వ్యక్తులు విచారణలో చెప్పిన సమాచారం ఆధారంగా, సమా పర్వీన్ను పోలీసులు అరెస్టు చేశారు.

## నితీష్ కేబినెట్‌లో మంత్రులకు శాఖల కేటాయింపు

**బీజేపీకే హోమ్ మినిస్ట్రీ**



పట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని కొత్త సంకీర్ణ ప్రభుత్వంలో మంత్రులకు శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. ఈ కేబినెట్ కూర్పులో కీలకమైన హోం మంత్రిత్వ శాఖను నితీష్ కుమార్ కోల్పోవడం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఆ శాఖను బీజేపీకి కేటాయించారు. ఇది సంకీర్ణంలో అధికార పంపిణీకి నిదర్శనంగా మారింది. 2005 సంవత్సరం నుంచి ఇప్పటివరకు హోం శాఖ నితీష్ కుమార్ వద్దనే ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు నితీష్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ ఈ కీలకమైన శాఖను తన వద్దనే ఉంచుకున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ అంశాన్ని ఆయన అత్యంత ప్రతిష్టాత్మకంగా చూసేవారు. అయితే తాజాగా బీజేపీతో ఏర్పడిన ప్రభుత్వంలో హోం శాఖను మిత్రపక్షానికి అప్పగించాల్సి వచ్చింది. ఇది జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి కొద్దిపాటి ఇబ్బంది కలిగించినా సంకీర్ణ ధర్మాన్ని పాటించినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నితీష్ కుమార్ కేబినెట్లో బీహార్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సామ్రాట్ చౌదరికి హోం మినిస్ట్రీ అప్పగించారు. చౌదరి బీజేపీకి చెందిన యువ నాయకుడు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఆయన పనిచేశారు. ఉప ముఖ్యమంత్రిగా ఆర్థిక శాఖ పగ్గాలు కూడా ఆయనకే దక్కాయి. హోం శాఖ కేటాయింపుతో ఆయన ప్రాధాన్యత పెరిగింది. శాంతిభద్రతల నిర్వహణ విషయంలో ఆయన పనితీరుపై ఇప్పుడు రాష్ట్ర ప్రజలు దృష్టి సారించారు. కొత్త ప్రభుత్వంలో అనేక ఇతర ముఖ్య శాఖలను కూడా బీజేపీ జేడీయూ నాయకులకు కేటాయించారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ కుమార్ సిన్హాకు రోడ్లు భవనాలు పట్టణాభివృద్ధి శాఖలను కేటాయించారు. వంటి ముఖ్య శాఖలను తన వద్ద ఉంచుకున్నారు.

# కుప్పకూలిన భారత్ తేజోస్

దుబాయ్ : అంతర్జాతీయ దుబాయ్ ఎయిర్ షోలో శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదం జరిగింది. భారత్ తేజస్ యుద్ధ విమానం కుప్పకూలింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన తేజస్ విమానం ప్రమాదానికి గురవడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ప్రమాదం మధ్యాహ్నం సుమారు 2:10 గంటల సమయంలో జరిగింది. విమానం కూలిన వెంటనే అక్కడ భారీగా మంటలు చెలరేగాయి దట్టమైన .

**G. PULLA REDDY COLLEGE OF PHARMACY**
Affiliated to Osmania University , Autonomous
Approved by PCI & Accredited by NAAC
Mehdipatnam, Hyderabad-28: Ph.No. 8297511177

**SPOT ADMISSIONS FOR M.PHARM-2025-26**

The following not reported vacancies in **M.Pharm. Ph. Analysis-02, Ph.Cology-01,** will be filled through spot admission to be conducted on **24-11-2025** from 10.00 am onwards as per the guidelines of Convener, TGPGECET-2025. Interested candidates shall attend along with all original certificates and ready to pay the fee. Tuition & Other fee Rs.72,500/- Per Sem. and Rs. 1300/- Processing fee.

| RANK | HALL TICKET | NAME | COURSE | ALLOTED CATEGORY |
|---|---|---|---|---|
| 904 | 9501180499 | REBBATH SRAVANI | M.Pharm, Analysis | REG_BC-D_OU_GEN |
| 1395 | 9510180201 | DHADDANALA SANDYA | M.Pharm, Analysis | REG_BC-D_OU_GEN |
| 6238 | 9503180378 | THANNERU SUBADRA | M.Pharm, Cology | REG_BC-A_OU_GEN |

**Note: Fee reimbursement is not applicable for spot admissions**
*- Principal*

# రష్యాపై ట్రంప్ ఆంక్షల ఎఫెక్ట్

- భారత్, చైనా దూరమవ్వుతున్నాయి ● ఆయాదేశాలకు తగ్గిన రష్యా చమురు దిగుమతులు ● ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలిపేందుకు రష్యాపై ఆర్థిక ఒత్తిడి
- అమెరికా ట్రెజరీ శాఖ కీలక వ్యాఖ్యలు



వాషింగ్టన్ : ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలిపేందుకు రష్యాపై ఆర్థిక ఒత్తిడిని మరింత కట్టుదిట్టం చేస్తున్నట్టు అమెరికా మరోసారి స్పష్టం చేసింది. ఈ క్రమంలో రష్యా చమురు రంగంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన తాజా ఆంక్షలు మాస్కోను గణనీయంగా దెబ్బతీస్తున్నాయని అమెరికా ట్రెజరీ శాఖ వెల్లడించింది. రష్యా ముఖ్య ఆదాయ వనరైన చమురు ఎగుమతులపై నేరుగా దాడి చేసిన ఈ చర్యలు ఇప్పటికే మార్కెట్లలో ప్రభావం చూపిస్తున్నాయి. రష్యాలో అతిపెద్ద చమురు సంస్థలైన రోస్నెఫ్ట్ , లుక్ఆయిల్ లను అమెరికా ఆంక్షల జాబితాలో చేర్చింది. ఈ రెండు సంస్థలు రష్యా మొత్తం చమురు ఎగుమతుల్లో దాదాపు సగం వాటా కలిగి ఉన్నాయి. వీటిపై ఆంక్షలు అమలులోకి రావడంతో భారత్, చైనా వంటి ప్రధాన దిగుమతిదారులు వెనకడుగు వేస్తున్నారని ట్రెజరీ శాఖ సీనియర్ అధికారి వెల్లడించారు. మార్కెట్లో ఈ ప్రభావం వెంటనే కనిపించడం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. ఆంక్షల నేపథ్యంలో రష్యా చమురు ధరలు క్షీణించినట్టు తెలిపారు. భారత, చైనా కంపెనీలు ఇప్పటికే తమ ముందస్తు కొనుగోలు ఒప్పందాలను రద్దు చేయడం లేదా తాత్కాలికంగా నిలిపివేయడం ప్రారంభించాయని సమాచారం. రోస్నెఫ్ట్, లుక్ఆయిల్ సంస్థలతో ఉన్న సంబంధాలను తగ్గించు కోవాలని వ్యాపారులు, దిగుమతిదారులు తమను సంప్రదిస్తున్నారని ట్రెజరీ శాఖ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అక్టోబర్ 22న రష్యా చమురు రంగంపై ఈ ఆంక్షలను ప్రకటించారు. ప్రధాన సంస్థలకే కాకుండా, వాటి అనుబంధ సంస్థలతో లావాదేవీలు చేసే కంపెనీలపైనా చర్యలు తప్పవన్న హెచ్చరిక అమెరికా జారీ చేసింది. దీనితో అంతర్జాతీయ చమురు వ్యాపార సంస్థలు మరింత అప్రమత్తంగా మారాయి. భవిష్యత్లో శిక్షల భయం ఉండటంతో రష్యా చమురు కొనుగోలులో అనేక సంస్థలు వెనుకంజ వేస్తున్నాయి. రష్యా ప్రభుత్వ ఆదాయంలో చమురు, సహజ వాయువు ఎగుమతులకు కీలక స్థానం ఉంది. ఉక్రెయిన్పై జరుగుతున్న యుద్ధానికి నిధులు కూడా ప్రధానంగా ఈ వనరుల నుంచే వస్తున్నాయని అమెరికా పేర్కొంటుంది. ఈ నేపథ్యంలో మాస్కో ఆర్థిక సామర్థ్యాన్ని తగ్గించడం ద్వారా యుద్ధాన్ని ఆపేందుకు ఒత్తిడి పెంచాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. ఇదిలాఉండగా, ఉక్రెయిన్-రష్యా ఘర్షణకు ముగింపు పలకడం కోసం అమెరికా సిద్ధం చేసినట్లు .



"దీని అర్థం ప్రేక్షకులను కలిగి ఉండకపోవడం, మార్పు తీసుకురావడం."
- ఆడమ్ గ్రాంట్



"చాలా మంది ప్రజలు తాము సంపాదించిన డబ్బును వారు ఇష్టపడని వస్తువులను కొనుగోలు చేయడానికి ఖర్చు చేస్తారు, వాటిని వారు ఇష్టపడని వస్తువులను కొనుగోలు చేస్తారు."
- విల్ రోజర్స్



"మీరు మీ కంటే మెరుగ్గా ఉండకూడదనుకునే వ్యక్తిగా మారవలసిన అవసరం లేదు."
- సిడ్నీ పోయిటియర్

# ధరణి పేరుతో దగా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- బీఆర్ఎస్ హయాంలో రైతులు పడ్డ ఇబ్బందులు కనిపించలేదా
- ఓ మహిళా ఎమ్మార్వో చావుకు కారణం ఎవరు
- ధరణి ముసుగులో రైతులను దగా చేసింది బీఆర్ఎస్ నేతలే
- మాజీ మంత్రి హరీష్ ఆరోపణలపై రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సీరియస్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ మంత్రి హరీష్ రావు భూ భారతి చట్టం అమలు విషయంలో నిరాధార ఆరోపణలను రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఖండించారు. హరీష్ రావు లేవనెత్తిన అంశాలన్ని బిఆర్ఎస్ హయాంలోనే జరిగినివి. మీ తప్పిదాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రుద్దడం కోదండరెడ్డి తగదన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చేసిన దాష్టికాల వల్ల భూసమస్యలతో రైతులు సతమతమయ్యారని. సమస్యల పరిష్కారానికి మార్గం లేక కోర్టుల చుట్టూ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. అంతేకాదు గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సంబంధించి భూ రికార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా నంబర్లను ఓ అమెరికా కంపెనీకి (టేరాసా) అప్పగించారని తెలిపారు. ఆ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. అన్నట్లుగానే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైయ్యాక.. వెంటనే ధరణిపై కమిటీ ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకున్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చి, యుద్ధ ప్రాతిపదికన ఆ చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. కంప్యూటర్ల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయిన రైతాంగం.. వద్దకే రెవెన్యూ అధికారులను పంపి దరఖాస్తులను తీసుకున్నారు. సాదాబైనామా దరఖాస్తులను స్వీకరించి, అప్పటి ప్రభుత్వం పరిష్కారాన్ని గాలికి వదిలేస్తే.. ఈ ప్రభుత్వం భూ భారతిలో ఈ విషయాన్ని చేర్చడమే కాక, హైకోర్టు స్టే ఎత్తివేసేలా కృషి చేసి సాదాబైనామా క్రమబద్దీకరణ ప్రక్రియను ప్రారంభించింది. అంతేకాదు ప్రైవేట్ చేతుల్లో ఉన్న ధరణి పోర్టల్ ను ప్రభుత్వ రంగ సంస్థ ఐనా ఎన్ఐసి కి అప్పగించింది. భూ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయడానికి గ్రామ స్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, మండల స్థాయిలో లైసెన్స్ సర్వేయర్లను నియమించింది. గడిచిన 6నెలల కాలంలో భూ భారతి అమలుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది.

తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ఎప్పటికప్పుడు చట్టం అమలులో ప్రభుత్వానికి తగిన సలహాలు సూచనలు ఇస్తూ వస్తుంది. కమిషన్ కార్యాలయానికి ఇప్పటివరకు వచ్చిన 3వేల మంది రైతులకు పరిష్కార మార్గాలు సూచించడమే కాక, స్థానిక రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసింది. లక్షల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం జరగాలంటే.. క్షేత్ర స్థాయి యంత్రాంగం పటిష్టంగా పనిచేయాలి. ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు అమలు, అనుభవాల ఆధారంగా తగిన మార్పు చేర్పులు చేయాలి. కానీ గత ప్రభుత్వం ఇవి ఏమి చేయకపోవడం వల్లనే ఈ ఇబ్బందులు వచ్చాయి. ఇప్పుడు ప్రతి నిత్యం రైతుల భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. దీర్ఘకాలికంగా సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వాటిపై కూడా ఈ ప్రభుత్వం దృష్టి పెట్టింది. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల దరఖాస్తులు, గత ప్రభుత్వంలో దరఖాస్తులు తీసుకొని పెండింగ్ లో ఉన్న 9లక్షల సాదాబైనామాల దరఖాస్తుల పరిశీలన కూడా మొదలైంది. ఈ సాదాబైనామాల అమలుకు అవరోధంగా ఉన్న కోర్టు కేసులను కూడా పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం కృషి చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ఏనాడూ కూడా భూమి ఉండి హక్కు లేకుండా ఏ రైతు కూడా ఇబ్బంది పడలేదు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రభుత్వ భూములల్లో వ్యవసాయం చేసుకుంటున్న పేద రైతులకు పట్టాలిచ్చింది. అంతేకాక సమస్య వున్న ప్రతి రైతుకు గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సదస్సుల నిర్వహించి పరిష్కారం చూపింది. రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసి, ఒక ఎమ్మార్వో హత్యకు హత్యకు గత ప్రభుత్వం కారణమైంది. ఎంతో మంది రైతుల ఆత్మ హత్యలకు, గొడవలకు కారణమైంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూమి ఉన్న ప్రతి రైతుకు హక్కు కల్పించేలా చట్టం తేవడం, దాన్ని పకడ్బందీగా అమలు చేయడం.. ఆయన దృఢ సంకల్పానికి నిదర్శనం.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపై దృష్టి సారించాలి

### నాగర్ కర్నూల్‌లో బ్యాంక్ అధికారులతో ఎంపీ మల్లు రవి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులతో పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు సమావేశమై కీలక సూచనలు చేశారు. పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించే దిశగా బ్యాంకులు ముందుకు రావాలని కోరారు. యువత ఆర్థికంగా ముందుకు సాగేందుకు రుణాల ప్రదానం కీలకమని, అందుకు బ్యాంకులు సులభ రుణాల మంజూరు ప్రక్రియను కొనసాగించడంతో పాటు, అర్హులైన యువతకు ప్రత్యేక మార్గదర్శకత ఇవ్వాలని ఎంపీ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడం ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశలో బ్యాంకుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువతను చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, సేవా రంగం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రోత్సహించేలా ప్రత్యేక రుణ పథకాలను అందుబాటులోకి తేనికి చర్యలు తీసుకుంటామని బ్యాంకు అధికారులు ఎంపీకి హామీ ఇచ్చారు. నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు అన్ని శక్తులతో కృషి చేస్తామని, యువత అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని ఎంపీ డాక్టర్ మల్లు రవి తెలిపారు.

## దోచుకున్న సొమ్ముతో కేటీఆర్ విర్రవీగుతున్నారు




### ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఒక ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తేనే మాజీ మంత్రి కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ విమర్శించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో బల్మూర్ వెంకట్ మాట్లాడారు. ఇంకో రెండు ఉప ఎన్నికలు వస్తే కేటీఆర్ అమెరికా పారిపోతారని ఎద్దేవా చేశారు. నేతలు ఎవరైనా తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దమ్ము, ధైర్యం ఏంటో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చూపెట్టారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓటమికి బాధ్యత వహిస్తూ కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. జైలుకు పోవాలనే ఉత్సాహం కేటీఆర్‌కు ఎక్కువగా ఉందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు అడ్డగోలుగా దోచుకున్న సొమ్ముతో కేటీఆర్ విర్రవీగుతున్నారని మండిపడ్డారు. రూ. 55 కోట్ల విలువ చేసే 20 ఎకరాల భూమిని సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడికి కేటీఆర్ కట్టబెట్టారని ఆరోపించారు. ఫార్ములా ఈ కారు రేసు కేసు గురించి కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో ఒకలా, కోర్టులో మరొకలా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. జాతిపితలా కేటీఆర్ బిల్డప్ ఇస్తున్నారని దెప్పిపొడిచారు. కేటీఆర్ ఆరోపణలపై తమ ప్రభుత్వం లెక్కలతో సహా బయటపెట్టిందని స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై కేటీఆర్, హరీశ్‌రావు వెంటనే స్పందించాలని ఛాలెంజ్ చేశారు. కేటీఆర్ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే.. మరోవైపు అరెస్ట్ కాకుండా కోర్టు మెట్లు ఎక్కుతున్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఎద్దేవా చేశారు.

# రిజర్వేషన్లు చట్టబద్ధంగానే ఇవ్వాలి

- పార్టీల పరంగా అసలే వద్దు
- స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలని హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడి
- మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వంపై విమర్శలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగానే ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ వేలాదిమంది బీసీ విద్యార్థులు నేడు హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడి చేసి భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనకు పగిళ్ళ సతీష్, నీలా వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శన ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం మాట మార్చి పార్టీ పరంగా ఇస్తామంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. హైకోర్టులో కేసు గెలుస్తుంది - కేసు గెలవడానికి బలమైన ఆధారాలు ఉన్నవి. అలాగే పార్లమెంటులో ఇండియా కూటమి 240 మంది ఎంపీలు ఉన్నారు. వారు పార్లమెంట్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు. ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున కోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలనీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ "బంద్" కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి. అదే విధంగా రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమని కృష్ణయ్య తెలిపారు.




## తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కేటీఆర్ అండ్ కో

### ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ మంత్రి కేటీఆర్ కి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం అంతా పచ్చగానే కనపడుతోందని.. కేటీఆర్‌కి కూడా అలాగే ఉందని విమర్శించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఫాం హౌస్ పాలన తప్పా.. ప్రజాపాలన ఎక్కడా చేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో కేబినెట్‌లో అన్ని నిర్ణయాలు జరుగుతాయని కేటీఆర్ గతంలో ఒప్పుకున్నారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబాన్ని విమర్శించడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. రేవంత్‌రెడ్డి కుటుంబంలో ఎంతమంది తమ ప్రభుత్వంలో ఉన్నారో కేటీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లాగా ఇంట్లో ఉన్నోళ్లందరికీ రాజకీయ పదవులను తమ ప్రభుత్వంలో ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేటీఆర్ పదేళ్లు ఏం చేశారని, తెలంగాణకు తీసుకువచ్చిన పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్ అండ్ కో తెలంగాణకు మంచి చేయరని... తాము చేస్తుంటే అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. వ్యాపారవేత్తలను కేటీఆర్ బెదిరించారని ఆరోపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని ఓడగొట్టినా కేటీఆర్‌కు బుద్ధి మారలేదని ఎద్దేవా చేశారు. చివరికి జూబ్లీహిల్స్‌లో ఓడగొట్టినా కేటీఆర్ మారడం లేదని విమర్శలు చేశారు.

# ట్రిపుల్ ఆర్ భూసేకరణలో అక్రమాలు..




- రీ సర్వే చేయాల్సిందే
- వాషింగ్ పౌడర్ రాజకీయాలు మనకెందుకు
- కబ్జాలు చేసినోళ్లే ఫిరాయింపులకు పాల్పడుతున్నారు
- రంగారెడ్డి జిల్లాలో చెరువులు ఎమ్మెల్యేలే కబ్జా పెడితే హైడ్రా నిద్రపోతుందా?
- పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా?
- కబ్జాల వివరాలన్నీ హైడ్రాకు ఇస్తాం ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూస్తాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ట్రిపుల్ ఆర్ భూ సేకరణలో అక్రమాలు జరిగాయని, అందుకే ట్రిపుల్ ఆర్ రీ సర్వే చేయాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లాలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. వాషింగ్ పౌడర్ నిర్మా రాజకీయాలు మనకెందుకు అని, కబ్జాలు చేసినోళ్లే ఫిరాయింపులకు పాల్పడుతున్నారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో చెరువులు ఎమ్మెల్యేలే కబ్జా పెడితే హైడ్రా నిద్రపోతుందా? అని ప్రశ్నించారు. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా? అని నిలదీశారు. కబ్జాల వివరాలన్నీ హైడ్రాకు ఇస్తాం.. ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూస్తాం.. అని కీలక వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లాలో కబ్జాల గురించి మేము మాట్లాడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో వెళ్లేందుకు చర్చలు చేస్తున్నారంట.. అని ఆరోపించారు. కబ్జాలు చేసే వాళ్లు కాంగ్రెస్‌లో చేరితే వాషింగ్ పౌడర్ నిర్మా అన్నట్లుగా క్లీన్ అయిపోతున్నారా? అని కవిత ఆరోపించారు. ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్లను సీఎం, మంత్రులు, బీఆర్ఎస్ నేతల కోసం మార్చుతున్నారని ఆరోపించారు. సామాన్య రైతులకు అన్యాయం చేస్తున్నారు. వారందరితో నితిన్ గడ్కరీని కలుస్తా.. అని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు జాగృతి పని చేస్తుందని తెలిపారు. అన్ని వర్గాలకు మేలు జరిగేలా పోరాటం చేసి సామాజిక తెలంగాణ సాధిస్తాం అని వెల్లడించారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు అంటున్న కాంగ్రెస్ కచ్చితంగా బీసీ వ్యతిరేక ప్రభుత్వమేనని అన్నారు. జాగృతి జనం బాట స్టార్టింగ్ పాయింట్ మాత్రమే.. మా పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. మా పర్యటనలో భాగంగా రంగారెడ్డి పదో జిల్లా.. హైదరాబాద్‌కు కంఠహారం మాదిరిగా ఉండే జిల్లా అని చెప్పారు. పేరుకేమో తలసరి ఆదాయం అత్యధికంగా ఉన్న జిల్లా, కానీ ఇక్కడి ప్రజలకు మాత్రం సరై ఫలాలు అందలేదని, అసలైన రంగారెడ్డి వాసికి ఏమాత్రం ప్రయోజనం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## రామానాయుడు, అన్నపూర్ణ స్టూడియోలకు నోటీసులు

### ట్రేడ్ లైసెన్స్ ఎగ్గొడుతున్నట్టు జీహెచ్ఎంసీ ఆరోపణ




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్‌లోని అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు శుక్రవారం జిహెచ్ ఎంసీ నోటీసులు జారీ చేసింది. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని స్పష్టం చేసింది. హైదరాబాద్ లోని ఈ రెండు ప్రముఖ స్టూడియోలు కొన్ని సంవత్సరాలుగా తక్కువ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లిస్తున్నట్టు జీహెచ్ ఎంసీ సర్కిల్-18 అధికారులు గుర్తించారు. వ్యాపార విస్తరణ తక్కువగా ఉందని చూపిస్తూ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను చెల్లించాల్సిన దానికంటే తక్కువగా చెల్లిస్తున్నాయని అధికారులు చెప్పారు. అన్నపూర్ణ స్టూడియో రూ.11.52 లక్షలు చెల్లించాల్సి ఉండగా , కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. అలాగే రామానాయుడు స్టూడియో రూ.1.92 లక్షలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.1,900 చెల్లిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని జీహెచ్ఎంసీ ఆ నోటీసులో పేర్కొంది. చెన్నైలో ఉన్న సినీ పరిశ్రమను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోని హైదరాబాద్ కు తరలించడానికి అప్పటి ప్రభుత్వం 1976లో అన్నపూర్ణ స్టూడియోకు భూమి కేటాయించింది. బంజారాహిల్స్ లో 22 ఎకరాలను కేటాయించింది. తర్వాతి కాలంలో రామానాయుడు స్టూడియో, పద్మాలయ స్టూడియోలకు భూములను కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1989లో ఈ స్టూడియోలకు చెరో ఏడున్నర ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది.

# హైదరాబాద్‌లో చారిత్రక నాణేల జాతీయ సదస్సు

### బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మరో జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయ స్థాయిలో చారిత్రక నాణేల సదస్సు నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణేల సదస్సు , సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోషర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాణేల అధ్యయనంపై ఇంతటి ముఖ్యమైన జాతీయ స్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నాణేల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు.

**డిసెంబర్ 11, 12 తేదీల్లో సదస్సు**

జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసిఆర్ హెచ్ఆర్డి ఇన్‌స్టిట్యూట్‌లో డిసెంబర్ 11, 12 న రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. భారతదేశ నలుమూలల నుంచి విద్యార్థులు, స్కాలర్స్, పరిశోధకులు (రీసర్చర్స్), న్యూమిస్‌మటిక్స్ నిపుణులు పాల్గొనే ఈ సదస్సు, నాణేల చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక ప్రాముఖ్యతపై చర్చించేందుకు ఒక వేదికగా ఉపయోగపడనుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, వారసత్వ



శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డిప్యూటీ డైరెక్టర్లు డా. డి. రాములు, డా. పి. నాగరాజు పాల్గొన్నారు.

# ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ఐఐహెచ్‌టి




- కోటి మంది మహిళలకు చీరలు పంపిణీతో చేనేత రంగానికి చేయూత
- నాంపల్లి చేనేత భవన్‌లో ఐఐహెచ్‌టి ప్రయోగశాల ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ఐ ఐ ఎచ్ టి నీ తీర్చిదిద్దుతామని చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు శుక్రవారం నాడు నాంపల్లి చేనేత భవన్ లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థ ప్రయోగశాలను చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వెంకటగిరి లో ఐ ఐ ఎచ్ టి ఉంది.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ చేనేత రంగానికి మేలు జరిగేలా కేంద్ర ప్రభుత్వంతో సీఎం రేవంత్ రెడ్డి ఒప్పించి ఐ ఐ ఎచ్ టి మన రాష్ట్రానికి సాధించారు. పూజ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ గౌరవార్థం ఐ ఐ ఎచ్ టి పేరును ఆయన పేరున పెట్టామని,బాపూజీ కీర్తి ప్రతిష్ఠలు పెరిగేలా ఐ ఐ ఎచ్ టి దేశంలోనే మంచి ఇన్స్టిట్యూట్ గా నిలవాలని అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేనేత రంగానికి మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.ఏడాదిన్నరలోనే వెయ్యి కోట్లు చేనేత రంగానికి నిధులు విడుదల చేయడం జరిగినది గత ప్రభుత్వంలో రాజకీయ స్వార్థంతో హడావిడిగా పథకాలు ప్రారంభించి వదిలేశారని గుర్తు చేసారు.

## చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు విడుదల

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హర్షం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు వ్యవసాయ చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు పద్మశాలిలు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణగూడ పద్మశాలీ భవన్ లో శుక్రవారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, మాట్లాడుతూ రుణమాఫీ నిధులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు, భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్చార్జ్ అవ్వారి భాస్కర్ భాగం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, చేనేత విభాగం, కందగట్ల బిక్షపతి అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి బొడ్ల తిరుపతి, టీ పిఎస్ ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్, ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, జిహెచ్ఎంసి జనరల్ సెక్రెటరీ కల్లేపల్లి రాజు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు, పొట్ట బత్తిని సత్యనారాయణ గుర్రం వెంకన్న, ఎల్బీనగర్ చేనేత కార్మికుల అధ్యక్షులు చెరుకు స్వామి,, మునుగోడు చేనేత సహకార సంగం ఉపాధ్యక్షులు సంగిశెట్టి పరమేశ, సంగం, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ

### అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారి డా. సి. సువర్ణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ అని తెలంగాణ అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారి డా. సి. సువర్ణ అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం కేంద్రంలోని అటవి కళాశాల మరియు పరిశోధన సంస్థ (ఎఫ్.సీ.ఆర్.ఐ)లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో "పర్యావరణం మరియు వ్యర్థాల నిర్వహణ - సమస్యలు, ప్రభావాలు, సవాళ్లు మరియు అవకాశాలు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల పరిశోధకులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ సదస్సుకు కళాశాల డీన్ వి. కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారి డా.సి.సువర్ణ, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డా.డి.రాజిరెడ్డి, తెలంగాణ అటవీ సంరక్షణ అధికారి డా.ప్రియాంక వర్గీస్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా.సి.సువర్ణ మాట్లాడుతూ "పట్టణీకరణ, నగరీకరణ వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది, వ్యర్థాలు పేరుకు పోతున్నాయి. ఇలాగే కొనసాగితే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవాళి మనుగడ, భవిష్యత్తు ఉంటుంది. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని" అని అన్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డా.డి.రాజిరెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్-2047 సిద్ధం చేస్తున్న తరుణంలో ఇలాంటి సదస్సు నిర్వహించడం పర్యావరణానికి గొప్ప మేలు చేస్తుంది. వ్యర్థాల నుండి సంపదను సృష్టించే పద్ధతులు కనిపెట్టి, కొత్త తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత యువత, పరిశోధకులు, విద్యార్థులు తీసుకోవాలని" అని పేర్కొన్నారు. తెలంగాణ అటవీ సంరక్షణ అధికారి డా.ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ "ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి, వ్యర్థాల నిర్వహణ మన స్వంత ఇంటి నుండే ప్రారంభం కావాలి. ప్రతి ఒక్కరూ రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ అనే నినాదాన్ని పాటిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ తీసుకోవాలని" పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కళాశాల



అసిస్టెంట్ ప్రొఫెసర్, సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డా.ఎన్.ఎస్.శ్రీనిధి, కళాశాల అధ్యాపకులు ప్రొ.మమత, డా.శ్రీధర్, డా.రీజా, డా.శాలిని, డా.చిరంజీవి, డా.ప్రియా, డా. జగదీష్, డా. నికిత, డా. అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రథమ పౌరురాలి
# ఆధ్యాత్మిక పరిమళం

## దేశ ప్రతిష్ఠ మార్మోగేలా ఆలయాల దర్శనం
## ఇరుముడి కట్టుతో శబరిమల కు వెళ్లడం ప్రత్యేకం
## తిరుమల దేవ దేవునినీ పలు మార్లు సందర్శనం



**సనాతన హిందూ భారత దేశ చరిత్రలో జు సార్ధకత చేకూరింది. అత్యంత కట్టుదిట్టమైన రక్షణవలయాన్ని దాటి, నల్లని చీర ధరించి, ఇరుముడి కట్టి, పవిత్రమైన పదునెట్టాంబడి మెట్లు ఎక్కి ధర్మశాస్త అయ్యప్ప స్వామిని దర్శించున్న సనాతన హిందువుగా తన ధర్మ వైభవాన్ని చాటిచెప్పిన ఘనత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. కేరళ లోని శబరిమల దేవాలయాన్ని ఆమె ఆలయ సంప్రదాయం ప్రకారం దర్శించుకున్నారు. రాష్ట్రపతి సంప్రదాయ పర్యటనతో శబరిమల కొండలు మరింత ఖ్యాతిని పెంచుకున్నాయి. రాష్ట్రపతులు ఎవ్వరూ నల్లని దుస్తులతో, ఇరుముడి ధరించి, ఈ ఆలయాన్ని దర్శించిన చరిత్ర లేదు. ఆ చరిత్రను తిరగ వ్రాస్తూ ద్రౌపది ముర్ము ఆలయ సంప్రదాయాన్ని పూర్తిగా తెలుసుకుని, నల్లని చీరను ధరించి, గురు స్వామి ద్వారా ఇరుముడి ధరించి, పదునెట్టాంబడి మెట్లు ఎక్కి అయ్యప్పను దర్శించుకున్నారు. ఒక్కసారిగా దేశం యావత్తు హర్షాతిరేకాన్ని వ్యక్తం చేసింది. సనాతన సంప్రదాయాన్ని సాక్షాత్తు రాష్ట్రపతి పాటించి, సంప్రదాయానికి ఎవ్వరూ అతీతులు కారు అనే సందేశాన్ని ఇచ్చారు. ఆమె రక్షణ బలగం సైతం ఇరుముడి ధరించే ఆమె వెంట పదునెట్టాంబడి ఎక్కడం గమనార్హం. ఇలా రాష్ట్రపతి ముర్ము దేశంలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసేలా అనేక ఆలయాలను సందర్శిస్తున్నారు. వీటికి సంబంధించిన వివరాలలోకి వెళితే....**



**సిమ్లాలో** : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సిమ్లా లోని తారా దేవి మరియు సంకటమోచన్ దేవాలయాలను మే 27, 2024న సందర్శించారుగవర్నర్ శివ ప్రతాప్ శుక్లా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి వచ్చి పూజ లు చేశారు. రాష్ట్రపతి కుటుంబ సభ్యులు కూడా వారితో పాటు హాజరయ్యారు. రాష్ట్రపతి మరియు గవర్నర్ ఇద్దరూ తారా దేవి ఆలయంలో కమ్యూనిటీ లాంగర్ (భండార)ను కూడా కలిగి ఉన్నారు. ఈ సందర్భంగా, గవర్నర్ రామ్ దర్బార్ జ్ఞాపికను రాష్ట్రపతికి అందజేశారు.

**ఫిజీలో**

ఆగస్టు 07, 2024 న మూడు దేశాల పర్యటన సందర్భంగా ఫిజీలోని శ్రీ శివ సుబ్రమణ్య స్వామి ఆలయాన్ని ముర్ము సందర్శించారు

రాముడి ఆలయం యొక్క చిన్న ప్రతిరూపాన్ని మరియు రామ్ లల్లా విగ్రహం యొక్క ఫ్రేమ్ చేసిన ఫోటోను ముర్ముకు బహూకరించారు. తర్వాత, ముర్ము మొదటి గమ్యస్థానం హనుమాన్ గర్హి ఆలయం. తరువాత, ఆమె సరయు ఒడ్డుకు వెళ్లి, నదికి పూల దండను సమర్పించి, గొప్ప సాయంత్రం హారతికి హాజరయ్యారు. ఆరతిలో భాగంగా ఆమె సందర్శించారు. పట్టణంలోని కుబేర్ టీలా వద్ద మరియు దివ్య పక్షి జటాయు విగ్రహానికి కూడా పూజలు చేశారు.





**శ్రీశైలంలో**

2022 డిసెంబర్ లో ఆంధ్రప్రదేశ్లోని శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 'తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక, వారసత్వ వృద్ధి డ్రైవ్ (ప్రసాద్)' పథకం కింద శ్రీశైలం ఆలయ అభివృద్ధి ప్రాజెక్టును ఆమె ప్రారంభించారు మరియు పర్యాటక సౌకర్యాల కేంద్రాన్ని ప్రారంభించారు" అంతకు ముందు పూజారులు ఆమెను పూర్ణకుంభతో ఆలయంలోకి ఆహ్వానించారు.



**రామప్ప ఆలయంలో** : అత్యద్భుత శిల్పసం పదతో యునెస్కో గుర్తింపుతో విశ్వవ్యాప్తమైన ఖ్యాతిని పొందిన రామప్ప ఆలయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించుకున్నారు . సంప్రదా య గిరిజన నృత్యాలతో కళాకారులు ముర్ముకు స్వాగతం పలికారు ఆలయంలోని రుద్రేశ్వర స్వామిని రాష్ట్రపతి దర్శించుకుం టారు. ఇక్కడి శిల్ప సంపదను, సహజత్వం పోలిన శిలామూర్తులను ముర్మ వీక్షించారు. .



**జగన్నాథ స్వామి సేవలో** :2024 భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 20 డిల్లీలోని హౌజ్ ఖాస్లో ఉన్న శ్రీ జగన్నాథ స్వామి ఆల యం లో పూజలు చేశారు. గతం లో, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్లు అదే ఆలయంలో వేర్వేరు సమయాల్లో గర్భ గుడిలో పూజలు చేశారు.



**అయోధ్యలో** : 2024 మే 1న ముర్ము అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామా లయాన్ని మొదటిసారి సందర్శించారు. "ఒక ప్రత్యేక ఏర్పాటు కింద, పూజారులకు మరియు ప్రధాన మంత్రి ప్రతిష్ఠాపన కార్యక్రమం లో హాజరైన వారికి మాత్రమే పవిత్ర స్థలం అయిన గర్భగుడి లోపల విగ్రహం పక్కన ఉండే అవకాశం రాష్ట్రపతికి లభించింది" ఆ సందర్భంగా "రాముడి ఆలయం లో రామ్ లల్లాను గంభీరమైన రూపంలో చూసిన తర్వాత నా భావాలను మాటల్లో వర్ణించలేకపోతున్నాను. రాముడు మరియు కేవత్ మధ్య జరిగిన సంభాషణ, శబ్రీ జుజుబే ఎపిసోడ్ వంటి హృదయాన్ని తాకే ఎపిసోడ్లు నాకు గుర్తున్నాయి. రాముడి ఆలయం మన సమాజంలోని సాంస్కృతిక విలువలకు ఒక స్వరూపం, ఇది సమాజం యొక్క విస్తృత ప్రయోజనాల కోసం పనిచేయడానికి అన్ని వ్యక్తులను ప్రోత్సహిస్తుంది. ఈ యుగంలో మరియు కాలంలో, దేశం యొక్క సమగ్ర అభివృద్ధి మరియు పురోగతిలో భాగం కావడం మన అదృష్టం" అని ముర్ము లో ఉటంకించారు.ఆలయ ట్రస్ట్ సభ్యులు

## పద్మావతి అమ్మవారి సేవలో రాష్ట్రపతి



20 నవంబర్ 2025న తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని కుమార్తె ఇతిశ్రీ ముర్ము, ఇతర కుటుంబసభ్యులతో కలిసి రాష్ట్రపతి దర్శించుకున్నారు. ఆలయ సంప్రదా యం ప్రకారం మహద్వారం నుంచి లోపలికి ప్రవేశించిన ద్రౌపదీ ముర్ము ముందుగా ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం అమ్మవారి సేవలో పాల్గొన్నారు.



**నీలమధబ ఆలయంలో**

మార్చి 24 2025 న అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము ఒడిశాలోని కాంటిలోలోని నీలమధబ ఆలయానికి ఆధ్యాత్మిక యాత్ర చేశారు. కేవలం ప్రార్థనా స్థలం మాత్రమే కాకుండా, ఈ ఆలయం ఒడిశాలోని హిందువులకు పవిత్ర ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇది రాష్ట్ర శక్తివంతమైన సంస్కృతి మరియు సంప్రదాయాలు పురాతన గిరిజన ఆచారాల నుండి ఎలా ఉద్భవించాయో, శతాబ్దాలుగా ప్రజలను పోషించిన ధర్మం మరియు సహజ అంశాల మధ్య లోతైన సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. నదులు, అడవులు మరియు సముద్రాలు భూమిని మాత్రమే కాకుండా దాని నివాసుల ఆధ్యాత్మిక స్పృహను కూడా ఆకృతి చేశాయి. ఒడిశా ప్రజలకు, భగవాన్ నీలమధబ విష్ణు జీ యొక్క పురాతన మరియు గౌరవనీయ- మైన అభివ్యక్తిని సూచిస్తుంది. పూరిలో భగవాన్ జగన్నాథుడిని పూజించడానికి చాలా కాలం ముందు, ఈ ప్రదేశంలోనే నీలమధబను లోతైన భక్తితో పూజించేవారు. విష్ణు సహస్రనామం ప్రకారం, 'నీల మాధవ' అనేది దేవత యొక్క 24 ప్రధాన పేర్లలో ఒకటి. చారిత్రక రికార్డులు ప్రకారం, నీలమధబ ఆరాధన వెయ్యి సంవత్సరాలకు పైగా ఉనికిలో ఉంది, ఇది కనీసం 4వ శతాబ్దం ఏడి నాటిది. ఈ పవిత్ర ఆరాధన యొక్క మూలాలు ఒడిశాలోని నాలుగు గొప్ప నదులైన మహానది, రుషికుల్య, బైతరణి మరియు ప్రాచి వెంబడి లోతుగా ఉన్నాయి. ఆలయం ఉన్న కాంతిలో, పూరీ నుండి దాదాపు 110 కి.మీ దూరంలో ఉన్న నాయగఢ్ జిల్లాలోని శక్తివంతమైన మహానది ఒడ్డున ఉంది.

## భద్రాద్రిలో

2022 డిసెంబర్ 22 న భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం లోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో 'భద్రాచలం దేవాలయాల సమూహంలో తీర్థయాత్ర సౌకర్యాల అభివృద్ధి' మరియు ములుగు జిల్లాలోని పాలంపేట గ్రామంలోని 'రుద్రేశ్వర (రామప్ప) ఆలయం లో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం యొక్క తీర్థయాత్ర మరియు వారసత్వ మౌలిక సదుపాయాల అభివృద్ధి' అనే రెండు ప్రాజెక్టులకు అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము శంకుస్థాపన చేశారు. భద్రాచలం ఆలయ పట్టణాన్ని సందర్శించిన సందర్భంగా, తెలంగాణలోని వనవాసి కళ్యాణ్ పరిషత్ నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జంజాతి పూజారి సమ్మేళనానికి రాష్ట్రపతి హాజరయ్యారు. ఆమె వెంట తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర పర్యాటక మంత్రి జి కిషన్ రెడ్డి ఉన్నారు.



## శ్రీవారి సేవలో



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అందించారు.

**బాబా బైద్యనాథ్ ఆలయంలో**



మే 24, 2023న జార ఒడ్లోని దేవ్ఘర్లోని బాబా బైద్యనాథ్ ఆలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పూజలు చేశారు. 12 'జ్యోతిర్లింగాలలో' ఒకటైన ఆలయంలో ఆమె ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ సముదాయంలో గట్టి భద్రత మధ్య పూజలు చేయడంలో పూజారుల బృందం సహకరించారు

**సోమనాథ్లో**

అక్టోబర్ 10, 2025న గిర్ సోమనాథ్లోని సోమనాథ్ ఆలయం లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రార్థనలు చేశారు.



అధికారిక ప్రకటన ప్రకారం, శివుడికి అంకితం చేయబడిన 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన సోమనాథ్ ఆలయంలో రాష్ట్రపతి ముర్ము హారతి ఇచ్చి పవిత్ర గంగా జలాన్ని సమర్పించారు. వేద మంత్రాల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన సోమేశ్వర మహాపూజలో కూడా ఆమె పాల్గొన్నారు.

## శబరిమల ఆలయంలో



కేరళలోని శబరిమల ఆలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శనం చేసుకున్నారు. మందిరానికి వెళ్లే ముందు ప్రతీకాత్మక శుద్ధి కర్మ అయిన పంబా నదిలో పాదాలు కడుక్కున్న తర్వాత, ఆమె గణపతి ఆలయాన్ని సందర్శించారు . ఆలయ పూజారి విష్ణు నంబూదిరి రాష్ట్రపతి, ఆమె అల్లుడు గణేష్ చంద్ర హెంబ్రామ్, ఇరుముడి కెట్టు (తలపై మోసుకెళ్లాల్సిన పవిత్ర కట్ట)ను సిద్ధం చేశారు. నలుపు రంగు చీరలో వచ్చిన ముర్ముకు కెట్టునీర మండపం వద్ద గణపతి ఆలయ ప్రధాన పూజారి ఇరుముడిని ఆమె తలపై పెట్టారు. తర్వాత అక్కడి రాతిగోడపై ఆమె కొబ్బరికాయలు కొట్టారు. ఇరుముడిని తలపై పెట్టుకుని సన్నిధానంకు బయల్దేరారు. . ఇరుముడి కెట్టుతో, రాష్ట్రపతి ఆలయ గర్భగుడికి దారితీసే 18 మెట్లపైకి నడిచారు. ప్రధాన మందిరం సమీపంలోని వావరునాడ మరియు మాలికప్పురాన్ని కూడా ఆమె సందర్శించారు.

**పూరీలో** : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వరాష్ట్రమైన ఒరిస్సాలో 2022 నవంబర్ 10న పూరీలోని జగన్నాథ ఆలయ సందర్శించారు. జగ న్నాథ స్వామి ని దర్శించుకు నేందుకు సామాన్య భక్తురాలిగా2 కిలో మీటర్లు నడుచుకుంటూ వెళ్లారు.





**శ్రీ కృష్ణ జన్మభూమి మందిరంలో** : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జంట నగరాలైన మధుర మరియు బృందావన్ లోని దేవాలయాలలో ప్రార్థనలు చేశారు. ఆమె తన సందర్శనను బాంకే బిహారీ ఆలయంలో ప్రార్థనలతో ప్రారంభించి శ్రీ కృష్ణ జన్మభూమి మందిరంలో తన పర్యటనను ముగించారు.

## యాదాద్రిలో



2022 డిసెంబర్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక హెలికాప్టర్లో యాదాద్రికి రాష్ట్రపతితో పాటు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ యాదాద్రికి వచ్చారు. ఆలయం పునర్నిర్మాణమయ్యాక మొదటిసారిగా వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంగళవాద్యాలు, పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో రాష్ట్రపతి ప్రత్యేక పూజలు చేశారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి స్వయంభువును రాష్ట్రపతి దర్శించుకున్నారు. సంకల్పం, సువర్ణపుష్పార్చన పూజల అనంతరం ఆలయ పండితులు చతుర్వేద ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి ప్రసాదాన్ని రాష్ట్రపతికి అందజేశారు. అనంతరం ప్రధాన ఆలయ పరిసరాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పరిశీలించారు.

# గిల్ అవుట్... పంత్ కెప్టెన్!



సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్లో చావోరేవో తేల్చుకునేందుకు టీమిండియా సిద్ధమైంది. గువాహటి వేదికగా శనివారం మొదలయ్యే రెండో టెస్టులో గెలిచి సిరీస్ను 1-1తో సమం చేయాలని పట్టుదలగా ఉంది. అయితే, కెప్టెన్ శుబ్మన్ గిల్ మెడ నొప్పి కారణంగా ఈ మ్యాచ్కు దూరం కావడం ఆందోళనకరంగా పరిణమించింది. గిల్ స్థానంలో రిషభ్ పంత్ ను బీసీసీఐ తాత్కాలిక కెప్టెన్గా నియమించింది. అయితే, తుదిజట్టులో గిల్ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్నది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంపై పంత్ స్పందిస్తూ.. తాము ఇప్పటికే గిల్ రీప్లేస్మెంట్ గురించి నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. కానీ ఆ ఆటగాడి పేరు మాత్రం వెల్లడించలేదు.

ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లు : ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ సబా కరీం కీలక వ్యాఖ్యలు చేశాడు. గువాహటిలోని బర్సపరా స్టేడియంలో తొలిసారిగా టెస్టు మ్యాచ్ జరుగుతున్న తరుణంలో.. భారత జట్టు ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లను ఆడించాలని సూచించాడు. అదే విధంగా ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు సీమర్లకు ప్లేయింగ్ ఎలెవన్లో చోటు ఇవ్వాలని పేర్కొన్నాడు. ఇందులో భాగంగా ఆల్రౌండర్ అక్షర్ పటేల్పై వేటు వేయక తప్పదని సబా కరీం అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు ఈఎస్పీఎన్క్రిక్ఇన్ఫోతో మాట్లాడుతూ.. "శుబ్మన్ గిల్ లేకపోవడం టీమిండియాకు పెద్ద దెబ్బ. అయితే, ఇలాంటి సమయంలో తుది జట్టులోకి సాయి సుదర్శన్తో పాటు దేవ్దత్ పడిక్కల్ను కూడా తీసుకుంటే మంచిది.

అతడిపై వేటు వేయాల్సి వస్తుంది : ఆరు స్పెషలిస్టు బ్యాటర్లు.. ఇద్దరు సీమర్లు, ముగ్గురు స్పిన్నర్లతో టీమిండియా బరిలోకి దిగాలి. గువాహటిలో గెలవాలంటే ఇదే సరైన కాంబినేషన్. కాబట్టి ఆల్రౌండర్ అక్షర్ పటేల్ను తప్పించకతప్పదు. బ్యాటింగ్, బౌలింగ్లో వైవిధ్యం కోసం అతడిపై వేటు వేయాల్సి వస్తుంది. కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ స్పిన్నర్ల కోటాలో తుదిజట్టులో ఉంటారు. ఇక పేస్ విభాగంలో బుమ్రా, సిరాజ్ ఉండనే ఉన్నారు" అని సబా కరీం పేర్కొన్నాడు. సాయి, పడిక్కల్ రాకతో జట్టులో ఎడమచేతి వాటం ఆటగాళ్ల సంఖ్య పెరుగుతుందని.. అందుకే ధ్రువ్ జురెల్ను నాలుగో స్థానంలో ఆడిస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డాడు. అప్పుడు లెఫ్ట్- రైట్ కాంబినేషన్ సెట్ అవుతుందని పేర్కొన్నాడు.

తొలి టెస్టులో ఆరుగురు

కాగా కోల్కతాలో జరిగిన తొలి టెస్టులో అక్షర్ పటేల్ రెండు వికెట్లు తీయడంతో పాటు వరుసగా 26, 17 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్లో భారత్.. సౌతాఫ్రికా చేతిలో 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇక తొలి టెస్టులో భారత్ ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లతో బరిలోకి దిగిన విషయం తెలిసిందే. యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్లకు తుదిజట్టులో చోటు ఇచ్చింది.

సౌతాఫ్రికాతో తొలి టెస్టు ఆడిన భారత తుదిజట్టు

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, శుబ్మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.

# పంత్ పగ్గాలు, గిల్‌కి బ్రేక్!



సౌతాఫ్రికాతో రెండో టెస్టులో టీమిండియా సారథిగా రిషభ్ పంత్ ఎంపికయ్యాడు. రెగ్యులర్ కెప్టెన్ శుబ్మన్ గిల్ మెడ నొప్పి కారణంగా జట్టుకు దూరం కావడంతో పగ్గాలు పంత్ చేతికి వచ్చాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన పంత్.. తనకు కెప్టెన్గా అవకాశం ఇచ్చినందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి కి ధన్యవాదాలు తెలిపాడు.

నా కెప్టెన్సీ అలాగే ఉంటుంది : టీమిండియాకు సారథ్యం వహించడం సంతోషంగా ఉందన్న పంత్.. గువాహటి టెస్టులో తమ తుదిజట్టు కూర్పు గురించి స్పందించాడు. "మా బ్యాటింగ్ లైనప్లో ఎక్కువ మంది ఎడమచేతి వాటం బ్యాటర్లే ఉన్నారు. కోల్కతాలో మేము స్పిన్నర్ల సేవలను సమర్థంగా ఉపయోగించుకోవాలని భావించాం. పరిస్థితులు కూడా అందుకు అనుకూలించాయి. కానీ సానుకూల ఫలితం రాలేదు. ఏదేమైనా మేము సానుకూల దృక్పథంతోనే ముందుకు సాగుతాం. ఒత్తిడి దరిచేరనీయము. నా కెప్టెన్సీ సంప్రదాయబద్ధంగానే ఉంటుంది. అదే సమయంలో సహజ శైలికి భిన్నంగా అవుట్-ఆఫ్-ది- బాక్స్ కూడా ఆలోచిస్తా. ఆడాలని ఉన్నా..నిజానికి రెండో టెస్టులో ఆడాలని శుబ్మన్ ఎంతగానో పరితపించాడు. కానీ అతడి ఆరోగ్యం అందుకు సహకరించలేదు. గువాహటిలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ ఇది. అందుకే మాతో పాటు ప్రేక్షకులకూ ఇది ప్రత్యేకం. పిచ్ తొలుత బ్యాటింగ్కు అనుకూలంగా ఉండవచ్చు. ఆతర్వాత స్పిన్నర్లు ప్రభావం చూపగలరు" అని పంత్ పేర్కొన్నాడు. ఇక గంభీర్ మార్గదర్శనంలో ఆల్రౌండర్లకు ఎక్కువగా ప్రాధాన్యం దక్కుతోందన్న విలేకరుల మాటలకు స్పందిస్తూ.."జట్టు కూర్పు సమతూకంగా ఉండాలి. కొన్నిసార్లు స్పెషలిస్టు ప్లేయర్ల కంటే కూడా ఆల్రౌండర్ల అవసరం ఎక్కువగా ఉంటుంది. పిచ్ పరిస్థితులకు తగ్గట్లు వారు తమ పాత్రకు న్యాయం చేయగలరు. టీమ్ బ్యాలెన్స్ దృష్ట్యానే ఆల్రౌండర్లను ఎంపిక చేస్తామే తప్ప.. టెస్టు స్పెషలిస్టులను పక్కనపెట్టాలని కాదు" అని పంత్ స్పష్టం చేశాడు.

ఎవరిని ఆడించాలో తెలుసు.. నిర్ణయం తీసుకున్నాం : అదే విధంగా.. గిల్ స్థానంలో తుదిజట్టులోకి ఎవరు వస్తారన్న ప్రశ్నకు బదులిస్తూ.. "ఈ విషయంలో మేము ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం. గిల్ ప్లేస్లో ఎవరు ఆడతారో.. ఆ ప్లేయర్కు తెలుసు" అంటూ తాత్కాలిక కెప్టెన్ పంత్ మాట దాటవేశాడు. కాగా సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్ల టెస్టు సిరీస్లో భాగంగా కోల్కతాలో తొలి టెస్టు జరిగింది. ఇందులో భారత జట్టు సఫారీల చేతిలో ముప్పై పరుగుల తేడాతో ఓటమిపాలైంది. గువాహటిలో శనివారం మొదలయ్యే రెండో టెస్టులో గెలిస్తేనే టీమిండియా పరువు నిలుస్తుంది. ఇక కోల్కతా టెస్టులో టీమిండియా ఏకంగా ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లతో బరిలోకి దిగింది. యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్లను ఆడించింది. వీరితో పాటు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, శుబ్మన్ గిల్ సఫారీలతో తొలి టెస్టులో భాగమయ్యారు.

# అయ్యర్ రీఎంట్రీకి ఇంకా టైమ్!

ఇటీవలి ఆస్ట్రేలియా పర్యటనలో తీవ్రంగా గాయపడిన భారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్కు సంబంధించి బిగ్ అప్డేట్ అందుతుంది. టీమిండియాలోకి శ్రేయస్ రీఎంట్రీ ఇప్పట్లో కష్టమేనని సమాచారం. ఇండియాటుడే నివేదిక ప్రకారం.. శ్రేయస్కు తాజాగా అల్ట్రాసోనోగ్రఫీ స్కాన్ తీశారు. ఇందులో అతడి గాయం పూర్తిగా నయం కాలేదని తేలింది. ప్రస్తుతం అతను సాధారణ పనులు, తేలికపాటి ఎక్సర్సైజు మాత్రమే చేసుకోవచ్చు. హార్డ్ ట్రైనింగ్ మరో నెల పాటు నిషేధం. రెండు నెలల తర్వాత మరో స్కాన్ ఆధారంగా లో అతడి రీహాబ్ ప్లాన్ అమలు కానుంది. ఈ సమాచారం నిజమైతే శ్రేయస్ మరో మూడు నెలల పాటు క్రికెట్కు దూరంగా ఉంటాడు. ఈ మధ్యలో అతను సౌతాఫ్రికా, న్యూజిలాండ్తో జరిగే వన్డే సిరీస్లకు దూరమవుతాడు. మార్చిలో జరిగే ఐపీఎల్ 2026లోనే శ్రేయస్ పునఃదర్శనం ఉంటుంది. ఈ వార్త తెలిసి శ్రేయస్ అభిమానులు నిరాశ చెందుతున్నారు. తొలుత శ్రేయస్ వచ్చే ఏడాది న్యూజిలాండ్తో జరిగే సిరీస్ సమయానికంతా సిద్దంగా ఉంటాడని అంతా అనుకున్నారు. తాజా అప్డేట్ని బట్టి చూస్తే ఇప్పట్లో శ్రేయస్ను టీమిండియా జెర్సీలో చూడటం కష్టమేనని స్పష్టమవుతుంది. కాగా, అక్టోబర్ 25న ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సందర్భంగా అలెక్స్ క్యారీ క్యాచ్ పట్టే ప్రయత్నంలో శ్రేయస్ ప్రమాదకరంగా కిందపడ్డాడు. క్యాచ్ అయితే పట్టగలిగాడు కాని, ప్రాణం మీదికి తెచ్చుకున్నాడు. కిందపడ్డాక నొప్పితో విలవిలలాడిపోయిన శ్రేయస్ను హుటాహుటిన సిడ్నీలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు ఐసీయూలో పెట్టి చికిత్సనందించారు. తొలుత గాయం చిన్నదే అని అంతా అనుకున్నారు. అయితే డాక్టర్లు నెమ్మదిగా విషయాన్ని చెప్పారు. శ్రేయస్ స్ప్లీన్లో (ప్లీహం) చీలక వచ్చి, అంతర్గత రక్తస్రావమైందని తెలిపారు. ఒకటి, రెండు రోజుల వరకు ఏమీ చెప్పలేమని అన్నారు. అయితే



దైవానుగ్రహం, డాక్టర్లు కృషి వల్ల శ్రేయస్ ప్రాణాపాయం నుంచి తప్పించుకుని సాధారణ స్థితికి చేరాడు. ప్రస్తుతం అతను మునుపటిలా యాక్టివ్గా ఉన్నప్పటికీ.. క్రికెట్కు మాత్రం ఇంకొంతకాలం దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఉంది.

# డెర్బీకి గాబ్రియేల్ డౌట్!



లండన్ ప్రత్యర్థి టోటెన్హామ్ హాట్స్పర్తో ఆదివారం జరిగే మ్యాచ్లో ఆర్సెనల్ జట్టు డిఫెన్సివ్ లించ్ పిన్ గాబ్రియేల్ మగల్హేస్ లేకుండానే బరిలోకి దిగే అవకాశం ఉంది. మాంచెస్టర్ సిటీ శనివారం న్యూకాజిల్ను ఓడించినట్లయితే, గన్నర్స్ ఆధిక్యాన్ని కనీసం 24 గంటలు, కనీసం ఒక పాయింట్కు తగ్గించవచ్చు. ప్రస్తుత ఛాంపియన్స్ లివర్పూల్ తన చివరి ఆరు ప్రీమియర్ లీగ్ మ్యాచ్లలో ఐదు ఓటముల తర్వాత గెలవాల్సిన అవసరం ఉంది, అయితే రాబ్ ఎడ్వర్డ్స్ వోల్వ్స్ మేనేజర్గా తన మొదటి మ్యాచ్కు బాధ్యత వహిస్తున్నాడు. ఈ వారాంతంలో జరిగే మ్యాచ్కు ముందు స్పోర్ట్ మూడు టాకింగ్ పాయింట్లను పరిశీలిస్తుంది:ఆర్టెటా యొక్క గాబ్రియేల్ చిక్కుముడు గాయపడిన గాబ్రియేల్ మగల్హేస్ లేనప్పుడు స్పర్స్ తన రక్షణను ఎలా మార్చుకోవాలో ఆలోచిస్తున్నందున ఆర్సెనల్ బాస్ మైకెల్ ఆర్టెటాకు పెద్ద తలనొప్పిగా ఉంది. 11 ప్రీమియర్ లీగ్ మ్యాచ్లలో కేవలం ఐదు గోల్స్ మాత్రమే ఇచ్చిన దాదాపు అజేయమైన గన్నర్స్ బ్యాక్లైన్లో బ్రెజిలియన్ ఆటగాడు ఉన్నాడు. కానీ గత వారాంతంలో ఎమిరేట్స్ స్టేడియంలో సెనెగల్తో బ్రెజిల్ 2-0 స్నేహపూర్వక విజయం సాధించిన సందర్భంగా తొడ గాయం కారణంగా అతను వారాల పాటు ఆటకు దూరంగా ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. విలియం సాలిబాతో కలిసి బలమైన సెంట్రల్ డిఫెన్సివ్ భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్న మరియు సెట్-పీస్లకు కూడా ముప్పుగా ఉన్న గాబ్రియేల్, పియరో హింకాపీ లేదా క్రిస్టియన్ మోస్క్వెరాతో భర్తీ చేయబడే అవకాశం ఉంది. ఈ నెల ప్రారంభంలో సండర్ల్యాండ్తో 2-2తో డ్రా చేసుకున్న తర్వాత గన్నర్స్ మాంచెస్టర్ సిటీ కంటే నాలుగు పాయింట్ల ఆధిక్యంలో ఉంది, ఎటువంటి గోల్స్ ఇవ్వకుండా అన్ని పోటీలలో ఎనిమిది విజయాల పరంపరను ముగించింది. 2003/04 తర్వాత మొదటి ప్రీమియర్ లీగ్ టైటిల్ను సాధించడానికి ఆర్సెనల్ ఫేవరెట్గా ఉంది మరియు వారి లండన్ ప్రత్యర్థులపై ఆకర్షణీయమైన రికార్డును కలిగి ఉంది - 1993 నుండి టోటెన్హామ్తో స్వదేశంలో జరిగిన లీగ్లో ఒక్కసారి మాత్రమే ఓడిపోయింది. కానీ స్పర్స్ ఈ సీజన్లో లీగ్లో అత్యుత్తమ అవే రికార్డును కలిగి ఉన్న ఎమిరేట్స్కు ప్రయాణిస్తుంది - ఐదు ఆటలలో నాలుగు విజయాలు మరియు ఒక డ్రాతో. లివర్పూల్కు త్వరిత పరిష్కారం అవసరం ఆరు ఆటల్లో ఐదు ఓటములు ఆర్సెనల్ కంటే ఎనిమిది పాయింట్లు వెనుకబడి ఉండటంతో లివర్పూల్ విజయవంతమైన టైటిల్ డిఫెన్స్ ఆశలు ముగిసాయి. అంతర్జాతీయ విరామానికి ముందు మాంచెస్టర్ సిటీ చేతిలో 3-0 తేడాతో ఓటమి పాలైన తర్వాత, ఛాంపియన్స్ లీగ్ను గెలుచుకునే అవకాశాలను కేవలం ఏడు శాతం కంటే ఎక్కువగా స్పోర్ట్స్ అనలిటిక్స్ కంపెనీ ఆప్టా అంచనా వేసింది. గత సీజన్లో లివర్పూల్ను సొంత మైదానంలో ఓడించిన ఏకైక జట్టు నాటింగ్హామ్ ఫారెస్ట్ను శనివారం లివర్పూల్ ఎదుర్కొంటుంది, ఆర్నే స్లాట్ జట్టు వారి ఇటీవలి కష్టాలను వారి వెనుక ఉంచాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రెడ్స్ సమస్యలు బాగా నమోదు చేయబడ్డాయి కానీ లివర్పూల్ అతిపెద్ద సమస్య వారి లీకీ డిఫెన్స్, ఇది ఇప్పటివరకు వారి గత ఏడు లీగ్ ఆటలలో ఆరులో కనీసం రెండు గోల్స్ సాధించింది. జనవరి బదిలీ విండోలో తమ రక్షణను బలోపేతం చేయడంలో విఫలమైతే క్లబ్ ఛాంపియన్స్ లీగ్ అర్హతను కూడా కోల్పోవచ్చని మాజీ లివర్పూల్ డిఫెండర్ జామీ కారాగర్ హెచ్చరించారు. ఈ వారం నివేదికలు బదిలీ గడువు రోజున ఒప్పందం కుప్పకూలిన తర్వాత క్రిస్టల్ ప్యాలెస్ డిఫెండర్ మార్క్ గుహెహిపై సంతకం చేయడంలో వారు ఆసక్తి చూపుతున్నారని సూచిస్తున్నాయి, అయితే లివర్పూల్కు తక్షణ మెరుగుదల అవసరం. న్యూకాజిల్ నుండి 'పెద్ద స్పందన' కోసం హోవే ఎదురు చూస్తున్నాడు ఈ సీజన్లో కేవలం మూడు విజయాలతో న్యూకాజిల్ ప్రీమియర్ లీగ్లో 14వ స్థానంలో ఉంది, శనివారం సెయింట్ జేమ్స్ పార్క్కు మాంచెస్టర్ సిటీని స్వాగతించడానికి వారు సిద్ధమవుతున్నారు."ఒక విషయాన్ని గుర్తించడం కష్టంగా ఉంది, కానీ మేము సాధారణ ప్రదర్శనలను మెరుగుపరచుకోవాలని మాకు ఖచ్చితంగా తెలుసు" అని న్యూకాజిల్ మేనేజర్ ఎడ్డీ హోవే కి చెప్పారు."మేము మరింత స్థిరత్వం కోసం చూస్తున్నాము ం మేము మరిన్ని గోల్స్ కోసం చూస్తున్నాము. ఈ సమయంలో మేము పెద్ద స్పందన కోసం చూస్తున్నాము."ఈ వారాంతంలో జరిగే మ్యాచ్కు ముందు స్పోర్ట్ మూడు టాకింగ్ పాయింట్లను పరిశీలిస్తుంది:ఆర్టెటా యొక్క గాబ్రియేల్ చిక్కుముడు గాయపడిన గాబ్రియేల్ మగల్హేస్ లేనప్పుడు స్పర్స్ తన రక్షణను ఎలా మార్చుకోవాలో ఆలోచిస్తున్నందున ఆర్సెనల్ఈ వారాంతంలో హోవే సిటీని తన ప్రత్యర్థులుగా ఎంచుకునేవాడు కాదు. పెప్ గార్డియోలా జట్టు 2019 నుండి లీగ్లో మాగ్పైస్తో, స్వదేశంలో లేదా బయట ఓడిపోలేదు. ఈశాన్య జట్టు అభిమానుల స్థావరంలోని కొన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నారు, కానీ గత సీజన్లో లీగ్ కప్ గెలిచి ఛాంపియన్స్ లీగ్కు అర్హత సాధించిన తర్వాత క్లబ్ చీఫ్లు హోవేకు సందేహం యొక్క ప్రయోజనాన్ని ఖచ్చితంగా ఇస్తారు. మ్యాచ్లు శనివారం బర్న్లీ చెల్సియా (1230), బోర్న్మౌత్ వెస్ట్ హామ్, న్యూకాజిల్ మాంచెస్టర్ సిటీ .

# దీక్షా డాగర్ గోల్డ్ హ్యాట్ ట్రిక్!



భారత బధిర క్రీడాకారిణి దీక్షా డాగర్ డెఫిలింపిక్స్లో టైటిల్ నిలబెట్టుకుంది. బధిరుల విశ్వక్రీడల్లో గురువారం జరిగిన మహిళల వ్యక్తిగత స్ట్రోక్ప్లే గోల్ఫ్ ఫైనల్లో ఆమె వరుసగా 68, 65, 72 స్కోర్లతో విజేతగా నిలిచింది. ఫైనల్లో మొత్తం 21 మంది తలపడగా భారత ప్లేయరే అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా 24 ఏళ్ల దీక్ష వరుస డెఫిలింపిక్స్లో విజేతగా నిలిచిన గోల్ఫర్గా ఘనతకెక్కింది. నాలుగేళ్ల క్రితం 2021లో జరిగిన బధిర విశ్వక్రీడల్లోనూ ఆమె బంగారు పతకంతో మెరిసింది. అంతక్రితం 2017లో జరిగిన క్రీడల్లో ఆమె రజతం గెలుచుకుంది. పాల్గొన్న ప్రతి మెగా ఈవెంట్లోనూ ఆమె పతకంతోనే తిరిగొచ్చింది. జకార్తాలో 2018లో జరిగిన రెగ్యులర్ ఆసియా క్రీడల్లోనూ ఆమె పోటీ పడింది. ఆ మరుసటి ఏడాది (2019) మహిళల యూరోపియన్ టూర్లో 18 ఏళ్ల వయసులో టైటిల్ గెలిచింది. అదితి అశోక్ తర్వాత ఈ టైటిల్ గెలిచిన రెండో భారత గోల్ఫర్గా ఘనత వహించింది. ఈ పోటీల్లో భారత్ తరపున ఆమెతో పాటు హర్ఈష్న సింగ్, విభు త్యాగిలు కూడా పోటీపడినప్పటికీ వీళ్లిద్దరు వరుసగా 12వ, 14వ స్థానాలతో సరిపెట్టుకున్నారు.

మాహిత్ 'ట్రిపుల్ ధమాకా' : భారత రైఫిల్ షూటర్ మాహిత్ సంధూ డెఫిలింపిక్స్లో ట్రిపుల్ ధమాకా సాధించింది. 50 మీటర్ల ప్రోన్ ఈవెంట్లో ఆమె 246.1 స్కోరుతో రెండో స్థానంలో నిలిచి రజతం గెలుచుకుంది. క్వాలిఫికేషన్ రౌండ్లో ఆమె 619.7 స్కోరుతో కొత్త ప్రపంచ రికార్డు లిఖించింది. ఈ మెగా ఈవెంట్లో మాహిత్ 10 మీటర్ల మిక్స్డ్ టీమ్ ఈవెంట్లో స్వర్ణం, 10 మీటర్ల వ్యక్తిగత విభాగంలో రజతం నెగ్గింది. ఆమె మూడు పతకాలతో ఒక్క షూటింగ్ క్రీడాంశంలోనే భారత్ డజను పతకాలను ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం భారత్ 4 స్వర్ణాలు, 5 రజతాలు, 3 కాంస్యాలతో కలిపి 12 పతకాలతో ఆరో స్థానంలో ఉంది.

# నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ చైతూ ఫస్ట్ లుక్

యువ సామ్రాట్ నాగ చైతన్య నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ నాగచైతన్య24తో థ్రిల్ చేయబోతున్నారు. ఈ చిత్రానికి విరూపాక్షతో సంచలన విజయాన్ని అందుకున్న కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మక బ్యానర్లపై బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్, సుకుమార్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మీనాక్షిచౌదరి కథానాయికగా నటిస్తున్నారు. లాపతా లేడీస్ ఫేమ్ స్పార్ష్ శ్రీవాస్తవ కీలక పాత్ర పోషిస్తున్నారు. సినిమా మేకర్స్ తాజాగా విడుదల చేసిన స్ట్రైకింగ్ ఇమర్సివ్ బిటిఎస్ మేకింగ్ వీడియో సినిమా భారీ స్కేల్, విజన్, అంబిషన్‌ను చూపించింది. విడుదలైన వెంటనే ఈ గ్లిమ్స్ ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా కోసం జరుగుతున్న కృషి, క్రియేటివ్ వర్క్ అద్భు తంగా కనిపిస్తోంది. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీనాగేంద్ర కుమార్ తంగాల ఎకరాల విస్తీర్ణంలో వందలాది టెక్నీషి యన్స్ కష్టపడి నిర్మించిన భారీ సెట్ విజువల్ ఎక్స్‌లెన్స్‌ను ప్రతిబింబిస్తోంది. వీడియోలో నాగచైతన్య ఫిజికల్, యాక్షన్ ట్రైనింగ్ కట్టిపడేసింది. ఇంటర్నేషనల్ యాక్షన్ కొరియోగ్రాఫర్ జుజి మాస్టర్ పర్యవేక్షణలో ఆయన చేసిన ట్రైనింగ్, పాత్ర కోసం తీసుకున్న ట్రాన్స్‌ఫర్మేషన్ అద్భుతంగా వున్నాయి. మేకింగ్ గ్లిమ్స్‌లో అనేక



మంది ఆర్టిస్టులు, పెర్ఫార్మర్లు పాల్గొన్న భారీ సీన్స్ ఆకట్టుకున్నాయి. సినిమా ఎలాంటి ఎపిక్ కాన్వాస్ మీద తీర్చిదిద్దబడుతోందో స్పష్టమవుతుంది. అజనీష్ లోకనాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రధాన ఆకర్ష ణగా నిలిచింది. మ్యూజిక్ వీడియోకు మరింత మిస్టరీ, ఇంటెన్సిటీని జోడించి, సినిమా ఏ రకం ప్రపం చంలోకి ప్రేక్షకులను తీసుకెళ్తుందో ముందుగానే అనుభూతి కలిగిస్తోంది. నవంబర్ 23న నాగ చైతన్య బర్త్ డే సంద ర్భంగా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఈ అప్‌డేట్ ఇప్పటికే అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న రివీల్స్‌లో ఒకటిగా మారింది. గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్, ఆసక్తికరమైన కాన్సెప్ట్, పవర్‌ఫుల్ టెక్నికల్ టీమ్, డెడికేటెడ్ లీడ్ క్యాస్ట్‌తో, చనాగచైతన్య24 మిథికల్ థ్రిల్లర్ జానర్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకుంటోంది. నాగ చైతన్య కెరీర్‌లో అత్యంత భారీ, అంబిషస్, హై బడ్జెట్ సినిమాల్లో నాగచైతన్య24 ఒకటిగా నిలుస్తోంది. మిథ్‌కు రూటెడ్ థ్రిల్లర్‌గా, యూనిక్ నారేటివ్ ఫ్రేమ్‌వర్క్, హై-ఇంటెన్సిటీ స్టోరీటెల్లింగ్‌తో మునుపెన్నడూ లేని అనుభూతిని అందించబోతోంది.



## స్ట్రీమింగ్‌కి రెడీ అయిన ‘ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో’

ఇండియాలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఓటీటీ జీ 5 వైవిధ్యమైన సినిమాలు, సిరీస్‌లతో ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటోంది. తాజాగా ఈ లిస్టులో ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఫన్ ఎంటర్‌టైనర్ ‘ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో’ చేరింది. వెర్సటైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నవంబర్ 7న వచ్చిన చిత్రం ‘ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో’. సందీప్ అగరం, అష్మిత రెడ్డి సంయుక్తంగా 7పి.ఎమ్. ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మిం చారు. ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. కల్పనా రావు సహ నిర్మాతగా వ్యవహరించారు. తొలి ఆట నుంచే సూపర్ హిట్ టాక్‌తో ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. మౌత్ టాక్‌తో అద్భుతమైన స్పందనతో పాటు మంచి మసూళ్లను రాబట్టుకుంది. ‘ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో’ను గమనిస్తే ఓ చిన్నపాటి విలేజ్‌లో ఉండే ఫొటోగ్రాఫర్ రమేష్ కథ. తను ఆ గ్రామానికి చెందిన లోకల్ లీడర్ ప్రీ వెడ్డింగ్ షూట్ చేస్తాడు. అయితే ఆ మెమురీ కార్డు పోవటంతో అతను పడే ఇబ్బందులు.. ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నాడనే విషయాలను కామెడీ కోణంలో చూపించారు. ప్రతి సన్నివేశం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. గ్రామంలో మనం చూసే వ్యక్తులను, వారి హావభావాలను దర్శకుడు అందంగా, చక్కగా నవ్వుకునేలా, ఎంజాయ్ చేసేలా ఉండే పాత్రలు అన్నీ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హీరో తిరువీర్ మాట్లాడుతూ “ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో’ చిత్రంలో నేను పోషించిన రమేష్ అనే పాత్ర మనం అందరూ మన టౌన్, గ్రామంలో చూసేలానే ఉంటుంది. అతని పాత్రలోని అమాయకత్వం, తప్పు జరిగినప్పుడు పడే ఆందోళన, తప్పును సరిదిద్దుకోవటానికి చేసే ప్రయత్నాలు అన్నీ కామెడీగా ఉంటూనే హృదయానికి హత్తుకునేలా ఉంటాయి. అతని పాత్రలోని భిన్న కోణాలు నన్నెంతో ఆకట్టుకున్నాయి. అవే ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యాయి. ఇప్పుడీ సినిమా జీ 5లో డిసెంబర్ 5 నుంచి స్ట్రీమింగ్ కావటం చాలా ఆనందంగా ఉంది. ఇంకా చాలా మందికి సినిమా రీచ్ అవుతుంది. రమేష్ పాత్ర, అతని ప్రపంచం మరింత మందిని మెప్పిస్తుంది” అన్నారు.

# మృణాల్ మొండితనమే అందుకు కారణం

మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె భారీ పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది. హిందీలో ఇంకా సరైన బ్రేక్ దక్కనప్పటికీ ఆమెకు వరుస సినిమా ఆఫర్లు వస్తున్నాయి. ఇక టాలీవుడ్‌లో మృణాల్ ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ఆమె వద్దకు వారానికి ఒక నిర్మాత వెళ్తూనే ఉన్నాడట. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న మృణాల్ ఠాకూర్ త్వరలోనే డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అదే కాకుండా అల్లు అర్జున్-అట్లీ కాంబోలో రూపొందుతున్న సినిమాలోనూ మృణాల్ ముఖ్య పాత్రలో కనిపించబోతుంది. ఇక బాలీవుడ్‌లో ఈమె మూడు నాలుగు సినిమాలు చేస్తోంది. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల నుంచి సమాచారం అందుతోంది. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా... ఇప్పుడు బిజీగా ఉన్న మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. తీవ్రమైన ఒడిదొడుల మధ్య కెరీర్ సాగించింది. 2012లో బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చిన మృణాల్ ఆ సమయంలో అరకొర పారితోషికంతో చాలా ఇబ్బంది పడింది. అయినా నిరుత్సాహం చెందకుండా మంచి ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూనే వచ్చిందట. బుల్లి తెరపై వచ్చిన గుర్తింపుతో సినిమా ఇండస్ట్రీలో 2014లో ఎంట్రీ ఇచ్చింది. హాలో నందన్ అనే చిన్న మరాఠి సినిమాలో నటించడం ద్వారా మృణాల్ ఠాకూర్ వెండి తెరకు పరిచయం అయింది. 2014లో మూడు సినిమాలతో వచ్చినా ఏ ఒక్కటి మృణాల్‌కి కమర్షియల్ బ్రేక్ తెచ్చి పెట్టలేదు. అయినా కూడా హీరోయిన్‌గా తన ప్రయత్నాలు చేయడం మాత్రం మానలేదు. మొత్తానికి మృణాల్ ఠాకూర్ ఎక్కడ తగ్గకుండా ప్రయత్నాలు చేస్తూ వచ్చింది. టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ బిజీగా... సాధారణంగా ఒక హీరోయిన్ లేదా మరెవ్వరైనా ఒకటి రెండు ప్రయత్నాలు చేసి, కొన్ని సంవత్సరాల వరకు ప్రయత్నించి వెనక్కి తిరిగి వెళ్లి పోతారు. కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం వరుస ఫెయిల్యూర్స్ వచ్చినా వెనక్కి తగ్గలేదు. అం దుకు చాలా పెద్ద కారణం ఉందని ఇటీవల మృణాల్ ఠాకూర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇండస్ట్రీలో పట్టు వదలని విక్రమార్కుడిగా ప్రయత్నాలు చేయడా నికి కారణం కసి, కోపం అంటూ తన అమ్మకు జరిగిన ఒక అవమానంను గుర్తు చేసుకుంది. బంధువుల్లో కొందరు మా ఫ్యామిలీని చాలా చిన్న చూపు చూసే వారు. ముఖ్యంగా ఒక సారి అమ్మ బంధువులు కారు ఎక్కేందుకు ప్రయత్నించిన సమయంలో తిరస్కరణకు గురి అయింది. అప్పుడే నాకు చాలా బాధ అనిపించింది. ఆ సమయంలోనే నేను అమ్మకు సముచిత గౌరవం దక్కే విధంగా చేయా లని నిర్ణయించుకున్నాను, అందుకే ఇండస్ట్రీలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టపడి నిలిచాను అంది. సీతారామం సినిమాతో మృణాల్ స్టార్‌డం.. ఇప్పుడు తన ఫ్యామిలీ మొత్తంలో అత్యంత ఖరీదైన కారు ఉన్నది తనకే అని, అమ్మ ఇప్పుడు ఆ ఖరీదైన కారులో తిరు గుతూ ఉంటే చాలా గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్న ఫీల్ కలుగుతుంది అన్నట్లుగా మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడి యాలో ఈ విషయం వైరల్ అవుతోంది. మృణాల్ తన అమ్మపై ఉన్న ప్రేమతో, ఆమెను ఫ్యామిలీలో గర్వించే విధంగా చేయడం కోసం తాను చాలా కష్ట పడింది.





## 23న “రాజా సాబ్” ఫస్ట్ సాంగ్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ “రాజా సాబ్” నుంచి ఫస్ట్ సాంగ్ అప్డేట్ వచ్చేసింది. ఈ పాటను ఈ నెల 23న రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. “రాజా సాబ్” ఫస్ట్ సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో ప్రభాస్ స్టైలిష్‌గా, వింటేజ్ లుక్‌లో కనిపిస్తున్నారు. మ్యూజిక్ సెన్సేషన్ తమన్ ఈ సినిమా కోసం క్రేజీ సాంగ్స్ కంపోజ్ చేశారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న “రాజా సాబ్” సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా “రాజా సాబ్”ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ఇటీవల రిలీజ్ చేసిన “రాజా సాబ్” ట్రైలర్ హ్యూజ్ రెస్పాన్స్ దక్కించు కుంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ప్రేక్షకులతో పాటు ట్రేడ్ వర్గాల్లోనూ రాజా సాబ్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులు రాజా సాబ్‌ను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేందుకు వెయిట్ చేస్తున్నారు.

# శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



మహా గ్రూప్ ఆధ్వర్యంలో, మహా భక్తి ఛానల్ సారథ్యంలో “తిరుమల తిరుపతి దేవస్థానం” వారిచే నిర్వహించబడుతున్న శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం నవంబర్ 26న గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా మహా గ్రూప్ చైర్మన్ మారెళ్ళ వంశీకృష్ణ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రత్యక్షంగా కలిసి ఆహ్వానించారు. ప్రతి ఏడాది భక్తి, సంప్రదాయాలతో నిర్వహించే ఈ మహోత్సవం ఈసారి హైదరాబాదులో విశేషమైన ఆకర్షణగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొననున్నారని నిర్వాహకులు తెలుపుతున్నారు. నంబర్ 26వ తేదీన సాయంత్రం 5.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలో ప్రత్యేక పూజలు, శ్రీవారి సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. భక్తులందరినీ ఈ వేడుకలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# ఏలియన్ వలలో తమన్నా



తనదైన గ్లామ్, డ్యాన్స్ మూవ్స్‌తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించే అందాల భామ తమన్నా ఇప్పుడు ఏలియన్ చేతికి చిక్కింది. ఇప్పుడు ఏలియన్ వల నుంచి విడిపించడం ఎలా?.. ఇదిగో ఇక్కడ తమన్నా ఫ్యాషన్ సెన్స్ చూశాక, యూత్ ఫీలింగ్ ఇది. ప్రయోగాలు చేయనిదే కొత్తదనం సాధ్యపడదు. ఫ్యాషన్ ప్రపంచంలో సృజనాత్మకతకు అంతూ దరీ లేదనడానికి ఇది ఒక చక్కని ఉదాహరణ. తాజాగా తమన్నా ఎంపిక చేసుకున్న ఆల్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ చూడగానే, ఎవరు ఈ ఏలియన్ సుందరి? అనే సందేహం కూడా కలుగుతుంది. ఇతర గ్రహం నుంచి ఈ భూమ్మిదికి వచ్చిందా? అంటూ మాట్లాడుకునేంత ట్రిక్కీగా కనిపిస్తోంది. పండోరా గ్రహం మీద దిగిన ఏలియన్ కన్యలాగా కూడా కనిపిస్తోంది! అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి తమన్నా ప్రయోగం సూపర్‌హిట్ అయింది. ప్రస్తుతం ఈ యూనిక్ లుక్ ఇంటర్నెట్ తుఫాన్ లా దూసుకెళుతోంది. తమన్నా కెరీర్ మ్యాటర్‌కి వస్తే, అటు ఉత్తరాది సహా దక్షిణాది సినిమాలతో కెరీర్ రన్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం నాలుగు సినిమాలతో మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా బిజీ బిజీగా ఉంది. అజయ్ దేవగన్ సరసన రేంజర్ అనే చిత్రంలో నటిస్తోంది.



## 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్‌లో ప్రియాంక మోహన్

డాక్టర్ శివ రాజ్ కుమార్ ధనం జయ ముఖ్య పాత్రలుగా హేమంత్ ఎం. రావు దర్శకత్వంలో వస్తోన్న సినిమా 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్, ఈ చిత్ర యూనిట్ ప్రియాంక మోహన్‌ను ఆన్-బోర్డింగ్ చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఆమె ఇప్పుడు లెజెండరీ సూపర్ స్టార్ డాక్టర్ శివ రాజ్ కుమార్ మరియు బహుముఖ ప్రజ్ఞాశాలి ధనంజయ నేతృత్వంలోని 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ యొక్క నక్షత్ర తారాగణంలో చేరింది. ప్రియాంక మోహన్ తమిళం, తెలుగు మరియు కన్నడ సినిమాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. ఆమె సూపర్ స్టార్ పవన్ కళ్యాణ్, నాని, ధనుష్ మరియు శివ కార్తికేయన్‌లతో కలిసి నటించిన సంగతి తెలిసిందే. ఓజి, సరిపోద శనివారం, కెప్టెన్ మిల్లర్, డాక్టర్ మరియు పరిశ్రమలలోని అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలలో ప్రశంసలు పొందిన పాత్రలతో ప్రియాంక ఇప్పుడు హేమంత్ ఎం రావు దర్శకత్వం వహించిన బాండ్-ఎస్క్యూ స్పై డ్రామాలో చేరింది 80ల నేపథ్యంలో. ‘నేను డాక్టర్ శివ రాజ్ కుమార్ సర్ సినిమాలు చూస్తూ పెరిగాను. ‘666 ఆపరేషన్ డ్రీమ్ థియే టర్’లో భాగం కావడం నా కల నిజమైంది. అద్భుతమైన ప్రతిభావంతు లైన ధనంజయతో కలిసి పనిచేయడం మరియు అలాంటి సమిష్టి తారాగణంలో భాగం కావడం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్న విష యమని ప్రియాంక మోహన్ తెలిపింది, అలాగే హేమంత్ ఎం రావుతో కలిసి పని చేయడం నాకు స్పష్టంగా కనిపించింది, కానీ ఇంత త్వరగా జరుగుతుందని నేను అనుకోలేదు’ అని నిన్న తన పుట్టినరోజు జరుపుకున్న ప్రియాంక మోహన్ అన్నారు. రాబోయే రోజుల్లో ప్రియాంక మోహన్ లుక్‌ను విడుదల చేయడానికి బృందం సిద్ధంగా ఉంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**